ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


గురువారము, ఫిబ్రవరి 15, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- I నంబరు --3

శక సంవత్సరము - 1928, మాఘం - 26

**THURSDAY, THE 15th FEBRUARY, 2007**

**12 L.A. IX S. VOL-- I No. - 3**

**26 - Magh, 1928 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : మూడవ రోజు )
గురువారము, ఫిబ్రవరి **15, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. ప్రభుత్వ తీర్మానము
   బి.జె.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
4. జీరో అవర్
5. సభా కార్యక్రమము
6. ప్రభుత్వ తీర్మానము
   సి.పి.ఐ. (ఎం.) పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
7. సభా కార్యక్రమము
8. గవర్నరు గారి ప్రసంగముపై ధన్యవాదములు తెలిపే తీర్మానముపై – చర్చ (కొనసాగింపు)
   (చివరిరోజు) ముఖ్యమంత్రి గారి సమాధానం


------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Six Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Sri T. Devender Goud Garu and others regarding the problems faced by the Minorities due to the negligence of Minority Welfare by the Government and filing of Affidavit in the Supreme Court contrary to the promise made is disallowed.

The Second Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the need to reconsider the decision to close down certain RTC Bus Depots is disallowed.

The Third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding failure of the Government to take up measures for the welfare of Miorities is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding revival of RTC Depots in view of the problems faced by the common man is disallowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the problems faced by the weaker section students due to the negligent attitude of the Government in releasing scholarships and taking up other welfare measures is disallowed.

The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding establishment of Degree and PG Colleges in Metpalli Constituency is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): మైనారిటీస్ విషయం సర్, చెట్టు పేర్లు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, రాష్ట్ర స్థాయిలో బస్ డిపోలను మూసివేస్తున్నారు.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, .................. (అంతరాయం)

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): డిపోలు మూసివేస్తున్నారు. అనేక డిపోలలో పనిచేసే సిబ్బందికి భద్రత లేకుండాపోయింది సర్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సుమారు 9 గంటలు చర్చ జరిగింది. అనేక అంశాలు రెయిజ్ చేశారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారి రిప్లై ఉన్నది. Most of these issues will be covered. వారి రిప్లై తరువాత కూడా if you need any clarification, then definitely you will be allowed to seek. మీరు ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ వేలిడ్‌గానే ఉన్నాయి. ఈ అంశాలన్నీ కూడా నిన్న, మొన్న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సమయంలో మాట్లాడారు. ఈరోజు ప్రభుత్వ రిప్లై ఉన్నది. After the reply if you need further clarifications, you will be allowed.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): ఈ ప్రభుత్వం మైనారిటీలకు అన్యాయం చేస్తోంది. ఈ విషయం చర్చించాలి.

మిస్టర్ స్పీకర్: మనం క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. ఇప్పుడు మొదటి ప్రశ్న.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు: ఆర్టీసి బస్ డిపోలు ప్రమాదంలో పడిపోయాయని అందరూ భయపడుతున్నారు. మూసివేసే ప్రమాదం పొంచి ఉన్నట్లు చాలా స్పష్టంగా అర్థమౌతున్నది. అనేక డిపోల విషయంలో ప్రమాదం పొంచి ఉన్నది.

(ఈ సందర్భంగా డా. జి. విజయరామారావు మినహా మిగిలిన టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు ప్లకార్డ్స్ పట్టుకుని వెల్‌లోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ వెయిట్. కొంచెం ఓపిక పట్టండి. కనీసం నేను ఏమి చెబుతున్నానో వినండి. మీరు లేవనెత్తిన అంశాలను చర్చించటానికి ఏవిధమైన మార్గాలు ఉన్నాయో చెప్పనీయండి.

(అంతరాయం)

ఏడెనిమిది గంటలు అనేక అంశాలపైన చర్చించాము. దానిపైన ముఖ్యమంత్రిగారి రిప్లై ఉన్నది. After the reply, if you need further clarifications, you can. ప్రభుత్వంనుండి సమాధానం వచ్చిన తరువాత మీరు సంతృప్తి చెందకపోతే, ఏమైనా నిరసన తెలపాలంటే అప్పుడు తెలపండి. ఆవిధంగా చేయకుండా ఇదేమిటి?

శ్రీ చాడా వెంకటరెడ్డి: మేము ఎమ్.ఎల్.ఎ.లుగా ఉండటం అనవసరం. మేము శాసనసభ్యులుగా అర్హతను కోల్పోతున్నాము. ప్రజల్లో చులకన అవుతున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశాలు నిన్న, మొన్న చర్చించిన అంశాలే.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఎక్కడ?

మిస్టర్ స్పీకర్: ఇక్కడే మీరు మాట్లాడారు కదా! మాట్లాడలేదా? హరీష్‌రావుగారు వారి పార్టీ తరఫున 50 నిమిషాలు మాట్లాడారు. 46 నిమిషాలు నర్సింహయ్యగారు వారి పార్టీ తరఫున మాట్లాడారు. వెంకటరెడ్డిగారు 40 నిమిషాలు వారి పార్టీ తరఫున మాట్లాడారు. కిషన్‌రెడ్డిగారు 31 నిమిషాలు మాట్లాడారు.

(అంతరాయం)

ఇంత వివరంగా ఇన్ని అంశాల మీద మాట్లాడారు. మీరు అన్ని అంశాలు లేవనెత్తారు. ప్రభుత్వంనుండి సమాధానం వస్తుంది. మీరు లేవనెత్తిన అంశాలపైన ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. ప్రభుత్వంనుండి సమాధానం వచ్చిన తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తాను. మొదట ప్రభుత్వం ఏమి చెబుతుందో వినాలి కదా?

(ఈ సందర్భంగా డా. జి.విజయరామారావు మినహా మిగిలిన టి.ఆర్.ఎస్. పార్టీ గౌరవసభ్యులు ప్లకార్డ్స్ పట్టుకుని స్పీకర్ పోడియంవద్దకు వెళ్లారు)

(అంతరాయం)

MR. SPEAKER: Please go back to your seats. ఇది రాష్ట్ర శాసనసభ. ఈ శాసనసభలో మీరు లేవనెత్తిన అంశాలు చర్చించటానికి, పరిష్కరించటానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు రెండు రోజులు మాట్లాడారు. ప్రభుత్వం రిప్లై చెప్పాలి కదా? సభ ఈ పద్ధతులలో నడుస్తుందా? ప్రతి ఒక్కరు ఒక ప్లకార్డ్ పట్టుకుని ఈవిధంగా వస్తే ఎట్లా? ఈరోజు ప్రభుత్వం తరఫున రిప్లై ఉన్నది. ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే ముఖ్యమంత్రిగారు రిప్లై చెబుతారు. ఆ సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోతే క్లారిఫికేషన్స్ అడగండి. ఆ తరువాత మీరు చేయవలసినది చేయండి. పరిష్కారం ఈవిధంగా చేస్తే దొరకదు. It cannot be. What is this? You have to observe certain decorum in the House.

("మూసివేసిన ఆర్టీసీ డిపోలను వెంటనే తెరవాలి" అంటూ ఈ సందర్భంగా పోడియంవద్ద గుమిగూడిన టి.ఆర్.ఎస్. పార్టీ గౌరవసభ్యులు నినదించారు.)

(అంతరాయం)

MR. SPEAKER: I am finding a way out. I have to safeguard not only your interests but also the interests of the entire House. All the issues will be covered in the Chief Minister's reply.

("మూసివేసిన ఆర్టీసీ డిపోలను వెంటనే తెరవాలి" అంటూ పోడియంవద్ద గుమిగూడిన టి.ఆర్.ఎస్. పార్టీ గౌరవ సభ్యుల నినాదాలు కొనసాగుతున్నాయి)

(ఈ సందర్భంగా శ్రీ చాడా వెంకటరెడ్డి మినహా మిగిలిన సి.పి.ఐ. పార్టీ గౌరవసభ్యులు వెల్‌లోకి వచ్చారు)

MR. SPEAKER: I am appealing to all the members. This is not proper. ఇదెక్కడి సాంప్రదాయం? నిన్న, మొన్న సుమారు 8 గంటలపాటు చర్చించారు. ఈరోజు ప్రభుత్వ రిప్లై ఉంది. ప్రశ్నోత్త రాలు అయిపోగానే ప్రభుత్వ రిప్లై ఉంటుంది. మీరు దానికి కూడా సహకరించకపోతే సభ నడపటం చాలా కష్ట తరం. You are all senior Floor Leaders. Kindly understand. Is this the way? మీరు వేసిన

ప్రశ్నలకు సమాధానం చెబుతుంటే వినే ఓపిక కూడా మీకు లేకుంటే ఎట్లా? నిన్న మీరు గంటసేపు, వారు గంటసేపు మాట్లాడారు. వీటన్నింటికీ ప్రభుత్వంనుండి రిప్లై రావాలి కదా?

("మూసివేసిన ఆర్టీసీ డిపోలను పూర్తిస్థాయిలో తెరవాలి" అంటూ వెల్‌లోకి వచ్చిన సి.పి.ఐ. పార్టీ గౌరవసభ్యులు నినదించారు)

(అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్ నగరం): అధ్యక్షా, ఒక్కసారి మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: నిన్న 31 నిమిషాలపాటు మీరు మాట్లాడారు, బాగా మాట్లాడారు. రిప్లై ఇవ్వటం ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వం రిప్లై ఇవ్వవద్దా? This is not something which can be tolerated. ప్రతి ఒక్క పార్టీవారు ఒక్కొక్క ఇష్యూపైన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ తీసుకువచ్చారు. నిన్న అవే ఇష్యూస్ మాట్లాడారు. ఈరోజు గవర్నమెంట్ రిప్లై ఉన్నది. ప్రశ్నోత్తరాలు అయిపోగానే రిప్లై ఉన్నది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మాకు రిప్లై వద్దు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినది. ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: రిప్లై వద్దంటే ఎట్లా?

(అంతరాయం)

ఉ.8.40

మిస్టర్ స్పీకర్ః నేను మాట్లాడతాను కాని రిప్లై వద్దు అంటే ఇదెక్కడి సాంప్రదాయం?

శ్రీ జి.కిషన్ రెడ్డిః మూడు సంవత్సరాలైంది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి. ఏమి చేస్తున్నారు సార్?

డా. జి.విజయరామారావుః ప్రభుత్వం యొక్క నిర్లక్షం, అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు మరియు ప్రజా సమస్యలు ఈ సభ ద్వారా మేము ఇక్కడ లేవనెత్తే ప్రయత్నం చేస్తున్నాము సార్..... మాకు అవకాశిమివ్వకపోతే ఎట్లా?

(స్పీకర్ పోడియం వద్ద ఉన్న టి ఆర్ఎస్ గౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ "మూసేసిన ఆర్‌టిసి డిపోలను వెంటనే పూర్తి స్థాయిలో తిరిగి తెరిపించాలి" అంటూ నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ః ఈ సమస్యలకు పరిష్కారం కావాలంటే ఈ రోజే ముఖ్యమంత్రి గారి రిప్లై ఉంది కాబట్టి అందులో మీకు సమాధానం దొరుకుతుంది. దయచేసి వెళ్లి కూర్చోండి .......

(స్పీకర్ పోడియం వద్ద నున్న టిఆర్ఎస్ గౌరవ సభ్యులు "మూసేసిన ఆర్‌టిసి డిపోలను వెంటనే పూర్తి స్థాయిలో తిరిగి తెరిపించాలి" అంటూ నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. )

MR.SPEAKER: The House is adjourned for Ten Minutes.

(The House then adjourned at 8.41 A.M. for 10 Minutes.)

**( పది నిముషాల విరామం అనంతరం సభ తిరిగి ఉ .8.59 గంటలకు సమావేశమైనది.)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

*************

## సభా కార్యక్రమము

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు – బస్సు డిపోల రద్దు వద్దు వద్దు అని వ్రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చి నిలబడ్డారు. )

MR. SPEAKER : Please, go back to your seats. మినిష్టర్‌గారు రెస్పాండ్ అవుతున్నారు, దయచేసి మీరు వెళ్లి కూర్చోండి.

( గౌరవ సభాపతి ఆదేశం మేరకు టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం నుంచి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనుల య్యారు. )

శ్రీ కె. రోశయ్య : సార్, మామూలుగా ప్రజల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని, ప్రత్యేకంగా ఆర్‌టిసి బస్సు డిపోలకు సంబంధించినటువంటి మూసివేత వల్ల ఆందోళన వుందని సభ్యులు తమ అభిప్రాయాలు వెలి బుచ్చారు. కన్‌సర్న్డ్ మంత్రిగారు 20 వ తారీఖు తర్వాత హాజరవుతారు. ఇప్పటికే యూనియన్లతో కొన్ని చర్చలు జరిగాయి. నేను అథారిటేటివ్‌గా చెప్పలేను గాని, ఆవిధంగా మూసివేత ఉండదని చెప్పినట్లుగా పత్రి కల ద్వారా వచ్చిన వార్తలను చూశాను. ఏమైనా సబ్జెక్ట్ టు కరెక్షన్ ...... మంత్రిగారు రాగానే ఆర్‌టిసి బస్సు డిపోల మూసివేత మీద ఒక స్టేటుమెంటు చేయిస్తాం . రెండు – మైనారిటీల సంక్షేమం అన్నారు. ముఖ్య మంత్రిగారు జవాబు చెప్పేటపుడు తప్పకుండా వారు ఆ విషయం మెన్షన్ చేస్తారు. ఏమైనా సందేహాలుంటే అప్పుడు వ్యక్తం చేసే అవకాశం మీకుంటుంది.
ఉ.9.00

సభను నడుపుకుందాము. ప్రజలు అందరూ అనేక సమస్యల మీద ఆందోళన పడుతున్నారు.

(అంతరాయం)

ప్రజలందరూ మరొక ఆందోళన పడుతున్నారు. మనం పంపించిన శాసనసభ్యుల ప్రవర్తన హతవిధీ ఇలా ఉందేమిటని అంటున్నారు. సభలో ఉన్నది మీరొక్కరే కాదు. 200 మంది సభ్యులున్న మాకు కూడా ప్రజల ఆందోళన గమనించి నడచుకోవలసిన అవసరం మాకు ఉంది. అలా బాధ్యతగా వ్యవహరించేందుకు నడక సాగిస్తేనే మా ప్రభుత్వ పరిగణన, మనగడ ఉంటుంది. అది తెలియని వాళ్లము కాదు. మనం ఇంపీజ్

చేసుకునే విధానం కూడా ఒక పద్ధతిగా ఉంటే బాగుంటుంది. స్పీకరుగారు ఆదేశించారు. ప్రభుత్వం వైపు నుండి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీకు సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు. తప్పకుండా మంత్రిగారు రాగానే నేను చెప్పి ఆయనతో స్టేట్‌మెంట్ చేయిస్తాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం .6903

(ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలనే బ్యానర్లను శ్రీ జి. కిషన్‌రెడ్డి సభలో ప్రదర్శించి సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడిన ప్రసంగంలో ఈ విషయాలన్నీ లేవనెత్తారు. ముఖ్యమంత్రిగారి సమాధానంలో వీటన్నిటికీ రిప్లై ఉంటుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: సమాధానాలు ఇస్తున్నారు. కాని చేతలు లేవు. ఎడ్యుకేషన్ ఇయర్ పూర్తి అవుతుంది. ఇంకా నెలరోజులే ఉంది. ఇంకా స్కాలర్‌షిప్స్ ఇవ్వకుంటే ఎలా? విద్యార్థుల కోసం పోరాటం చేయవలసిన బాధ్యత మాది కాదా? నా సీటులోనే ఉన్నాను.

మిస్టర్ స్పీకర్: హౌస్ సర్టెన్ పద్ధతిలో నడవాలి కదా. ప్లీజ్ సిట్ డౌన్ . నిన్న మీరు 31 నిమిషాలు మాట్లాడారు. ప్రభుత్వ రిప్లై వస్తుంది. ప్రభుత్వ సమాధానం వినే వరకు ఓపిక లేకపోతే ఎలా? మీ ముఖము క నిపించడం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: నా ముఖము అవసరం లేదు. బ్యానర్ కనిపిస్తే చాలు.

మిస్టర్ స్పీకర్: నా ముఖము అవసరం లేదు. బ్యానర్ కనిపిస్తే చాలంటే ఎలా? It is not the way to achieve your aims and objectives. In a parliamentary democracy everybody has got right to agitate, but there are various other forms through which approach the Chair. The Government will respond to it and if you are not satisfied with it, you can seek clarifications. మిగతావారికి ఆదర్శంగా ఉండాలి. మిమ్ములను స్ఫూర్తిగా తీసుకొని క్రింద సభలో ఇలా చేస్తే ఎలా ఉంటుంది? నిన్న మీరు 31 నిమిషాలు మాట్లాడారు. ప్రభుత్వ రిప్లై వస్తుంది. తరువాత క్లారిఫికేషన్సు ఉంటాయి. అప్పుడు అడగండి. ఇన్ని మార్గాలు మీ ముందు పెట్టాను. నేను బ్యానర్ పట్టుకునే ఉంటానంటే ఎలా? ది హౌస్ కన్‌సిస్టింగ్ ఆఫ్ 295 మెంబర్స్ and I have to do justice to the entire House. The Minister for Legislative Affairs has just now stated that the Chief Minister will give his reply in which all these matters will be covered.

శ్రీ జి. కిషన్ రెడ్డి: నేను అన్‌డెమెక్రెటిక్‌గా ఉన్నట్టు చెప్పారు. ఒకసారి మైకు ఇవ్వండి. మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం కథలు చెబుతుంది. నెల రోజుల్లో ఎడ్యుకేషన్ ఇయర్ పూర్తి అవుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మిగతా సభ్యులు , మీరు అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చారు. దట్ హాజ్ బీన్ డిజెలవుడ్. డిజెలౌ చేస్తూ మీరు లేవనెత్తిన అంశాలు మిగతా సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి గవర్నమెంట్ రెస్పాండ్ అయింది. ఒక్కో అంశానికి మార్గాలు ఏ విధంగా ఉన్నాయో చెప్పారు. మీరు లేవనెత్తిన అంశానికి ముఖ్యమంత్రిగారి రిప్లైలో మీ సమాధానం ఉంటుంది. If you have any further clarifications to seek from the Government, you will be given an opportunity. I request you to please resume your seat.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మైకు ఇవ్వండి. ఇంతకంటే ప్రభుత్వానికి ప్రాధాన్యత ఏది లేదు. ఇది రాజ్యాంగబద్ధంగా వారికి ఉన్న హక్కు. స్కాలర్షిప్స్ ఇవ్వకుంటే సభ జరగదు.

MR.SPEAKER: I have been appealing to you from the Chair. మీరు లేవనెత్తిన అంశానికి ముఖ్యమంత్రిగారి రిప్లైలో మీకు సమాధానం ఉంటుందని రిపీటెడ్గా చెప్పాను. అదే పద్ధతిలో చేస్తే ఎలా? మీరు నిలబడి మాట్లాడితే , సమాధానం ఉంటుందా? ఆ విధంగా అయితే సభ జరుగుతుందా? మీరు ఒక్కరే కాదు. ఎంటైర్ హౌస్ ఉంది. ప్రతి ఒక్క సభ్యుడు ఆందోళనతో ఉన్నారు. Just one Member cannot take the entire House for ransom. I request you to please co-operate with the Chair.

ఉ.9.10

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ, ఈ హౌస్ కొనసాగాలి కదా?

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ ఉద్యమం కొనసాగించడం కోసమే వచ్చాను.

MR.SPEAKER: Please co-operate with the Chair. Please resume your seats.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ ఉద్యమం కొనసాగించడం కోసమే వచ్చాను ఈ సభకు.

శ్రీ కె. రోశయ్య : కిషన్ రెడ్డి గారూ, ఇక్కడ కూర్చొని పరిమిత ఉద్యమం సాగించడం కన్నా, మీరు బయటకు వెళ్లి ప్రజల మధ్య చైతన్యవంతమయిన ఉద్యమం సాగించండి. మీరు పదే, పదే స్పీకరు గారి రూలింగులను ఉల్లంఘించము అని అంటూనే ఇలాగ ఉల్లంఘించడం ఏ మాత్రం గౌరవప్రదంగా వుండదు. ప్రభుత్వం తరపున వారు అప్పీలు చేశారు. రేపు బడ్జెట్లో చూడండి ప్రొవిజన్స్ వుంటుందా, లేదా అనేది?

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఆకలి చావులు గౌరవంగా వుంటాయా?

SRI E . DAYAKAR RAO (Wardhannapet): Please consider his request.

SRI K. ROSAIAH : దయాకర్ రావు గారూ, మీరు చెప్పిన సలహాను అనుసరించి నేను అప్పీలు చేశాను. గవర్నమెంటు తరపున స్పీకరు గారు చెప్పారు. ఏమి చేయమంటారు ఇక? సభను వాయిదా వేసి వెళ్లమంటారా? I beg to move:

## ప్రభుత్వ తీర్మానము

### బి.జె.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి

"That under Sub-rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of the Business in the Legislative Assembly,

1. Sri G. Kishan Reddy and
2. Sri P. Dora Babu,

Members named by the Hon'ble Speaker are suspended from the service of the House for to-day".

MR.SPEAKER: Motion moved. The question is:

"That under Sub-rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of the Business in the Legislative Assembly,

1. Sri G. Kishan Reddy and
2. 2. Sri P. Dora Babu,

Members are suspended from the service of the House for to-day".

(Pause)

Motion was adopted and the Members were suspended.

I request that the suspended Members may please leave the House.

శ్రీ జి. కిషన్ రెడ్డి : బి.సి. విద్యార్థులు ఆకలి చావులకు గురవుతుంటే గౌరవమా? విద్యార్థులకు ఓపిక నశించింది.

MR. SPEAKER : Please leave the House.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### హైదరాబాద్‌లో నిశ్శబ్ద జోన్లను ప్రకటించుట

ప్రశ్న నెం .21( 6903)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. హైదరాబాదులోని కొన్ని ప్రాంతాలను నిశబ్ధ జోన్లుగా ప్రకటించ్ అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా?

ఆ. అయితే నిశబ్ధజోన్లు ప్రకటించబడే అవకాశమున్న ప్రాంతాలేమిటి?

ఇ. వాహన వినియోగదార్లు ఆ ప్రాంతాలలో నిశబ్ధాన్ని పాటించేందుకు అధికారులు ప్రతిపాదించిన

విధానాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ. అవునండీ.

ఆ. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కోర్టుల చుట్టూరా 100 మీటర్లకు తక్కువ కాని పరిధిలో వున్న ప్రాంతాలను నిశబ్ధ జోన్లుగా ప్రకటించాలని ప్రతిపాదించడమయింది. నిశబ్ధ జోన్లను గుర్తించవలసిందిగా స్థానిక సంస్థల మున్సిపల్ కమీషనర్లందరినీ ఇప్పటికే ఆదేశించడమయింది.

ఇ. ఎం .సి. హెచ్ ప్రాంతంలో శబ్ధ కాలుష్యానికి సంబంధించి పరిసరాల గాలి నాణ్యతా ప్రమాణాలను, నియమాలను అమలుపరిచేందుకు హైదరాబాదు పోలీసు కమీషనరు ప్రత్యేక అధికారిగా ఉన్నారు. వాహనంలో అమర్చిన హారను నిర్ధిష్ట ప్రమాణాల మేరకు ఉండిననే తప్ప, ఇంజను ఎగ్జాస్టు సైలెన్సర్లు నిర్ధిష్ట నింబధనల మేరకు వుండి, పనిచేసే స్థితిలో ఉండిననే తప్ప, మొత్తం వాహనం, పస్పెన్షను సిస్టమ్ పనిచేసే స్థితిలో వుండిననే తప్ప, అట్టి వాహనాల తాజా రిజిస్ట్రేషను/రిజిస్ట్రేషను నవీకరణ జరగకుండా లేదా డ్రయివింగు లైసెన్సు జారీ చేయకుండా రోడ్డు రవాణా సంస్థ చూస్తుంది. దీని వల్ల పదే పదే శబ్ధం రాకుండా, శబ్ధం నిర్ధిష్ట పరిమితులకు మించకుండా చూడడానికి వీలవుతుంది. ఆడియో అలారమ్‌లు, ఐడెంటిఫికేషన్ల విషయంలో అనుమతించదగు పరిమితులకు మించి శబ్ధాన్ని వెలువరించే బహుళ శబ్ధ హారనులు, పరికరాలను కూడా ఆర్‌టిఏ నిరోధిస్తుంది.

పై నిబంధనలను పాటించని వాహనదార్లకు మొదటిసారికిగాను రు.1000/-లను, తదుపరి సారికి రు.2000/-లను జరిమానాగా విధించడమవుతుంది.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో రోజు రోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతుంది. ప్రస్తుతం 22 లక్షల వాహనాలు హైదరాబాదు జంట నగరాలలో వున్నాయి. రాబోయే కొద్ది సంవత్సరాలలో సుమారు 40 లక్షల వాహనాలు రావడానికి అవకాశం వుంది. వీటి వలన వెలువడే కాలుష్యం వలన ప్రజల యొక్క అనారోగ్యం తీవ్రం కావడానికి అవకాశం వుంది. ఈ శబ్ద కాలుష్యం వలన అనేక మందికి ఉబ్బసం, వినికిడి సమస్య, సరిగా చెవులు వినపడక పోవడం, డస్ట్ బాగా పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ శబ్ద కాలుష్యానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2000 సంవత్సరములో చట్టం తీసుకువచ్చింది. కాని ఆ చట్టం ఇంతవరకూ సరిగా అమలు జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీని పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రధానంగా స్కూల్స్ వద్ద, హాస్పిటల్స్ వద్ద, న్యాయ స్థానాల వద్ద శబ్ద కాలుష్యం రానీయకుండా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం ఎక్కడో ఒక చోట సైన్ బోర్డు పెట్టి, చేతులు దులుపుకోవడం కాకుండా చట్ట బద్ధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధికారులు దీనిని చేపట్టాలి. విద్యా సంస్థల వద్ద, న్యాయ స్థానాల వద్ద, హాస్పిటల్స్ వద్ద శబ్ద కాలుష్యం వుండడం వలన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీని వలన పట్టణాలలో, నగరాలలో ధ్వని పరిమాణం వలన కాలుష్యం విపరీతంగా పెరిగి కాలుష్యపు కోరలలోకి నెట్టివేస్తున్న ఈ వాతావరణం వలన ప్రజల పాలిట యమపాశంగా మారింది. దీని పైన ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని తగిన చర్యలు గైకొనాలి. ఈ రోజున జంట నగరాలలో ఏయే ప్రదేశాలను జోన్స్‌గా విభజించారు. సైలెంట్ జోన్స్

అనేవి ఏ ప్రదేశాలను విభజించారు అనే విషయం గురించి సమాధానం చెప్పాలి. ఈ నాలుగు జోన్స్ అనేవి ఏ ప్రదేశాలలో ఎక్కడెక్కడ పెడతారు, దీనిని ఏ విధంగా అమలు జరుపుతారు అనేది మంత్రిగారు చెప్పాలి. అదే విధంగా హైదరాబాదు నగరంలో ప్రస్తుతం ఇరవై రెండు లక్షల వాహనాలు వుంటే రాబోయే రోజులలో పెరిగే వాహనాల వలన మీరు ఏ విధంగా చర్యలు చేపడుతున్నారు అనేది తెలియజేయాలి. ధ్వని కాలుష్యాన్ని అరికట్టడానికి ఏ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గాని, మునిసిపల్ గాని, పోలీసు గాని సంయుక్తముగా ఇప్పటివరకూ ఏమేమి చర్యలు చేపట్టారు? రాబోయే రోజులలో ఏయే ప్రాంతాలలో ఏ విధంగా చర్యలు చేపడతారు అనే విషయాలను తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు ఈ కాలుష్య నివారణకు 2000వ సంవత్సరములో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దాని మీద హైదరాబాదు నగరంలో 318 స్కూల్ ఏరియాలలోను, 95 హాస్పిటల్ ఏరియాలలోను, 5 న్యాయస్థానాల ఏరియాలలోను స్ట్రిక్ట్‌గా ఈ కాలుష్య నియంత్రణకు కావలసిన రూల్స్‌ను అమలుజరుపుతారు. రాష్ట్రంలో అన్ని చోట్లా ఈ కాలుష్య నివారణకు కావలసిన అన్ని చర్యలు కూడా తీసుకోవాలని, ఈ విషయంలో రూల్స్‌ను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాలను ఆయా మునిసిపాలిటీల కమీషనర్స్‌కు ఇవ్వడం జరిగింది. త్వరలోనే రాష్ట్రమంతటా ఈ కాలుష్య నివారణకు చట్టమును అమలు జరుపవలసి వుంది. వారు ఎవరైనా ఇచ్చినటువంటి నిబంధనలను మొట్టమొదటిసారిగా ధిక్కరించినట్లయితే వెయ్యి రూపాయలు, ఆ తరువాత రెండవసారి కూడా వారు నేరానికి కమిట్ అయినట్లయితే రెండు వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది. ఈ చట్టాన్ని, ఈ రూల్స్‌ను తప్పకుండా వచ్చే కొద్ది మాసాలలోనే రాష్ట్రమంతటా కూడా మేము అమలు జరుపుతామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నాదెండ్ల మనోహర్(తెనాలి) : థ్యాంక్యూ సార్. వెహికల్ ఎమిషన్ పొల్యూషన్ లెవల్స్‌తో బాటు సౌండ్ డెసిబుల్ లెవల్స్ కూడా చాలా తీవ్రంగా వుంది. రీసెంట్ స్టడీలో నేషనల్ యావరేజ్ డెసిబుల్ 60 అయితే చార్మినార్, ప్యారడైజ్ చౌరస్తా, పంజాగుట్ట ఏరియాలలో దాదాపు 86 డెసిబుల్స్‌గా రికార్డు అయినది. దీని గురించి మినిష్టరు గారు చెప్పిన విషయాలన్నీ పేపర్లో వచ్చాయి. 372 సైలెంట్ జోన్స్‌ను గుర్తించామని రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను ఇచ్చిందని వార్తా పత్రికలో వచ్చింది. తమరి ద్వారా మినిష్టరు గారిని కోరేదేమిటంటే ప్రభుత్వం చేపట్టే చర్యలలో ఒక జాయింట్ ఆపరేషన్ అంటే పోలీసు డిపార్టుమెంట్ పార్టిసిపేషన్ దీనిలో చాలా అవసరం. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తీసుకొనే చర్యలు ఏమిటి? ఏ విధంగా వెహికల్ ఎమిషన్ ను మానిటర్ చేస్తున్నారు? సౌండ్ లెవల్స్‌ను కూడా రెగ్యులర్‌గా మనం మానిటర్ చేస్తే తప్పకుండా ప్రజలకు హెల్త్ ఇష్యూలు రాకుండా వుంటాయి. చాలా మందికి హై బ్లడ్ ప్రెజర్, వినికిడి సమస్యలు మన పట్టణాలలో వస్తున్నాయి. దాని పైన మంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వం తరుపున కమిటీ వేసి ఈ మూడు డిపార్టుమెంట్స్‌ను కోఆర్డినేట్ చేసుకొనే అవసరం ఎంతో వుంది. ఈ విషయాల గురించి చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సార్, తమరికి కూడా తెలుసు. హైదరాబాద్ నగరంలో 15,20 సంవత్సరాల క్రితం ఎంతో బాగుండేది. వెహికల్ పొల్యూషన్ కూడా విపరీతంగా పెరిగిపోతుంది. ఏ డిపార్టుమెంట్ కూడా ప్రాపర్‌గా దీనిని రెగ్యులేట్ చేయడం లేదని నా అభిప్రాయం. ఎవరికి కంప్లెయింట్ చేయాలో తెలియని పరిస్థితి సిటిజన్స్‌కు వుంది. ఒక్క వెహికల్స్‌కు సంబంధించిన శబ్దాలే కాదు అధ్యక్షా, ఏవైనా మత పరమైన పండుగలు వచ్చిన సందర్భాలలో విపరీతంగా రాత్రనక, పొద్దనక మైకులు పెట్టినందు వలన

ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటి పైన కూడా రెగ్యులేషన్ సరిగా లేదని చెబుతున్నాను. పోలీసులెవరైనా కంప్లెయింట్ చేస్తే తప్ప వెళ్లరు. మైకులను పెద్దయెత్తున పెట్టడం, బారాత్‌లు పెట్టి రాత్రి పూట పన్నెండు, ఒంటి గంట వరకూ కొడుతుంటారు. దీనితో చిన్న పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందుల పాలౌతున్నారు. దీనికి సంబంధించి సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కూడా వుంది. సుప్రీం కోర్టు డైరెక్షన్స్ కూడా వున్నాయి. కాబట్టి దీనికి సంబంధించి ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవాలని చెప్పి కోరుతున్నాను. కాని మన దగ్గర అటువంటి చర్యలు తీసుకున్నట్లుగా తెలియడం లేదు గనుక నేను చెప్పేదేమిటంటే ఇమ్మీడియట్‌గా ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు పౌరులు ఎవరికి కంప్లెయింట్ చేయాలి, కంప్లెయింట్ చేస్తే ఎవరు చర్యలు తీసుకుంటారు అనేది స్పష్టంగా తెలియజేయాలని తమరి ద్వారా మినిష్టరు గారిని కోరుతున్నాను.

ఉ 9.20

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పినట్లు మేము జోన్స్‌గా డివైడ్ చేస్తాము. అక్కడక్కడా కావలసిన గుర్తులు కూడా పెడతాము. కాని దానిని అమలు చేసేది మాత్రం పోలీసు డిపార్టుమెంట్ వారు. తప్పకుండా పోలీసు డిపార్టుమెంట్, మా డిపార్టుమెంట్ కూడా జాయింట్‌గా దీనిని ఆపరేట్ చేయడం జరుగుతుంది. అట్లాగే గౌరవ సభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లుగా భవిష్యత్తులో చాలా స్ట్రిక్ట్‌గా రాష్ట్రమంతటా అమలుజరపాలనే ఆలోచన ఉంది. అదే విధంగా కాలుష్య వాతావరణం అనేది వెహికల్స్ ఎక్కువ అవడం వలన అందరికీ చాలా డిస్టబెన్స్ జరుగుతుంది. దాని వలన కూడా చాలా ఇబ్బంది కలుగుతుంది. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని ఒక కట్టుదిట్టమైన పాలసీని నిర్ణయించి, భవిష్యత్తులో తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వీటిని అమలు జరుపుతామని చెప్పి తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు పబ్లిక్ అడ్రెస్ సిస్టం గురించి కూడా అడిగారు. అప్పుడప్పుడు ఈ పండుగల సందర్భాలలో, మిగతా సందర్భాలలో రాత్రిపూట చాలా డిస్టబెన్స్‌గా వుందని చెబుతున్నారు. దానిని రెగ్యులర్ చేయడానికి ఏవైనా మార్గాలు వున్నాయా? పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా రాత్రిపూట పెద్ద పెద్ద మైకులు పెట్టినందువలన ప్రజలకు చాలా డిస్టబెన్స్ అవుతుంది. వీటిని నివారించడానికి ఏమైనా మార్గాలు వున్నాయా?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, వీటన్నింటి విషయాలలో చాలా కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మేళాలు, తాళాలు, డప్పులు, ఊరేగింపులు ఇవన్నీ జరుగుతున్నాయి. ఈ ఊరేగింపుల విషయంలో కూడా రెస్ట్రిక్ట్ చేసి ఈ కాలుష్యాన్ని నివారించడానికి తప్పకుండా చర్యలు తీసుకోవాలనే విషయం గురించి మేము ఆలోచన చేస్తున్నాము.

## మూసీ నదిపై బునాది గాని కాలువ

ప్రశ్న నెం. 22(7327)

శ్రీ కె. నగేష్ (ఆలేరు), శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్), శ్రీ ఇ. రాజేందర్ (కమలాపురం) – గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) మూసి నదిపై బునియాదిగని కాలువ నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో వున్నది?

(ఆ) సదరు కాలువ ద్వారా ఏయే గ్రామాలలోని చెరువులు నిండుతాయి?

(ఇ) భువనగిరి, యాదగిరి గుట్ట మండలాలలోని గ్రామాలకు వ్యవసాయం కోసం నీటిని సరఫరా చేయడమవుతుందా, సదరు కాలువ ద్వారా సాగుకాగల ఆయకట్టు విస్తీర్ణమెంత?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ యస్. విజయరావురాజు):**

(అ) బునియాదిగాని కాలువను రెండు దశలలో మంజూరు చేయడమయింది. 48.30 కి.మీ. కాలువకు సంబంధించిన 1వ దశ కొనసాగుతున్నది. 44.00 కి.మీకు సంబంధించిన 2వ దశ భూసేకరణ ప్రక్రియలో వున్నది. దీనిని త్వరలో ప్రారంభించడమవుతుంది.

(ఆ) 1 & 2 దశలలో మొత్తం 59 గ్రామాలకు వర్తింపచేయడమయింది. ఈ గ్రామాల క్రింద 54 చెరువులను నింపడమవుతుంది. 1వ దశ క్రింద బీబీ నగరు, భువనగిరి, వొలిగొండ మండలాలలోని 21 గ్రామాలకు వర్తింపచేయడమయింది. 2 వదశలో వొలిగొండ, ఆత్మకూరు, మోత్కూరు మండలాలలోని 38 గ్రామాలకు వర్తింపజేయడమయింది.

(ఇ) యాదగిరిగుట్ట మండలంలోని ఏ గ్రామం ఈ పథకం క్రిందకు రాదు. ఈ పథకం క్రింద భువనగిరి మండలం, అనాజ్‌పూరు, నందం, జిట్టోనిబావి, నావత్‌పల్లి, తుక్కపూరు, ఎర్రంబల్లి, వీరవెల్లి గ్రామాలకు చెందిన 824 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి నిమిత్తం వర్తింపజేయడమయింది.

శ్రీ కె. నగేష్ః అధ్యక్షా, బునియాదిగని కాలువను 2005, మార్చి 24వ తేదీన మంజూరు చేశారు. ఇప్పటివరకూ స్టార్టింగ్ పాయింట్‌లో ఫేజ్-1లో పనులు అవడం లేదు. 2లో పనులు అవుతున్నాయి. దీనికి ల్యాండ్ ఎక్విజిషన్ కూడా కంప్లీట్ కాలేదు. డబ్బులు డిపాజిట్ చేశారని చెబుతున్నారు కాని అక్కడి రైతులకు డబ్బులు మాత్రం చేరలేదు. దీని వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదటి ఫేజ్ బునియాదిగని కాలువ తరువాత రెండవ ఫేజ్ ధర్మారం కాలువ అని పెట్టి అక్కడ ఒక 50 గ్రామాలకు చెరువులు నింపే కార్యక్రమం పెట్టారు. స్టార్టింగ్‌లో అన్ని పార్టీలు కూడా బునియాదిగని కాలువ కోసం ఇక్కడ పోరాటం చేసి కొట్లాటలు కూడా చేశారు. కాని ఇక్కడ బీబీనగర్, భువనగిరి, వలిగొండ మండలాలలో తక్కువ ఆయకట్టు ఇచ్చే పరిస్థితులు వున్నాయి. మేము రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే ఇక్కడ అనాజ్‌పూర్ దగ్గర రిజర్వాయర్, బునియాదిగని కాలువ మొత్తం ఆ రిజర్వాయర్స్ నుండి నీళ్లు కరెక్ట్‌గా వాడుకున్నట్లయితే ఆ ఫీడర్ ఛానల్స్ ద్వారా భువనగిరి మండలంలోని బండసోమారం, గౌసునగర్, బుక్కాపురి వీటన్నింటికీ కూడా అవకాశం వుంది. అట్లాంటి దానిని ఎక్స్‌టెన్షన్‌లో మిగతా 50 గ్రామాలకు ఇచ్చి స్టార్టింగ్‌లో వున్నటువంటి వలిగొండ, భువనగిరి మండలాలకు ఇవ్వలేదు. కాబట్టి మేము డిమాండ్ చేసేదేమిటంటే దీనిలో రైతులకు డబ్బులు ఇవ్వాలనేది నెం.1, రెండవది ఈ రిజర్వాయర్ ద్వారా యాదగిరిగుట్ట మండలంలోని మూటకొల్లూరు, సిక్కిం నగర్ గ్రామాలకు ఇచ్చే అవకాశం వుంది. ఎందుకంటే వీరవెల్లికి ఇచ్చారు. వ్యవసాయం బాగానే వుంది. యస్ఆర్‌యస్‌పి.,లో కాలువ ఎక్కువ తవ్వడం వలన వర్షాలకు నీళ్లు ఎక్కువగా వస్తాయి. అక్కడ మోటార్లు పెట్టి రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి వుంది. కాబట్టి వీరవెల్లి నుండి నీళ్లు తీసుకున్నట్లయితే యాదగిరిగుట్ట మండలంలోని మూటకొల్లూరు గ్రామాల వరకు వస్తుంది. ఇక్కడ బండసోమారం వైపు గ్రామాలకు కూడా రావడానికి అవకాశం వుంది. కాబట్టి దీని పైన ఎక్కువ శ్రద్ధ చేపట్టాలని మేము అడుగుతున్నాము. అదే విధంగా ఈ బునియాదిగని కాలువ చెరువు, ఈ కాలువ వెంబడి రిజర్వాయరు కడుతున్నారు కాబట్టి ఈ పరీవాహక

ప్రాంతములో కూడా గొలుసుకట్టు చెరువులకు 2005లో అసెంబ్లీలో మాకు హామీ ఇచ్చారు. ఈ గొలుసుకట్టు చెరువులను పరిశీలించి వాటిని ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ అన్నీ అయిపోతున్నాయి, ఏవీ ఆగడం లేదు అని చెబుతున్నారు. వారికి మనవి చేసేది ఏమిటంటే చేష్టలు మాత్రం లేవు, మాటలు మాత్రం అవుతున్నాయి. చాలా సందర్భాలలో ఈ బునియాదిగని కాలువ పూర్తి చేయకపోవడం వలన మన దగ్గర నుండి నీళ్లు పోతున్నాయి అక్కడి నుండి నీళ్లు పోతే వారికి ఉపయోగపడవు. మూసీ దాటిన తరువాత మళ్లీ పోయి కృష్ణా నదిలో కలుస్తున్నాయి. నేను తమరి ద్వారా మనవి చేసేది ఏమిటంటే ల్యాండ్ ఎక్విజిషన్ మీరు ఎప్పటివరకు పూర్తి చేస్తారు? మీ దగ్గర వివరాలు వున్నాయా? ఎంత అమౌంట్ పే చేశారు? ఎంత అమౌంట్ పే చేయాలి? మీ దగ్గరి వివరాలు చెప్పగలరా? ఎప్పటివరకు టెండర్లు పిలిచారు? ఎంత పని ఎగ్జిక్యూషన్‌లో వుందో చెప్పగలరా? ఎందుకంటే ఇప్పుడు అక్కడి అధికారులను మందలిస్తే ఎట్లా వుందంటే సార్ మా ఇంటికి వస్తే ఏమిస్తావు, నేనే మీ ఇంటికి వస్తే ఎంత ఇస్తావు అన్నట్లుంది. నేను అడిగేది ఏమిటంటే మీ పనులు అవడం లేదు. అధికార పార్టీ నాయకులు చాలాసార్లు వచ్చి చెప్పారు. సార్, అక్కడ వడ్లు పండితే కాంగ్రెస్, తెలుగుదేశం, సిపియం., అని వుండదు కదా. నీళ్లు వచ్చేలా లెవల్ చేస్తే ఉపయోగంగా వుంటుంది. అధికారులకు సంబంధించి గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా? దీనికి సంబంధించి ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, మా భువనగిరి నియోజక వర్గాలకు కృష్ణా జలాలు గాని, గోదావరి జలాలు గాని వచ్చే అవకాశం లేనందువలన గతంలో మేము చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ మూసీ నీటిని మా నియోజక వర్గానికి మళ్లించడానికి బునియాదిగని కాలువను, పిల్లారుపల్లి కాలువను సర్వే చేయించాము. బునియాదిగని కాలువను రెండు సంవత్సరముల క్రితం శాంక్షన్ చేయించింది ఈ గవర్నమెంట్. కాని పనులు మాత్రం నత్తనడక నడుస్తున్నాయి. ఎక్కడా కూడా ఈ కాలువ పనులు త్వరితగతిన చేయలేదనేది వాస్తవమైన విషయం. అదే విధంగా అక్కడి రైతులకు కాంపెన్‌సేషన్ విషయంలో గాని, ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో గాని ఏ చర్యలు కూడా తీసుకోలేని మాట వాస్తవము. అదే విధంగా పిల్లాయిపల్లి కాలువ విషయానికి వచ్చినప్పుడు గతంలో లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు ముందు, ఇప్పుడు సమాధానం చెప్పిన మంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేసి మూడు నెలల్లో పనులు ప్రారంభిస్తాము, అనుమతులు అన్నీ అయిపోయినవి అని చెప్పడం జరిగింది. ఇంతవరకూ పిల్లాయిపల్లి కాలువకు అసలు టెండర్లు పిలిచారా? అవి ఏ పరిస్థితిలో వున్నాయి? ఎక్కడ వున్నాయి అనేది తెలియజేయవలసిన పరిస్థితి ఈ మంత్రిగారి మీద వున్నదని నేను తెలియజేసుకుంటున్నాను.

ఉ.9-30

అదే విధంగా పిలాయపల్లె కాలువలో అధికార పార్టీ వారు పంచుకోవడం వల్ల థర్డ్ పార్టీ కోర్టుకు వెళ్లడంవలన, దానిని మరలా ఓపెన్ చేయమని కోర్టు డెసిషన్ ఇచ్చిందనే విషయం ఆ ప్రాంతంలో ప్రచారం జరుగుతున్నది. ఆ విషయం వాస్తవమా, కాదా అనే విషయం మంత్రిగారు తెలియజేసి ఆ రెండు కాలువలు ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది అనే విషయం తెలియజేయాలి. గత స్థానిక సంస్థల ఎన్నికలకోసం పునాది వేయడంవలన అది ఎలక్షన్ స్టంటా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు సంబంధిత శాఖామంత్రిగా నేను అక్కడ ఫౌండేషన్ వేయడం జరిగింది. గౌరవసభ్యులు నోముల నర్సింహయ్యగారు, శ్రీమతి ఉమా మాధవరెడ్డిగారు అసలు పనులు ప్రారంభం కాలేదని చెప్పారు. ఫేజ్ 1లో సుమారు నూరు లక్షల రూపాయల పని పూర్తి అయింది. దానికి సంబంధించిన బిల్లు కూడా పే చేయడం జరిగింది. ఫేజ్ 2కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. అది కూడా తొందరగా చేయించడం జరుగుతుంది. మొదటి దశ పనులు జూన్ 2008 లోగా తప్పకుండా పూర్తి అవుతాయి. అలాగే రెండవ దశ పనులు డిసెంబర్ 2008లోగా పూర్తి చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించిన నష్టపరిహారం కోసం కూడా మొదటి దశలో 80 లక్షల రూపాయలు, రెండవ దశకింద 80 లక్షల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగింది. నష్టపరిహారం చెల్లింపు పని రెవిన్యూ డిపార్టుమెంటు చేస్తుంది. గౌరవసభ్యులు శ్రీ నగేష్‌గారు చెప్పినట్లు ఈ కార్యక్రమం ఇంకా కొన్ని గ్రామాలకు కావాలని చెప్పారు. దానికి సంబంధించిన విషయం అవసరమనుకొంటే ఫరదర్‌గా ఇన్వెస్టిగేట్ చేయించి ఏమాత్రం అవసరమున్నా ఆ విధంగా చేయడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధికారులతో సమావేశం పెట్టమని చెప్పండి అధ్యక్షా.

శ్రీ ఎస్.విజయరామరాజుః అధ్యక్షా, తప్పకుండా మీటింగ్ కాల్ ఫర్ చేస్తాను.

MR. SPEAKER : The meeting will be convened. Be satisfied now. Nagesh garu, everything would be sorted out there.

Question No. 23(6875) has been postponed at the request of the Member.

## చేనేత రిజర్వేషను చట్టం అమలు

ప్రశ్న నెం.24 (7053)

Sarvasri M.A.Gaffoor(Kurnool), Paturu Ramaiah (Nidumolu), Nomula Narsimhaiah, T. Veerabhadram (Khammam), J.Ranga Reddy (Miryalaguda), Sunnam Rajaiah (Bhadrachalam), K.Venkatanarsaiah (Madhira), K.Lakshmana Murthy (Nagur), M.Narsimha (Ibrahimpatnam) - Will the Minister for Labour and Employment, Handloom and Textiles be pleased to state:

a. Whether it is a fact that Handloom Reservation Act, of 1985 is not being strictly implemented due to collusion of the concerned officials with the powerloom owners;
b) Whether it is also a fact that cases have been booked against hundreds of handloom workers in Anantapur district for demanding strict implementation of the Act;
c) if so, whether the same will be withdrawn; and
d) the action taken and proposed to be taken to prevent large scale suicides of handloom workers in the State?

**MINISTER FOR HANDLOOMS AND TEXTILES (SRI G.VINOD) :**

(a) No sir.
(b) 12 cases have been booked since the leaders of Handloom Organization, Hindupur and Handloom owners and Workers attacked the powerloom owners and caused damages to the properties of power loom owners and also attacked

the Police personnel on duty in some cases. The police booked cases under different sections of law.

© The Superintendent of Police, Ananthapur is taking steps to withdraw the cases.

(d) Government has taken several steps to improve marketing, raw material supply and credit availability to handloom weavers so as to prevent suicides . The details of the answer are placed on the table of the House, Sir.

MR.SPEAKER : Yes. It is a very lengthy answer. Detailed reply has been tabled.

శ్రీ ఎం.ఏ.గఫూర్ః అధ్యక్షా, నా పాయింట్ అది కాదు. మనం రాష్ట్ర శాసనసభలో ఉన్నామో, ఎక్కడున్నామో అర్థం కావడంలేదు. ఆయన ఎప్పుడూ ఇంగ్లీష్‌లో చెబుతుంటారు. మేం తెలుగులో మాట్లాడతాము. మనకు అధికార భాషా సంఘం ఉంది సార్.

మిస్టర్ స్పీకర్ః గఫూర్ గారూ, మంత్రిగారి సమాధానం ఇంగ్లీషు, తెలుగుల్లో లిఖితపూర్వంగా ఉంది.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, మీరు చెప్పాలి కదా. మంత్రిగారు తెలుగు అలవాటు చేసుకోవాలి కదా. తెలుగులో చెబితే, నాకు, రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుంది. ఆయన ఇంగ్లీష్‌లో చెబితే ప్రభుత్వానికే నష్టం . మన రాష్ట్రంలో 1985లో చట్టం వచ్చింది. ఈ చట్టం ప్రకారం కొన్ని రకాల వస్త్రాలను మరమగ్గాలమీద తయారుచేయకూడదని ప్రభుత్వం నిషేధించింది. ఏ ఏ రకాల వస్త్రాలు మరమగ్గాలమీద తయారుచేయరాదో గుర్తించేందుకు ఒక కమిటీని 1986లో ఏర్పాటుచేశారు. 1996లో కేంద్ర ప్రభుత్వం పదకొండు రకాల వస్త్రాలను చేనేత రంగంలో మాత్రమే తయారుచేయాలని, మరమగ్గాలమీద తయారుచేయరాదని నిషేధించింది. అవి చీర, ధోవతి, తువ్వాలు, లుంగీ, బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీరియల్, బ్లాంకెట్, షాల్, చద్దర్ లాంటివి. వీటిని నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం 1996లో నోటిఫికేషన్ జారీచేయడం జరిగింది. ఇప్పుడు మనం 2007 సంవత్సరంలో ఉన్నాం . నేను చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. అధికారులు మరమగ్గాల యాజమాన్యాలతో కుమ్మక్కు కావడంవలన చేనేత కార్మికులకు అన్యాయం జరిగింది. చేనేత రంగంలో మాత్రమే తయారుచేయాల్సినవిగా కేంద్రం గుర్తించిన వస్త్రాలు మర మగ్గాలమీద తయారు అవుతున్నాయి. ఉదాహరణకు అనంతపురం జిల్లాలో దాదాపు మూడు లక్షల చేనేత మగ్గాలున్నాయి. 2400 మర మగ్గాలు చేనేత రంగంలో ఉత్పత్తిచేయవలసిన ఉత్పత్తులను మరమగ్గాలమీద తయారుచేయడంవలన యాభై వేల మంది ఉపాధి కోల్పోయారు. దీనితో జిల్లాలోని చేనేత కార్మికులు చేనేత రంగాన్ని కాపాడమని చాలా ఆందోళనచేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత పదకొండు రకాల వస్త్రాలు కాదు ఇరవైరెండు రకాల వస్త్రాలు మరమగ్గాలమీద నేయకూడదని నిషేధిస్తామని చెప్పారు. ప్రభుత్వం తరపున ఒక ప్రత్యేక ప్యాకేజీ చేనేత రంగానికి ఇస్తామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ః గఫూర్ గారూ, ఇది కొశ్చన్ అవర్. మీరు కొంచెం ఆవేదన, కొన్ని ప్రశ్నలు రెండు కలిపి అడుగుతున్నారు.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, లక్షలాది చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజ్ అన్నారు. కానీ చేనేత కార్మికుల మీద ఎంత దుర్మార్గం చేస్తున్నారంటే పోలీసులు మరమగ్గాల యజమానులతో కుమ్మక్కై అటెంప్ట్ మర్డర్ కేసులు, రేప్ కేసులు శాంతియుతంగా ఆందోళనచేస్తున్నవారి మీద కేసులు పెడుతున్నారు. ముందు ఆ కేసులు

తక్షణం విత్‌డ్రా చేయాలి. రెండవది చేనేత రంగానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నిషేధించిన వస్తువులను ఉత్పత్తి చేయకుండా అమలు చేయడంకోసం మీరేమి చర్యలు తీసుకున్నారు? అలా అమలుచేయడంకోసం ఎన్ని చోట్ల తనిఖీలు చేసారు. ఎంత వస్త్రాన్ని సీజ్ చేశారు. మరమగ్గాలమీద ఈ బట్టను తయారుచేస్తున్నవారిమీద ఎన్ని కేసులు పెట్టారు? ఇటువంటి కేసులలో స్పెసిఫిక్‌గా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. ఆ విషయంలో చట్టం చాలా స్పష్టంగా ఉంది. మన పొరుగునున్న తమిళనాడు రాష్ట్రంలో పెన్షన్‌గా 500 రూపాయలు చేనేత కార్మికులకు ఇస్తున్నారు. ఆరోగ్య బీమా ప్రభుత్వమే చేనేత కార్మికుల తరపున చెల్లిస్తున్నది. చేనేత కార్మికులు చనిపోతే డబ్బు కూడా చెల్లిస్తున్నారు. వారు వారి రాష్ట్ర బడ్జెట్‌లో రెండువందల కోట్ల రూపాయలు చేనేత రంగానికి కేటాయించి చేనేత వస్త్రాలు కొంటున్నారు. కానీ, మన రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు కానీ, మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? మంత్రిగారి వివరణలో 50 కోట్లు ఇస్తున్నామని చెబుతున్నారు. ఈ మొత్తం సరిపోదు ఎందుకంటే లక్షల సంఖ్యలో చేనేత కార్మికులున్నారు. వారిని ఆదుకోవడానికి తక్షణమే ఎంత మొత్తం పెంచుబోతున్నారు? వారు ఉత్పత్తిచేసిన బట్టను ఎలా కొంటారని అడుగుతున్నాను. ఆప్కోద్వారా కొనుగోలు తగ్గిపోయింది. ఆప్కో దగ్గర బట్టలు పేరుకపోయాయి కానీ కొనేవారు లేదు. చేనేత సహకార సంఘాలకు వడ్డీ పెరిగిపోతున్నది. ఆ వడ్డీని మాఫీ చేస్తారా? లేదా? చేనేత కార్మికుల సహకార సంఘాల్ని ఆదుకోవడానికి వడ్డీ మాఫీ చేయండి. 500 మగ్గాలున్న చోట్ల నూలు డిపోలు తెరవడంలాంటి సంక్షేమ చర్యలు తీసుకోండి. తమిళనాడులో ఇస్తున్నట్లుగా పెన్షన్ ఇవ్వండి.

MR.SPEAKER : He will reply now.

శ్రీ ఎం .ఏ.గఫూర్‌: అధ్యక్షా, సమాధానం తెలుగులో చెప్పమనండి.

శ్రీ ఎ.గోవింద నాయక్ (ఖానాపూర్): తెలుగులో మాట్లాడమనండి అధ్యక్షా .

SRI G.VINOD (Minister for Labour and Employment, Handlooms and Textiles): Sir, I would like to make humble request. It is a very lengthy answer. The point is గఫూర్‌గారు బడ్జెట్ అలకేషన్ గురించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుందని అడిగారు. చేనేత కార్మికులకు వచ్చిన కష్టాలగురించి చెప్పిన తరువాత వారికి సమాధానమేమంటే 2004-05లో 50 కోట్ల రూపాయలు, 2005-06లో 76 కోట్ల రూపాయలు, 2006-07 సంవత్సరంలో 99 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. చేనేత కార్మికులు కష్టాలలో ఉన్నారు కాబట్టి ఈ మొత్తం మంజూరు చేయడం జరిగింది. వారికి రిలీఫ్ ఇవ్వడానికి యాభై సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు దాదాపు మూడు కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడంకోసం 1.9.2005 నాడు మంజూరు చేయడం జరిగింది. ఇంతకు మునుపు పెన్షన్‌కు అర్హులు కావాలంటే అరవై ఐదు సంవత్సరాలు నిండి ఉండాలి. పెన్షన్ మొత్తాన్ని కూడా వంద రూపాయలనుంచి రెండువందల రూపాయలకు 1.4.2006 నుంచి పెంచడం జరిగింది. ఇలా పెంచడం తమిళనాడుతో కంపారిజన్ కాకుండా చేనేతకార్మికుల ప్రయోజనంకోసమే చేశాం . అంతేగాక వారికి ఇరవై ఐదు కేజీల బియ్యం కూడా ఇవ్వడం జరిగింది. రెడీమేడ్ మార్కెట్లకోసం ఇరవై లక్షల రూపాయల వ్యయంతో నేత బజార్ల నిర్మాణంకోసం 19 జిల్లాలో నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. మార్కెటింగ్‌కోసం ప్రత్యేకంగా ఆప్కోద్వారా ప్రణాళికలు తయారుచేస్తున్నాం . ఆప్కో 1973 నుంచి 1993 వరకు నష్టాలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆప్కో 150 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది.

ఉ.9.40

ఆప్కో సంస్థ చాలా పెద్ద ఎత్తున చేనేత కార్మికులకు రిలీఫ్ ఇచ్చింది. గౌ.సభ్యులు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో కేసులు బుక్ అయ్యాయని అన్నారు. Legally we are getting it examined. వాటి గురించి నేను ప్రత్యేకంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుతో మాట్లాడాము. Steps are being taken. 12 కేసులు బుక్ కాగా, అందులో అయిదారు కేసుల్ని విత్‌డ్రా చేయించడం జరిగింది. మరో అయిదారు కేసుల విషయమై, లా పొజిషన్ ఎగ్జామిన్ చేసి, ఎస్.పి.తో మాట్లాడి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సెంట్రల్ కమిటీ చేనేత కార్మికుల గురించి సరిగా వ్యవహరించలేదని గౌ.సభ్యులు చెప్పారు. వారు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీ ఫార్మ్ చేశారు. దీనికి ఛైర్మన్‌గా టెక్స్‌టైల్స్ సెక్రటరీ, ఆర్. పూర్ణ లింగంతోబాటు 30 మంది మెంబర్స్ ఉన్నారు. చేనేత కార్మికులకు ఇస్తున్న సపోర్టింగ్ ఫ్యాక్టర్‌ను చూసి ఈ కమిటీ అప్రిషియేట్ చేసింది. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ చేసినట్లుగా చేయలేదని అప్రిషియేట్ చేశారు. నేను దాన్ని చదివి వినిపిస్తాను. The Advisory Committee, constituted U/s.4 of the Handloom Reservations of Articles and Protection Act, 1985, held on 17-11-2005, New Delhi under the Chairmanship of the Secretary, Textiles, has appreciated the efforts of the Government of Andhra Pradesh on the action taken for the strict implementation of Handlooms and suggested that all States may follow it. This is the paragraph, which has been given by the Committee constituted by N.H.D.C. ఇప్పుడు దాదాపుగా 150 కోట్ల రూ.ల స్టాక్‌ను ఆప్కో సంస్థ లిక్విడేట్ చేసింది. అదే విధంగా ఈసారి ఆప్కో సంస్థ రూ. 100 కోట్ల విలువ చేసే టవల్స్, ధోవతులు వంటి స్టాక్‌ను లిఫ్ట్ చేయబోతున్నది. మార్కెటింగ్ కొరకు ప్రత్యేకంగా ఒక వింగ్ ఏర్పాటు చేయడమయింది. ఆప్కో తరపున బయట దేశాలకు కూడా ఎక్స్‌పోర్టు చేస్తున్నాము. హ్యాండ్‌లూమ్ వీవర్స్ కష్టసుఖాల్ని మొన్న నేను సిరిసిల్లలో కూడా చూశాను. వారు ఎక్స్‌గ్రేషియా అడుగుతున్నారు. వారిని ఆదుకోవడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలో ప్రాక్టికల్‌గా తీసుకుంటున్నాము. అనంతపురం జిల్లాలో చేనేత కార్మికులకు సంబంధించి కొన్ని కష్టసుఖాలు ఉండవచ్చు. వాటిని దూరం చేయడానికి తప్పకుండా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. We want to clear all your doubts in this respect.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : నేను కేసుల గురించి అడిగాను. అది చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే తొమ్మిదన్నర అయింది. దయచేసి కూర్చోండి. We have already taken a decision. It is being very clear. Kindly cooperate. చెప్పండి గఫూర్‌గారు చాలా స్పెసిఫిక్‌గా.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, లక్షలాది మంది చేనేత కార్మికులకు సంబంధించినది. సెంట్రల్ గవర్నమెంట్ కమిటీ మెచ్చుకున్నదని చెపుతూ మెటీరియల్ చూపించారు. అంత కంటే ఎక్కువ మెటీరియల్ నా దగ్గర ఉంది. అయితే మీరు సమయం లేదంటున్నారు కాబట్టి చదవడం లేదు. నా రిక్వెస్టు ఏమిటంటే, ఫ్లోర్‌లీడర్స్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేయమనండి. సెంట్రల్ గవర్నమెంట్ మిమ్మల్ని అప్రిషియేట్ చేసింది అని చెపుతున్నారు. వారు కాదు, చేనేత కార్మికులు మిమ్మల్ని అప్రిషియేట్ చేయాలి. చేనేత కార్మికులు శపిస్తున్నారు. కాబట్టి ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ పెట్టండి.

శ్రీ జి. వినోద్ : గౌరవ సభ్యులు చెప్పినట్లు, కమిటీ ఫార్మ్ చేసి, we will discuss with the Committee Members in our Chamber.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేయమని అంటున్నాము.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమని చెపుతున్నారు.

శ్రీ జి. వినోద్ : తప్పకుండా ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను.

MR. SPEAKER : Question No.25 (7141) has been postponed.

Md.Ali Shabbir garu on behalf of the House, I wish you a very Happy Birthday and may God give you all the strength.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : సార్, ఒక చిన్న సజేషన్. నిన్ననే మా పార్టీకి చెందిన సభ్యురాలు సుజాత బర్త్ డే జరుపుకున్నారు. వారికి చెప్పలేదు. కొంత మందికి చెప్పి, కొంత మందికి చెప్పకపోతే బాగుండదు.

మిస్టర్ స్పీకర్ : కొన్ని కొన్ని సందర్భాల్లో హౌజ్ పేండమోనియంలో ఉన్నప్పుడు, we will not be able to express. Smt. Sujatha garu on behalf of the House a belated happy birthday.

(సభలో హర్షధ్వానాలు )

## పేద ముస్లిం అల్ప సంఖ్యాకుల అభ్యున్నతి

ప్రశ్న నెం.26 (6755)

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) – గౌ. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ఆర్థిక, విద్యాపరమయిన విషయాల్లో పేద ముస్లీం అల్ప సంఖ్యాక వర్గాల ఉన్నతిని ప్రభుత్వం ఉపేక్షిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్):**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : స్పీకర్ సార్, నేను అహోరాత్రులు కష్టపడి సుమారు 20 పదాలతో నేను ప్రశ్న తయారుచేసి వేస్తే, కేవలం అయిదు పదాలతో సమాధానాన్ని సరిపెట్టుకుంటే ఎట్లా?

స్పీకర్ సార్, దేశ స్వాతంత్ర్య సముపార్జనలో హిందువుల పాత్ర ఎంత ఉందో, మైనార్టీ వర్గానికి చెందిన ముస్లింల పాత్ర కూడా అంతే సమానంగా ఉందనే విషయాన్ని మరొక్కసారి మనమందరం గుర్తు

చేసుకోవాలి. కాని వారి యొక్క ఆర్థికాభివృద్ధి, విద్యా విషయంలో అనుకున్నంత అభివృద్ధి సాధించలేకపోయారనే విషయాన్ని మనం మననం చేసుకోవాలి. ముఖ్యంగా విద్య విషయంలో అయిదు శాతం రిజర్వేషన్ కల్పించేందుకు గౌ.ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకున్నప్పటికీ, అవి ఆచరణకు నోచుకోలేదు. కాబట్టి ఆ రిజర్వేషన్‌ను మరో మార్గం ద్వారా అయినా ఆచరణలోకి తీసుకుని వచ్చే విధంగా మంత్రిగారు ఆలోచన చేయాలి. మరీ ముఖ్యంగా స్పీకర్‌సార్, స్కాలర్‌షిప్పుల విషయంలో గత ప్రభుత్వం కేవలం రూ.4 కోట్లే కేటయించగా, ఇప్పటి ముఖ్యమంత్రిగారు దానిని రూ.33 కోట్ల వరకు పెంచడం హర్షణీయం అయినప్పటికీ, జనాభా ప్రాతిపదికగా ఎంత అయితే రావాలో అంత రావడం లేదు. కాబట్టి ముస్లిం జనాభాకనుగుణంగా స్కాలర్‌షిప్పుల మొత్తాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను.

ఇటీవలనే జస్టిస్ సచార్ కమిటీ తన నివేదికలో గట్టిగా ఏమి చెప్పింది అంటే, భారతదేశంలో దళితుల కన్నా చాలా పేదరికంలో ముస్లిం మైనార్టీలు ఉన్నారని. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో వీరి పురోభివృద్ధి లేదు అని చెప్పడం జరిగింది. చాలా వరకు వీరు మురికివాడల్లో జీవనం సాగడం, వారికి అందవలసిన కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం , మరీ ముఖ్యంగా పౌర సౌకర్యాలు ఏ మాత్రం అందుబాటులో లేవని చెప్పడం జరిగింది. కాబట్టి ఈ విషయాల్ని దృష్టిలో పెట్టుకుని వారి గురించి ఒక స్పెషల్ ప్యాకేజ్ ఏదైనా ప్రకటించే అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

చివరగా, ముస్లిం ప్రజలకు ఋణాల పంపిణీ విషయంలో కూడా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. లక్ష రూ.ల ఋణానికి బ్యాంక్ కన్సెంట్ అడుగుతున్నారు. పేద వారు బ్యాంక్ కన్సెంట్ తీసుకుని రావడం చాలా కష్టం. లక్ష రూపాయల ఉన్న దానిని రూ50 వేలకు చేసి, బ్యాంక్ కన్సెంట్ లేకుండా, పర్సనల్ ష్యూరిటీతో డైరక్టుగా లోన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పేద ముస్లిం ప్రజలు ఈ ప్రభుత్వం మీద తమ జీవన విధానం గురించి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అవి వమ్ము కాకుండా వచ్చే బడ్జెట్‌లో ఇంకా ఎక్కువ నిధులు కేటాయించే విషయాన్ని మంత్రిగారు ఆలోచించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఉర్దూ మీడియంకు చెందిన జూనియర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ల కొరత చాలా తీవ్రంగా ఉంది. అదే హౌజింగ్ విషయానికి వస్తే, ఒక్కొక్క ముస్లిం కుటుంబంలో అయిదారు కుటుంబాలు ఉంటాయి....

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : గౌ.సభ్యులు ప్రశ్న వేస్తూ, ఆర్థిక, విద్యాపరమైన విషయాల్లో పేద ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాల ఉన్నతిని ప్రభుత్వం ఉపేక్షిస్తున్న విషయం వాస్తవమేనా అని అడిగితే, కాదండీ అని చెప్పాను. అదే విధంగా, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అని అడిగితే, does not arise అని చెప్పాను.

ఉ.9.50

వారి అడిగిన దానికే సమాధానం చెప్పాను. కాకపోతే వారు వేసిన సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబు చెప్పదలచుకున్నాను.

ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ముస్లిం మైనార్టీల ఆర్థిక మరియు విద్యాభివృద్ధికి అనేక పథకాలు చేపట్టడం జరిగింది. 2005-06 మరియు 2006-07 సంవత్సరాలలో పేద మైనార్టీ విద్యార్థులకు

స్కాలర్‌షిప్పుల నిమిత్తం సుమారు రూ. 43 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందులో 2005-06కు గాను రూ. 10 కోట్లు కాగా, అప్పటి అవసరం దృష్ట్యా, అదనంగా మరో రెండు కోట్ల రూ.లు పెరసి మొత్తం రూ. 12 కోట్లు విడుదల చేయడం జరిగింది. 2006-07 లో మరింత పెంపుతో రూ. 33. 65 కోట్లు రాష్ట్రంలోని పేద మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనం నిమిత్తం ఈ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అంతేకాక, ప్రతిభ కల్గిన మైనార్టీ విద్యార్థులకు 2005-06లో సుమారు 25 లక్షల రూ.ల మేరకు ఆర్థిక పురస్కారం అందచేయడం జరిగింది. మా ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి ఈ కింది పథకాలను రాష్ట్ర మైనార్టీల ఆర్థిక సహాయం సంస్థ ద్వారా విజయవంతంగా అమలు చేయడం జరుగుతోంది. రాష్ట్రంలోని వితంతువులు, విడాకులు పొంది, అంగ వైకల్యం కల్గిన మరియు దిక్కులేని పేద ముస్లిం మహిళల ఆర్థికాభివృద్ధికి ఈ పథకం వెసులుబాటు కల్గిస్తుంది. దీని కింద 2005-06 నాటికి సుమారు రూ. 13.47 కోట్లతో 39,682 మందికి లబ్ది చేకూర్చడం జరిగింది. Economic Assistance (Bankable Scheme) పథకం కింద మార్జిన్ మనీ ఇచ్చి, బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం కల్పించి, ముస్లిం మైనార్టీలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే నిమిత్తం ఇప్పటి వరకు సుమారు రూ. 220 కోట్లు ఋణంగా ఇవ్వడం జరిగింది. ఇందులో సుమారు రూ. 70 కోట్లు ప్రభుత్వం మార్జిన్ మనీగా ఇవ్వగా,మిగిలిన రూ. 150 కోట్లు బ్యాంకుల రుణం.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా రుణాల పథకం కింద పేద మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం కోసం, జాతీయ మైనార్టీల అభివృద్ధి మరియు ఆర్థిక సంస్థ తోడ్పాటుతో ఈ పథకం కింద రుణ సదుపాయం కల్పించడం జరుగుతోంది. 2005-06 నాటికి 1030 మంది విద్యార్థులకు సుమారు రూ. 3.12 కోట్లు విద్యా రుణంగా మంజూరు చేయడం జరిగింది. 2006-07 సం.లో రూ. 5 కోట్లు ఇందు నిమిత్తం కేటాయించడం జరిగింది.

డ్వామా (పట్టణ మైనార్టీ మహిళల అభివృద్ధి పథకం) కింద 2005-06 నాటికి 3821 ముస్లిం మైనార్టీ మహిళా స్వయం సహాయక బృందాలకు సుమారు రూ. 4.66 కోట్ల ఆర్థిక సహాయం (రివ్వాల్వింగ్ ఫండ్) అందచేయడం జరిగింది.

అంతేకాక, 28,615 మంది పేద ముస్లిం మహిళలకు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే నిమిత్తం సుమారు రూ. 9.22 కోట్లు సూక్ష్మ రుణ సదుపాయం కల్పించడం జరిగింది.

అదే విధంగా 2005-06 వరకూ 6,713 మంది నిరుద్యోగ మైనార్టీ యువతకు రూ. 2 కోట్ల 17 లక్షలతో, పారా మెడికల్, డ్రైవింగ్ మరియు ఇతర రంగాలలో ఉపాధి శిక్షణ ఇవ్వడం జరిగింది.

పేద మైనార్టీల కొరకు ఇప్పటి వరకు రూ. 1.20 కోట్లతో వైద్య 166 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. 2006-07 లో అంటే 31-1-07 వరకు 50,306 మైనార్టీలకు రూ. 12.65 లక్షల మేరకు వివిధ పథకాల కింద ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

పైన తెల్పిన సంక్షేమ పథకాలు మరియు కార్యక్రమాల దృష్ట్యా ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృతనిశ్చయంతో పాటుపడుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఏ

ప్రభుత్వం చేయని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. అయితే ముస్లింలు వెనుకబడటానికి ముఖ్య కారణం విద్యాపరంగా వెనుకబడటమే. ఆ విషయాన్ని గౌ.ముఖ్యమంత్రిగారు గ్రహించి, స్కాలర్‌షిప్పుల మొత్తాన్ని పెంపుదల చేశారు. రూ.4 కోట్లు ఉన్న దానిని ఈనాడు రూ. 33.65 కోట్లకు బడ్జెట్ పెంచడం జరిగింది. అంతేకాకుండా, వచ్చే సంవత్సరం నుండి ఫీ రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించడానికి వారు హామి ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపు గురించి గౌ.సభ్యులు చెప్పారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఇప్పటికే చెప్పారు. సంక్షేమ శాఖలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేస్తామని. కాబట్టి ఆ విధంగా బడ్జెట్ కేటాయింపు పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

MR. SPEAKER: Q. No.27( 7269) is postponed at the request of the Member.

## చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రశ్న నెం. 28 (6979)

సర్వశ్రీ/శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం), ఎ.ఉమా మాధవ రెడ్డి, ఎల్.లలిత కుమారి(పలమనేరు), పి. సుజాత (ఆచంట), ఎ.శ్రీదేవి (ఆసిఫాబాద్), పి. సునీత (పెనుగొండ) - గౌ.వ్యవసాయం, ఆహార,పౌరసరఫరాల, లీగల్ మెట్రాలజీ, వినియోగదార్ల వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో అదనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల సంఖ్య ఎంత?

(ఆ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలల్లో చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసిన నిత్యావసర సరుకుల సంవత్సరం వారి కోటా ఎంత?

(ఇ) రేషన్ కార్డులపై ఇస్తున్నట్టి రేషన్ కోటాను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఈ) ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సరుకులతోపాటు అదనంగా ఇంకొన్ని నిత్యావసర సరుకుల్ని చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉందా? అయితే ఆ వివరాలేమిటి?

**ఆహార,పౌరసరఫరాల, శాఖ మంత్రి తరపున రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

(అ) రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో అదనంగా 39,08,396 బిపిఎల్(తెల్ల)కార్డులను జారీ చేయడమయింది.

(ఆ) గత మూడు సంవత్సరాలలో చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసిన నిత్యావసర సరుకుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

( లక్షల మెట్రిక్ టన్నులలో)

| | **2003-04** | **2004-05** | **2005-06** | **2006-07** (2006, డిసెంబరు వరకు) |
|---|---|---|---|---|
| బిపిఎల్ బియ్యం | 19.40 | 22.55 | 23.10 | 18.61 |
| ఎపిపై బియ్యం | 3.18 | 4.47 | 5.76 | 4.60 |
| అన్నపూర్ణ బియ్యం | 0.10 | 0.10 | 0.10 | 0.06 |

| | | | | |
|---|---|---|---|---|
| గోధుమ | 0.13 | 0.32 | 0.48 | 0.37 |
| లెవీ చక్కెర | 0.25 | 1.11 | 1.02 | 0.87 |
| పిడిఎస్ కిరోసిన్ ఆయిల్ (కిలో లీటర్లలో) | 6.68 | 6.73 | 6.64 | 4.98 |

(ఇ) లేదండీ

(ఈ) లేదండీ, అయితే ఇప్పటికే అన్ని జిల్లాల్లో అయోడైజ్డ్ ఉప్పు, తెలంగాణ జిల్లాలు, కర్నూలు (ఆదిలాబాద్ మినహా)లలో స్వచ్ఛమైన గోధుమ పిండిని చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయడమవుతున్నది.

ఉ. 10.00

శ్రీమతి పి. అరుణః ఈ ప్రశ్న చాలా అవసరమైనది. ఎందుకంటే, పేద ప్రజలకు బియ్యం ఇచ్చి ఆదుకోవాలని స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు ఆ రోజు రేషన్ కార్డులను పెట్టడం జరిగింది. దానికి అనుగుణంగా ఈ రోజు మంత్రిగారు 39 లక్షల పైచిలుకు తెల్లకార్డులు ఇచ్చామని చెప్పడం జరిగింది. కానీ ఈ రోజు రేషన్‌కార్డులకు సరిపోయే బియ్యం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా ఇవ్వడం లేదు. 25 కేజీల బియ్యం ఒక్క కార్డ్‌కి అంటే, 20 కేజీలు మాత్రమే ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 5 లీటర్ల కిరోసిన్ ఇవ్వాలంటే, రెండున్నర లీటర్లు ఇస్తున్నారు. రు.9.50 కి లీటర్ అమ్మాలని రేషన్ డీలర్స్‌కి చెబితే వారు రు.20, రు.25కి అవసరాన్ని బట్టి పెంచే పరిస్థితి ఉంది. పంచదార విషయం చూస్తే, పింక్‌కార్డ్, వైట్ కార్డ్‌లకు ఇస్తామని చెప్పారు. రేషన్‌కార్డ్స్ పెంచారు కానీ, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం రేషన్ కార్డ్‌లకు సరిపోయే బియ్యం ఇచ్చే పరిస్థితి లేదు. స్వచ్ఛమైన ఉప్పు ఇస్తామని చెప్పారు. గోధుమ పిండి ఇస్తామని జవాబులో చెప్పారు. గోధుమ పిండి, ఏ రేషన్ షాప్‌లో ఇస్తున్నారు? ఈరోజు నిత్యావసర ధరలు చూస్తే, దాని ధర రు.1 ఉంటే, మార్కెట్‌లో రు.15, రు.20 వరకూ పెరిగే పరిస్థితి ఉంది. సగటున రు.200 లకు పెరిగే పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. అసెంబ్లీ జరుగుతూ ఉంటే, మేము ప్రశ్నలు అడుగుతూ ఉంటే ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నాము, పట్టుకుంటున్నామని చెబుతున్నారు.ఇది ప్రభుత్వం తాలూకు వైఫల్యమని చెబుతున్నాను.

( అంతరాయం )

ఈనాడు ఐ.ఏ.వై.,అన్నపూర్ణ పథకాలు, ఐఏవై కార్యక్రమాలు ఉన్నాయో, వాటి మీద ముందుగా బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను. గోధుమలు రేషన్‌కార్డ్‌లో ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకూ గోధుమలు ఏ రేషన్ షాప్ డీలర్స్ ఇవ్వలేదు. అంతేకాకుండా, ఈ రోజు ఏమయితే నిత్యావసర సరుకులు ఉన్నాయో అవి దొరకడం లేదు. కిరోసిన్ దొరకడం లేదు. గ్యాస్ సిలిండర్ 20 రోజుల ముందు బుక్ చేయాలి. రేషన్ కార్డ్‌ల మీద ఇస్తామని చెబుతున్నారు. ఆ రోజు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వ హయాంలో 23 లక్షల గ్యాస్ కనెక్షన్స్ కార్డ్ మీద ఇస్తూ, దీపం కనెక్షన్ రు.900 సబ్సిడీ ఇచ్చాము. గ్యాస్ ఈ రోజు కనీసం 20 రోజుల వరకూ బుక్ చేసినా ఇవ్వని పరిస్థితి ఉంది. వ్యవస్థ అంతా అస్తవ్యస్థంగా ఉంది. బియ్యం, పంచదార, కిరోసిన్, గోధుమపిండి ఎక్కడా దొరకని పరిస్థితి ఉంది. వారు ఇచ్చామని అంటున్నారు. ఎప్పుడు ఇచ్చారు? ఎలక్షన్స్ ముందు లోకల్ బాడీస్ ఉన్నాయని ఆదరాబాదరాగా కార్డులు ఇచ్చారు. బియ్యం ఎందుకు ఇవ్వలేదు. అంతేకాకుండా నిత్యావసర వస్తువులన్నీ రేషన్ షాప్స్‌ద్వారా ఇస్తున్నారు. జి.సి.సి., ఉంది. రేషన్ షాప్స్ ద్వారా పంపిణీ చేస్తామని చెప్పారు. ఉల్లిపాయలు

రు.16, చింతపండు రు.50 కిలో ఈ రోజు ఉంది. పంజాబ్ బియ్యం రేషన్ డిపోలో ఇస్తామన్నారు. వాటిని కంట్రోల్ ఇస్తున్నారు. వాటిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఇప్పటివరకూ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లులేదు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ఇప్పటివరకూ పట్టించుకోలేదు. నేను ఇవన్నీ ప్రజల కోసం అడుగుతున్నాను. మహిళల కోసం అడుగుతున్నాను. సామాన్య ప్రజల కోసం అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః నేను మీ కోసం సమాధానం ఇప్పిస్తున్నాను.

శ్రీమతి పి. అరుణః పట్టణ ప్రాంతాలలో కిరోసిన్ 10 లీటర్లు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకూ 10 లీటర్లు ఇచ్చే పరిస్థితిలో లేరు. లీటర్ రు.30కి బ్లాక్ మార్కెట్‌లో కిరోసిన్ అమ్మే పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి బియ్యం, నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు ఎప్పటిలోగా కంట్రోల్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న రేషన్ షాప్స్‌లో స్టాక్స్‌కి సంబంధించింది. ఫర్దర్ డీవియేషన్ అవసరం లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః గౌరవ సభ్యురాలు అరుణగారు ఎన్.టి.రామారావుగారి హయాంలో కార్డ్స్ పంపిణీ పేద ప్రజల ముందుకు తెచ్చారని అన్నారు. రాష్ట్రంలో చాలా కాలంగా ఈ చౌకధర దుకాణాలు ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమాలు నడుస్తున్నాయి. నేను వారికి ఒక విషయం చెప్పాలి. 39,8496 లక్షల కొత్త కార్డ్స్‌ని సర్వే జరిపించి ఇప్పించడం జరిగింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉంటే అదనంగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమగ్రంగా సర్వే జరిపించి ఇచ్చింది. దీని వెనక ఒక అంశాన్ని సభ్యులు గమనించాలి. ఒక ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే ప్రజలకు విధానం ప్రకారంగా, ఏ క్యాటగిరికి, ఆ క్యాటగిరి కార్డ్ ఇవ్వాలి. గత 10 సంవత్సరాల క్రి తం కార్డ్ రావడం గగనకుసుమం అయింది.పాపం ఇవ్వాలని ఇవ్వలేకపోయారో, ఇవ్వకూడదని వారు అనుకుంటారని నేను అనుకోను. అన్ని కుటుంబాలకు అందించడం అనే కార్యక్రమం చేయలేకపోయారు. పేదలకు సంబంధించిన కార్యక్రమం కాబట్టి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఏ ప్రాంతాలకు వెళ్లి అడిగినా తెలుస్తుంది. కొండాకోనలు, తాండాలలో, మురికివాడలలో చూస్తే, కార్డ్ లేని కుటుంబం ఉందా అంటే లేదని చెప్పే సమాధానం ఉందా? ఇది ఒక సమర్ధవంతమైన ప్రోగ్రామ్. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అత్యంత ప్రాధమిక అవసరాలైన కనీస అవసరాలు చౌకధరల దుకాణాలలో ఈ రాష్ట్రంలో ఉంటే కూడా కార్డులు ఇవ్వలేకపోయారు. 10 సంవత్సరాలు వారు అధికారంలో ఉన్నా కార్డ్స్ ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మేము ఇచ్చాము. వారికి ఆ అవగాహన కూడా లేదు. మమ్ములను అభినందించడానికిపోయి ఇలా చేస్తున్నారు. ఎక్కడైనా చౌక ధర దుకాణంలో డీలర్ తప్పు చేస్తే శిక్షించే కార్యక్రమం చేద్దాము. అలా చేస్తే, అటువంటి వారుంటే, వారి దృష్టికి వస్తే, వారిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లండి. ప్రజా సంఘాలు శిక్షించే కార్యక్రమం చేద్దాము. ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఆ సరుకులు విడుదల చేయడానికి అన్ని కార్డులకు అవసరమైన సరుకులు స్పష్టంగా విడుదల చేయడం జరుగుతుంది. వైట్ కార్డుల కోసం 2,37,600 మెట్రిక్ టన్నుల గింజలను ప్రతి నెలా రిలీజు చేస్తుంది. పింక్ కార్డుల కోసం 26,160 మెట్రిక్ టన్నులు రిలీజు చేస్తాము. ఎవైై కోసం 51,523 మె.ట రిలీజు చేస్తాము. బియ్యం అన్నపూర్ణ బెనిఫిషర్స్‌కి 932 మెట్రిక్ టన్నులు, వీవర్స్ కోసం 100 మెట్రిక్ టన్నులు, లెవీ చక్కెర 17,715 మెట్రిక్ టన్నులు, గోధుమలు 6,754 మెట్రిక్ టన్నులు, కిరోసిన్ 55,368 కిలో లీటర్స్ రిలీజు చేస్తాము. ఇంత చేసేటప్పుడు, ఎక్కడయినా దుర్వినియోగం అవుతుంటే, మనందరం దీనిపట్ల శ్రద్ధ వహించాలి. రాష్ట్ర స్థాయిలో మానిటొరింగ్ వ్యవస్థ ఉంది. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో శాసనసభ్యులు

అందరూ ఉన్నారు. ఎక్కడయినా పొరపాట్లు దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లమనండి, వారిని సస్పెండ్ చేద్దాము, కొత్తవారిని తీసుకుందాము. సదరు డీలర్స్‌ని మేము నియమించలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నుండి ఉన్నవారే. వారెవైనా పొరపాటు చేస్తే అది వారు మనకు ఇచ్చిన ట్రైనింగ్

ఉ.10.10

పది సంవత్సరాలు ఇచ్చిన ట్రైనింగ్‌కి వాళ్లు అలవాటు పడ్డారు. దయచేసి, ఇక్కడ నుండి కంట్రోల్ చేసే ప్రయత్నం చేద్దాము.

మిస్టర్ స్పీకర్ : అడిషనల్‌గా సరుకులు ఏవైనా సప్లయి చేస్తున్నారా అని అడుగుతున్నారు. Any other additional essential commodities through fair price shops?

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ప్రభుత్వం ఒక విధానాన్ని ప్రకటించింది. ఒక కుటుంబానికి 5 గురు సభ్యులకు ప్రతి సభ్యునికి 4 కేజీల చొప్పున 20 కేజీలు మాగ్జిమం ఇచ్చే విధానం ఉంది. ఇప్పుడు అమలులో ఉండేవి తప్ప అదనంగా ఇచ్చే పరిస్థితి లేదు. ఏదైనా ఉంటే ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటిస్తుంది.

శ్రీమతి పి. అరుణ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇన్‌ఛార్జి నాలుగు రోజులకు తీసుకున్నారనుకుంటా. ఎలక్షన్సు కోసం ఇచ్చినట్లున్నారు. చంద్రబాబు నాయుడు గారు రేషన్ కార్డ్సు ఇవ్వలేదు, మేము 39 లక్షలు ఇచ్చామని మంత్రి గారు చెబుతున్నారు. గౌరవ మంత్రి గారు ఒకసారి రికార్డుల్ని పరిశీలిస్తే మంచిదని తెలియజేస్తున్నాను. మేము అధికారంలో ఉన్నపుడు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 10 లక్షల కార్డులు ఇచ్చాము. 10 లక్షల కార్డులకూ బియ్యం, పంచదార, కిరోసిన్, గోధుమలు కూడా ఇచ్చాము. సంక్రాంతి, విజయదశమి, దీపావళి వంటి పండగలు వస్తే పండగ ఎడ్వాన్సుగా పామాయిల్ కూడా ఇచ్చే పరిస్థితి అప్పుడుంది. ఈ మినిస్టర్లు, ఈ ప్రభుత్వమూ వచ్చేక ఎక్కడిచ్చారని అడుగుతున్నాను. ఎలక్షన్సు కోసం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : అరుణ గారూ, ఒక్క నిముషం వినండి. టైము 10-10 కావస్తోంది. 10 గంటలకు క్వశ్చనవరు క్లోజ్ కావాలి. సింగిల్ సంప్లిమెంటరీలో ఉన్నారు. రెండవసారి మాట్లాడే అవకాశం మీకు వచ్చింది. స్పెసిఫిక్‌గా అడగండి. Very specific. Now we will close it.

శ్రీమతి పి. అరుణ : సార్, మీ ద్వారా మినిస్టరు గారిని అడుగుతున్నాను. 39 లక్షల కార్డులిచ్చామంటున్నారు. బియ్యం ఎన్ని మెట్రిక్ టన్నులు పెంచారని అడుగుతున్నాను. మీరిచ్చే బియ్యం కూడా పంజాబ్ బియ్యం ఇస్తున్నారే గాని రాష్ట్రంలో ప్రజలు తినే బియ్యం ఇవ్వడం లేదు. కిరోసిన్ అయితే పక్క రాష్ట్రం తమిళనాడు ఆర్డరు తెచ్చుకుంది. ఈ ప్రభుత్వ అసమర్థ పరిపాలనకు ఇది నిదర్శనం. కిరోసిన్ తెచ్చుకోలేరు గానీ ఢిల్లీ నుంచి గల్లీ దాకా మేమే అని చెబుతారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. బి.పి.ఎల్. కార్డు హోల్డర్సు ఒక్కొక్క వ్యక్తికి 4 కేజిల చొప్పున 20 కేజిలు ఒక కుటుంబానికి అందజేసే విధానం రాష్ట్రంలో ఉంది. నేడు ఎ.ఎ.వై. కింద 35 కేజీలు ఒక కుటుంబానికి ఈ రాష్ట్రంలో ఇచ్చే విధానం నడుస్తోంది.

( తెలుగుదేశం పక్షం నుండి అంతరాయం)

25 కేజీలు ఫ్రీ ఆఫ్ కాస్ట్ కింద వీవర్స్ ఇచ్చే విధానం రాష్ట్రంలో నడుస్తోంది. లెవీ షుగర్ ఒక కిలో బి.పి.ఎల్. ఫ్యామిలీ కార్డు వారికి ఇచ్చే విధానం నడుస్తోంది. గోధుమ 35 కేజీలు అన్ని కార్డుల మీద ఇచ్చే అవకాశం ఉంది.

ఇప్పుడే చెప్పాను, ప్రతి నెలా విడుదల చేసిన క్వాంటిటీ కమోడిటీవైజ్ గా. ప్రతి కార్డు మీద ఇచ్చే గింజల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. దానిలో లోపం లేకుండా ఇస్తోంది.

ఇకపోతే, మీరు కార్డులు ఇచ్చామంటున్నారు. ఇచ్చారు. 10 సంవత్సరాలు ఉండి అన్ని కుటుంబాలకు కార్డు లిచ్చారా? ఒకవేళ ఇచ్చినా ఆ ఇంటి మీద ఏ జెండా ఉందో చూశారు. పేదవాడి వొంటి మీద పసుపు చొక్కా ఉందా లేదా చూశారు. మీరు సక్రమంగా అందరికీ ఇచ్చి వుంటే మేము 39 లక్షల కార్డులు ఇచ్చే అవకాశమే ఈ ప్రభుత్వానికి రాదు. ఇది మీ వైఫల్యం. మీరు 10 సంవత్సరాలు చేయలేనిది, మా ప్రభుత్వం సమర్థవంతంగా చేసింది. దానిని రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. అందుకే స్థానిక సంస్థలలో పెద్ద ఎత్తున కాంగ్రెసు పార్టీని సమర్థించారు. ఇది కూడా మీరు గమనించకపోతే ఎట్లా? ఎక్కడైనా ఏ ఒక్క పర్టిక్యులర్ గ్రామంలో అయినా ఒక దుకాణంలో అవకతవకలు జరిగితే సంబంధిత మండల్ రెవెన్యూ అధికారి చర్య తీసుకుంటారు. జిల్లా అధికారులు తప్పులు చేస్తే జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు, ఈ వ్యవహారం చూస్తున్న అధికారులు ప్రభుత్వం వైపు నుంచి చర్య తీసుకుంటారని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు తమ స్థానాల నుంచి ముందుకు వచ్చారు)

MR.SPEAKER: Now that is over. Question Hour is over. I am going on to Zero Hour. Please get back to your seats. రోజూ 10 గంటలకు క్లోజ్ చేస్తామని అన్నాము. It is now 10.15. Please go back to your seats. No more on this. Question Hour is over. The rest of the questions are deemed to have been answered. If you want to register your protest, you register it. Devender Goud Garu, please register your protest.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఈ ప్రభుత్వం వచ్చేక ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారు. సంబంధిత మంత్రి గారు సభలో లేనే లేరు. ఆయనకు అడిషనల్ పోర్టుఫోలియో అన్నారు. ఎన్నికల కోసం. ఆయనకు రెండవ పోర్టుఫోలియో ఇచ్చారు.

( అంతరాయం)

ఒకటి అర్థం చేసుకోవాలి. ఒకవైపు ప్రజా పంపిణీ వ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది. ఈ రోజు ఏ రేషన్ దుకాణానికి పోయినా కిరోసిన్ ఇవ్వడం లేదు. కిరోసిన్ ఎక్కడిస్తున్నారో ఆలోచించి చెప్పండి.

మునిసిపాలిటీలలో, గ్రామాలలో ఇవ్వడం లేదు. హైదరాబాదులో 18 లీటర్ల నుంచి 10 కి చేశారు. గ్రామాలలో 5 నుంచి 3 కి చేశారు. 3 లీటర్సు అయినా సక్రమంగా రాదు. ఎక్కడో అమ్ముకుంటున్నారని అంటే అడిగిన పాపాన పోవడం లేదు. ఏమైనా అడిగితే, రాష్ట్రానికి కోటా తగ్గిందని చెబుతారు. నిన్న కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు, తమిళనాడు వారు కొట్లాడి కోటా ఎక్కువ తెచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం వాళ్లే కేంద్రంలో అధికారంలో ఉన్నా తెచ్చుకోవడం చేతకాక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఈ రోజు పంజాబ్ బియ్యం ముక్కిపోయినవి ఇస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డులు 39 లక్షలు ఇచ్చామంటున్నారు. కోటా ఎంత పెంచారు? గతంలో ఇచ్చినవి నా వద్ద ఫిగర్సు ఉన్నాయి. 2005లో ఇప్పటికే ఇచ్చిన దానిలో 24 వేలు కోటా మాత్రమే పెంచారు. 24 వేల మెట్రిక్ టన్నులు పెంచి, ఏ విధంగా 39 లక్షల కార్డులకు ఇస్తారు? ఇదే నిదర్శనం. కోటా ఎంత పెంచారో అది చెప్పండి. ఎక్కడా చక్కెర ఇవ్వడం లేదు. బియ్యం ఎక్కడో అమ్ముకుంటున్నారు. గ్యాస్ కొరకు పోతే కార్డు తీసుకురమ్మంటున్నారు. ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చేక ప్రజా పంపిణీ వ్యవస్థని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఈ నాడు బ్లాక్ మార్కెట్ చేస్తూ వుంటే, పంజాబ్ బియ్యం ముక్కిపోయినవి ఇస్తూ, మంచివి బయట అమ్ముకుంటూ వుంటే పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈనాడు రెవెన్యూ మినిస్టరు గారు చెబుతున్నారు ఎమ్మార్వోలకు కంప్లయింట్ చేయమని. ఆఫీసుల్లో ఏ ఎమ్మార్వో దొరుకుతున్నాడో పోయి వెరిఫై చేయమనండి. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా?

వీటిన్నిటి మీద సరైన సమాధానం ఇవ్వకుండా కప్పదాటు రాజకీయ ఉపన్యాసం ఇస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కనీసం ప్రయత్నించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నందుకు వ్యతిరేకంగా మేము సభ నుంచి వాకవుట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ సభ నుంచి నిష్క్రమించారు.)

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبرالدین اویسی۔ محترم اسپیکر صاحب میں نے بھی اس مسئلہ کو بار بار ایوان میں اُٹھایا تھا کہ راشن کارڈ کے مسئلہ پر گزشتہ سیشن میں بھی اس بحث ہوئی تھی۔ راشن کارڈ تو جاری کردیئے گئے ہیں لیکن راشن شاپ میں اضافہ نہیں کیا گیا۔ غریب عوام کو مٹی کا تیل نہیں مل رہا ہے اور نہ ہی گیاس سلینڈر مل رہا ہے۔ اور نہ ہی SEZ سلینڈر مل رہا ہے اور لوگ رات رات بھر قطاروں میں ٹھہر رہے ہیں۔ پنک کارڈ رکھنے والوں کو گیاس کے تیل کا ٹوکن بھی نہیں مل رہا ہے۔

In your presence the Hon'ble Minister had given an assurance on the Floor of the House saying that he would immediately call for a meeting of the City M.L.As., but no meeting

نہ ہی راشن مل رہا ہے نہ ہی میٹنگ طلب کی جارہی ہے۔ عوام کو اس سے پریشانی ہورہی ہے۔ ہماری پارٹی کی جانب سے اس پر ہم احتجاج کرتے ہیں۔

has been called so far.

ఉ.10 . 20

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు అందరికీ రేషన్‌కార్డులు ఇచ్చింది వాస్తవం, ఫోటోలు తీయించింది వాస్తవం . కానీ గ్రామాలలో, కొన్ని మండలాల్లో , నకిరేకల్ మండలంలో 35 వేల కార్డులకు ఫోటోలు దిగితే అవి సిస్టంలో కనిపించడంలేదు, అవి రాలేదు . మీరు చెప్పిన లెక్కలు 39 వేల రేషన్‌కార్డులు పెంచామని అంటూనే , రేషన్ ఆవగింజంత మాత్రమే పెరిగినట్లు కనిపిస్తుంది . ఆనాడు

రేషన్ బియ్యం అయినా, తప్పుచేశారో, ఒప్పుచేశారో గతంలో అమ్మబడలేదు . ఇప్పుడు అమ్మబడుతున్నాయి . సివిల్ సప్లయిస్ విజిలెన్స్ ఆఫీసర్స్‌ను కాగ్ చివాట్లు వేసింది . విజిలెన్స్ చేయడంలేదు, ఇబ్బందిపడే విధంగా ఉందని అన్నారు . సలహా సంఘాలు పనిచేయడంలేదు . గ్యాస్‌నూనె లేనే లేదు . గులాబి కార్డుతో ఏమీ ఉపయోగం లేదు . కార్డులు ఇచ్చారు, దానికి ఇచ్చే సరుకులు మర్చిపోయారు . మాటలు మాట్లాడుతున్నారు, కాగితాల మీద చూపిస్తున్నారు . ఇన్ని రకాలుగా ప్రజలను మభ్యపెట్టి ఎండబెట్టి దుర్మార్గంగా ఉంది కాబట్టి సిపిఎం పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము .

( సిపిఎం పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, చౌకదుకాణాలకు సంబంధించి గతంలో చర్చ వచ్చింది . ఆ సందర్భంలో కూడా మేము ఆవేదన వ్యక్తంచేశాము . ఈ సివిల్ సప్లయిస్‌కు సంబంధించి జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో ఆహార సలహా సంఘాల సమావేశాలు జరగడంలేదు . విఘా విభాగం నిద్ర పోతున్నది . చౌక డిపోలలో సరుకులు సరిగా అందడంలేదు . 39 లక్షల కార్డులు ఇచ్చినా బియ్యం ఎలాట్‌మెంట్ జరగలేదు . ఇంకా చాలా రేషన్‌కార్డులు కెమెరాలు లేవని ఇవ్వలేదు . వారికి ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది . కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నదని పత్రికలలో కూడా వస్తున్నది, ఇది చాలా ఆవేదనాకరం . షుగర్‌కు సంబంధించి కూడా సమస్య ఉంది . గ్యాస్ కూడా పట్టణాలలో, పల్లెటూర్లలో అందడంలేదు . ఈ సమస్యలపై ప్రభుత్వం వైపు నుండి సీరియస్ చర్యలు తీసుకోవడంలేదు కాబట్టి జిల్లా స్థాయి, విఘా విభాగాలను ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోనందుకు నిరసన వ్యక్తంచేస్తున్నాను .

శ్రీ నాయిని నరసింహా రెడ్డి : అధ్యక్షా, ఈ పౌర సరఫరాల శాఖ కంప్లీట్‌గా విఫలం అయింది . మంత్రిగారు ఎలక్షన్లకు పోయారు, ఇక్కడ ప్రజలు బాగా బాధపడుతున్నారు . సిటి ఎంఎల్ఏలతో మీటింగ్ పెట్టాలని మేము చాలాసార్లు చెప్పాము . ఒకసారి కాల్ చేసి క్యాన్సిల్ చేశారు . ఈ రోజు హైదరాబాద్‌లో చాలాచోట్ల వైట్ కార్డులు ఇవ్వడంలేదు . పింక్ కార్డులు ఇస్తామని అంటున్నారు . వైట్ కార్డులు పేదవారికి, అట్టడుగున ఉన్న పేదవారికి రావడంలేదు . రేషన్ కార్డులు ఇచ్చిన దానికి సరిగా సరఫరా కావడంలేదు . బియ్యం, గ్యాసు నూనె బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు . అన్ని రంగాలలో నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగి బ్లాక్ మార్కెట్ నడుస్తుంది, బడుగు వర్గాలు బాగా ఇబ్బంది పడుతున్నారు . కాంగ్రెస్ బడుగు వర్గాల పార్టీ అని చెబుతున్నారు . సప్లయి సరిగా రావడంలేదు . గ్యాస్‌నూనె దొరకడం లేదు . రేషన్ కార్డుల మీద బియ్యం కోటా బాగా తగ్గించారు . దానిపై మేము ప్రొటెస్ట్ చేస్తూ, కూర్చుంటున్నాము .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గడచిన పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్నా కనసం పేదవాడికి అవసరమయిన కార్డు ఇవ్వడానికి ఆ కాలం సరిపోలేదు . నేడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత , గడచిన పది సంవత్సరాలలో మేము అపోజిషన్‌లో కూర్చుని అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేశాము, డిమాండ్ చేశాము, ఇల్లు లేకపోయినా ఫరవాలేదు . పెన్షన్ లేకపోయినా ఫరవాలేదు కార్డు ఇవ్వండి అని అడిగితే, ఇవ్వలేని ప్రభుత్వం . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పార్టీ ఎఫిలియేషన్ లేకుండా, కుల మతాలు చూడకుండా , వారి ఆర్థిక స్థితిగతులలును బట్టి అధికారులను గ్రామాలకు పంపి

సంపూర్ణంగా కార్డులు ఇచ్చే కార్యక్రమం చేశాము . 39 లక్షల కార్డులు అదనంగా వచ్చాయి . మారు మూల ప్రాంతాలలో అడగకుండా, వారు దరఖాస్తు చేసుకోకుండా కార్డులు ఇచ్చిన ప్రభుత్వం ఇది . ఈ ప్రభుత్వాన్నా మీరు అనేది ? మీరా సివిల్ సప్లయిస్ సరిగా చేసింది ? 39 లక్షల మంది కార్డులు లేకుండా పది సంవత్సరాల పాటు ఉంటే, మీరు అప్పుడు సమర్థవంతమైన ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుని పేపర్లో రాయించుకున్నారు . సామాన్య కుటుంబాలకు కార్డులు ఇవ్వకుండా 10 సంవత్సరాలు పరిపాలన చేశారు సిగ్గు లేదా అంటున్నాను ? ఎక్కడయినా చిన్న చిన్న పొరబాట్లు జరుగుతాయి . ఈ ప్రభుత్వాన్నా మీరు అడిగేది ? పంజాబ్ నుండి బియ్యం తెస్తున్నామని అన్నారు . పంజాబ్ నుండి వచ్చిన ఎలాట్‌మెంట్ కొద్దిగా వచ్చింది . అనేక ప్రాంతాల నుండి అభ్యంతరం వచ్చింది . నేడు ఆంధ్రా నుండి బియ్యం సప్లయి చేస్తున్నాము . మా విధానం స్పష్టంగా చెప్పాము . పట్టణాలలో ఉంటే ఇంత, పల్లెల్లో ఉంటే ఇంత, మండలాల్లో ఉంటే ఇంత క్వాంటిటీ ఇస్తాము, ఈ రాష్ట్రానికి ఎలోకేట్ అయిన కిరోసిన్‌ను ఈ విధంగా సర్దే కార్యక్ర మం స్పష్టంగా చెప్పాము . అదనంగా కావాలంటే మీరు ప్రశ్నించండి . అదనంగా కోటా అంటే మీ ప్రభుత్వం ఉన్నపుడు గ్యాస్ సిలెండర్లకు ఆశపడి కిరోసిన్ కోటా సరెండర్ చేశారు . ఆ పాపం నేడు ప్రజలకు చుట్టుకుందని మనవిచేస్తున్నాను . ఇవి మీరు చేసిన కార్యక్రమాలు తప్ప ఈ ప్రభుత్వం వైఫల్యం ఎక్కడా లేదు . మారుమూల ప్రాంతాలకు అన్ని కార్డులు ఇచ్చిన తృప్తి ప్రజలకు ఉంది . సమర్థవంతమైన ప్రభుత్వంగా సివిల్ సప్లయిస్ విధానాన్ని తీర్చిదిద్దిన ఈ ప్రభుత్వానికి ప్రతిష్ట ఉందని తెలియజేస్తున్నాను . చిన్న చిన్న పొరబాట్లు ఉంటే తప్పకుండా సరిచేసే ప్రయత్నం చేస్తాము . డీలర్లు పొరబాట్లు చేస్తే తొలగించే ప్రయత్నం చేస్తాము . విజిలెన్స్‌ను పకడ్బందీగా చేయాలని విజ్ఞప్తి చేశారు, దానికి సంబంధిత మంత్రి ఆలోచన చేసినట్లు గతంలోనే చెప్పారు . ఈ విషయంపై శ్రద్ధ తీసుకుని స్ట్రీంలైన్ చేసే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను . తెలుగుదేశం పార్టీకి ఆరోపణలు చేయడానికి ఎలాంటి అర్హత లేదు . గత 10 సంవత్సరాలలో వారు అధికారంలో ఉన్నారు. కార్డులను ఐడెంటిఫై చేసే ప్రక్రియలో ప్రతి డీలరు దగ్గర 100 నుండి 200 కార్డుల వరకు దొరికాయి . అవి టిడిపి కార్యకర్తల దగ్గరే దొరికాయి . అన్యాయంగా 10 సంవత్సరాలు దోచుకుని తిన్నారు . నేడు వారా ఈ వ్యవస్థను ప్రశ్నించేది ? ఇందులో వున్న లోపాలను గౌరసభ్యులు మా దృష్టికి తెచ్చినదానిని పరిశీలించి అవి సరిదిద్దే ప్రయత్నం చేస్తాము, స్ట్రీంలైన్ చేస్తే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను .

(Interruptions from Sri Malreddy Ranga Reddy)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతరూప సమాధానములు (అనుబంధము -1)

MR.SPEAKER: The rest of the questions are already deemed to have been answered. I am sorry. We are running late. Question Hour is already completed.

ఉ.10.30

## జీరో అవర్

శ్రీ షేక్ సుభానీ (గుంటూరు 1) ః అధ్యక్షా, గుంటూరు -1 నియోజవర్గములో 130 మురికివాడలు ఉన్నాయి . మైనారిటీ, బిసి, ఎస్సి, పేద, బడుగు, బలహీన వర్గాల వారు అక్కడ నివసిస్తున్నారు . గత 10 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోలేదు . గౌరవ ముఖ్యమంత్రిగారు మైనారిటీలను బాగా అభివృద్ధి

చేస్తున్నారు . స్కాలర్‌షిప్స్ పెంచారు, 5 శాతం రిజర్వేషన్ విద్యారంగంలో ఇచ్చారు . ఆ మురికి వాడలకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని నేను కోరుతున్నాను . మురికివాడలలో రోడ్స్, మంచినీరు, డ్రెయిన్లు ఏర్పాటుచేయవలసి ఉంది . మైనారిటీలు వెనుకబడి ఉన్నారు . అదేవిధంగా ఈ మురికివాడలలో కార్పొరేషన్ ద్వారా మైనారిటీలకు స్కూల్స్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వందల, వేల కోట్లు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు . అదేవిధంగా అట్టడుగు వర్గాలు నివశించే ఈ మురికివాడల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

మినిస్టర్ : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . తగువిధంగా చర్యలు తీసుకుంటాము .

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, గోదావరి జిల్లాల్లో కరకట్టల నిర్మాణానికి ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించినా ఇంతవరకు సంబంధిత కంట్రాక్టులు కన్‌ఫరం కాకపోవడం, పనులు ఈ సంవత్సరం కూడా పనులు పూర్తయే పరిస్థితి ఆసన్నం కాకపోవడం పట్ల, సంబంధిత మంత్రిగారిని కోరేది, వెంటనే గోదావరి కరకట్టల పనులు ఈ సంవత్సరం కాలంలో పూర్తిచేయాలని మీ ద్వారా మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : సర్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు పంపిస్తాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Sir, I would like to raise and important issue and I would like to request two minutes of time for that.

MR. SPEAKER: You need not request for that, because anyhow you are going to get two minutes of time.

SRI AKBARUDDIN OWAISI : Sir, this issue is with regard to "Traffic related Problems" being experienced by the people of Hyderabad and Secunderabad cities.

Sir, it is so sad that traffic problems in the twin cities are increasing day by day. Hence, there is every need to view this problem seriously. Everywhere and all the time, the people of twin cities are facing traffic jams. Sir, the reason for this is, an enormous growth in the number of vehicles. During the year 1995, Hyderabad and Secunderabad cities used to have only four lakh vehicles, but now the number has been increased to twenty lakhs. In that APSRTC busses

number1600, autos 1.5 lakh, two wheelers 16.8 lakhs, cars and other Government vehicles accounts to 1,67,400.

Sir, according to norms, in a city, at least 12% to 18% of the space should be earmarked for roads. But unfortunately, in Hyderabad city, only 6% of the space was earmarked for this purpose. Sir, if we compare other cities, the fact remains that we are lagging far behind. For example, in New Delhi, it is 18%, Bangalore 19%, Mumbai 10%, Chennai 10%. Sir, in Hyderabad, it is only 6%/. Therefore, there is every need to increase this space so as to avoid traffic congestions.

Sir, next, the density per kilometer factor is also there. Here in Hyderabad, the density of vehicles per kilometer is 2337. Sir, New Delhi has 184 vehicles, Mumbai has 488 vehicles, Kolkota 345 and here we have a staggering number of 2337 vehicles. Sir, reason for this is, we have too many traffic junctions in the twin cities. This should also kindly be looked into.

Sir, paucity of traffic regulating staff is also another problem. For traffic regulation, we got 1 Commissioner, 1 DCP, 7 ACPs, 20 Inspectors, 201 Head Constables and 791 Constables. This paucity of staff poses a huge problem. 40% posts are still vacant they should be filled up immediately.

Sir, through you, I would like to request that a combined meeting should be held with the participation of Minister for Municipal Administration , Minister for Home and Minister for Transport to find a permanent solution to the ever growing traffic problems in the twin cities of Hyderabad and Secunderabad.

Sir, regarding accidents, the situation is so sad and I would like to prove it by quoting the necessary figures. I am not even quoting month-wise figures and only figures pertaining to few days. Sir, I am quoting figures pertaining to a week during the year 2006. Sir, on Monday, it was 447 accidents, on Tuesday it was 482, Wednesday-464, Thursday-416, Friday-437, Saturday-468 and Sunday-490.

The number of total accidents is 3194 and out of that 2509 involve small children, 241 involve deaths and injured were 557. Sir, if we look at rate of accidents, it is clear that they are increasing at an alarming rate. With regard to challans, the police are too busy in challaning the people and the amount collected by way of challans during the year 2006 was Rs.15 crores. Sir, the House is surprised to know that the total salaries pertaining to traffic regulating staff is only Rs.12 crores. I do not know as to what happened with the surplus money, but I very well know that the same has not been utilized either for increasing the staff or to improve the signalling system.

Sir, there is an urgent need to sort out all these problems. I, therefore, request that a meeting may urgently be held by the Home Minister along with other Ministers, to sort out these problems.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, ముగ్గురు మంత్రులతో జాయింట్ మీటింగ్ పెట్టి గౌరవ సభ్యులను కూడా పిలిపించి వారి సూచనలూ, సలహాలనూ తీసుకుంటాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, ఇది ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం ప్రాజక్ట్‌కు సంబంధించిన అంశం. ఖమ్మం జిల్లాను శాశ్వతంగా కరువు నుంచి దూరం చేసి, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి పరచేటటువంటి అత్యంత ప్రధానమైన ప్రాజక్ట్ దుమ్ముగూడెం ప్రాజక్ట్. గత 20 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో సి.పి.ఐ. పార్టీ జిల్లా రైతాంగం ఆద్వర్యంలో అనేకమైన పద్ధతులలో పోరాటాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వ కాలంలో జిల్లా రైతాంగం ఆద్వర్యంలో రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా వున్న కొల్లి నాగేశ్వర రావు గారు ఇందిరా పార్కు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయగా ఆ నాడు ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చి కూడా, కారణాలు ఏమైనా పనులు ప్రారంభించలేదు, వారు ఇచ్చిన హామీలు అమలు జరగలేదు.

తరువాత కాలంలో ముఖ్యమంత్రి అయిన తరువాత డా. వై.ఎస్.రాజశేఖర రెండ్డి గారు దుమ్ముగూడెం ప్రాజక్ట్‌కు సంబంధించి 31-12-2005 న శంకుస్థాపన చేసారు. మరి సంవత్సరం దాటినా పనులు పూర్తిగా ప్రారంభించబడ లేదు. 15-12-2007 నాడు ఇందిరా పార్క్ వద్ద సి.పి.ఐ. పార్టీ తరపున నిర్వహించిన బహిరంగ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు పాల్గొని మాట్లాడుతూ ఉగాది నాటికల్లా పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 12-02-2007 నాడు పువ్వాడ నాగేశ్వర రావు గారు, చాడా వెంకట రెడ్డి గార్ల ఆద్వర్యంలో మా పార్టీ డెలిగేషన్ ముఖ్యమంత్రి గారిని కలవగా రు.600 కోట్లు దుమ్ముగూడెం ప్రాజక్ట్‌కు కేటాయించామని వారు చెప్పడం జరిగింది. కనీసం రు.1000 కోట్లయినా కేటాయించాలని మేము వారిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 2011 నాటికల్లా పనులను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. కాని

2011 కంటే ముందుగానే పనులను చేపట్టి పూర్తి చేయాలని, ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు చెప్పిన విషయానికి సంబంధించి, ఎటువంటి ఆందోళనా లేకుండా పనులను నిర్వహించే పద్ధతులలో అక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు పొన్నాల లక్ష్మయ్య గారి జన్మదినం. వారికి ఈ సభ తరపున, నా తరపున జన్మదిన శుభాకాంక్షలు. ' హు ఈజ్ హు ' కు గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారం ఆధారంగా అనౌన్స్ చేస్తున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, కిర్లోస్కర్ రిపోర్ట్ ఇంప్లిమెంటేషన్ పేరుతో నా నియోజకవర్గంలో, లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద వున్న మూసీ కాల్వ వద్ద వున్న గుడిసెలను మేము ఆల్‌రెడీ కొన్నిటిని తొలగించడం జరిగింది. మళ్లీ వారికి ఇళ్లు కట్టించి ఇవ్వడం కూడా జరిగింది. మళ్లీ ఫర్దర్‌గా కాల్వను వెడల్పు చేయాలని చెప్పి మార్కింగ్ చేస్తున్నారు. వారం రోజుల నుంచి అక్కడి ప్రజలు నిద్రాహారాలు లేకుండా వున్నారు. కవాడిగూడాలో దోభీ ఘాట్ వుంది, అక్కడ క్రేన్లు పెట్టి గ్రేవ్‌యార్డ్‌ను కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీకర్ సెక్షన్స్ హౌజింగ్ క్రింద గవర్నమెంటే క్వార్టర్స్ కట్టించింది. వాటికి కూడా మార్కింగు చేసారు. సంజీవయ్య నగర్ స్లమ్ వుంది. అక్కడ కూడా మార్కింగ్ చేసారు.

**ఉ.10.40**

అదే విధంగా అరుంధతీనగర్, అశోక్ నగర్ ధోబి ఘాట్, శబర్మతీ నగర్ గుడిసెవాసులు, అంబేద్కర్ నగర్ గుడిసె వాసులు, ఈ కాలువ ద్వారా వీరిని తొలగించడానికి అవసరం లేని దగ్గర కూడా మార్కింగ్ చేస్తున్నారు. భయాందోళన కలిగిస్తున్నారు. మంత్రిగారు మున్సిపల్ అధికారులను పంపించి రీజనబుల్‌గా చేయాలని కోరుతున్నాను. ఆ కాలువ పనులు చేయడానికి ప్రహరి గోడ కట్టడానికి సహకరిస్తాము. బీదవారికి అన్యాయం జరగకుండా చేయాలి. ఇంతకుముందే ఇళ్లు చాలావరకు తీసివేయడం జరిగింది. ఆ కాలువ పనులు సక్రమంగా చేయడానికి ప్రభుత్వం సహకరించాలని కోరుతూ, అందుకు మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: గౌరవసభ్యులు చెప్పింది విన్నాము. వెంటనే తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): గంగపుత్రుల కాస్ట్ సర్టిఫికేట్ గురించి మాట్లాడుతున్నాను. గత 10 సంవత్సరాల నుండి ఉన్నవారి గురించి చెబుతున్నాను. దీనిని నోట్ చేసుకొని న్యాయం చేయాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో తుంగభద్ర, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాలు ఉన్నాయి. గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాల్లో గంగపుత్రులందరూ గత 40,50 సంవత్సరాల నుండి చేపలు పట్టుకొని జీవిస్తున్నారు. 1994 నుండి ఈ సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. వాటిని ఆపి బిసి-ఏ ఇవ్వకుండా బిసి-డి ఇస్తున్నారు. ఈ విషయంలో ఆ సంఘాలవారందరూ రిప్రజంటేషన్స్ ఇచ్చారు. ప్రభుత్వం నుండి

అనంతరాములుగారి కమీషన్ నుండి ఎంక్వయిరీ చేసి సర్టిఫికేట్స్ ఇవ్వమని చెప్పడం జరిగింది. ఇప్పటివరకూ బిసి-ఏ సర్టిఫికేట్ ఇవ్వడం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బిసి-డి సర్టిఫికేట్స్ ఇస్తున్నారు. తల్లిదండ్రులకు బిసి-ఏ సర్టిఫికేట్ ఉంది, పిల్లలకు బిసి-డి సర్టిఫికేట్స్ ఉన్నాయి. దీనివల్ల విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులకు బిసి-ఏ సర్టిఫికేట్ ఇప్పించడానికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావుః గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.

MS. CHRISTINE LAZARUS (Nominated) : Sir, I appreciate and thank you for your concern for women. Sir, the issue I am going to raise pertains to Property Tax being collected from various Religious Charitable Institutions.

Sir, earlier I had requested for certain amendments to the Property Tax being collected from various religious and charitable institutions. Sir, the Government is considering certain proposals, but this has not been made known to the Municipal Commissioners. Sir, there is a letter from Municipal Administration Department, which I want to read here. In one para it says that " in this regard Commissioner and Director of Municipal Administration and Commissioner of Municipal Corporation of Hyderabad is informed that as proposals are under consideration, the Government is hereby order that collection of Property Tax be kept in abeyance, only in educational institutions belonging to charitable organizations."

Sir, it cover all the religious charitable institutions. Sir, Christian schools and colleges are serving from so many years and are extending valuable service to the society. But not being aware of the said orders, the tax collecting staff in different municipalities are constantly harassing these institutions. The municipal staff are harassing the nuns and priests of various Christian Charitable Institutions. In certain cases they have been locked up inside and the articles were forcibly thrown outside. The nuns and priests were shocked by the said behaviour of muncipal staff and they have approached me requesting to raise this issue in this august House. Sir, all this has been done in spite of clear-cut instructions from the Government.

I, therefore, request the Minister through you to kindly look into the matter and give necessary instruction to the municipalities, so that the harassment and ill-treatment meted out to the nuns and priests of various Christian Charitable Institutions would immediately be stopped.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ సున్నం రాజయ్య: నిన్నటి రోజున నేను అత్యవసర పని మీద మా నియోజకవర్గం భద్రాచలం వెళ్లాను. పని చూసుకొని రాత్రి 10 గంటలకు వస్తూ ఉంటే భద్రాచలం గోదావరి బ్రిడ్జిమీద నేను నా భార్యా పిల్లలతో వస్తూ ఉంటే అలా పోవడానికి వీలు లేదని పైన నుండి వచ్చిన ఉత్తర్వులని హైదరాబాద్ నుండి ఖమ్మం నుండి వచ్చిన ఉత్తర్వులని, కదలనివ్వమని, అతి హీనంగా నన్ను అంటూ అవహేళన చేశారు. నేను గిరిజన శాసనసభ్యుడిని. నా భార్యాపిల్లలతో నేను హైదరాబాద్‌కు కూడా రావడానికి వీలు లేదా అధ్యక్షా? గౌరవ ముఖ్యమంత్రిగారిపై నాకు అపారమైన గౌరవం ఉంది. నిన్న మాట్లాడేటప్పుడు మాట్లాడారు. టివీలో వారి భార్యామణిగారు అసెంబ్లీ సమావేశాలు చూస్తూ ఉంటే చాలా అవమానం అన్నారు. మరి గిరిజనులను అవమానపరచిన పోలీసులను ఏమని అనాలి? గిరిజనుడిని, పేదవాడిని నన్ను ఎందుకు అలా చేశారు. నా భార్యా, పిల్లల ముందు చేశారు. ఒక శాసనసభ్యుడిని. నా భార్య నన్ను ఎందుకు ఈ ప్రజా సేవ, ఎందుకు ఈ ప్రజా ప్రతినిధిఅని నన్ను అడిగింది అధ్యక్షా. 100 మంది పోలీసులు, ఎస్.ఐలు., పోలీసులు మొత్తం నన్ను వెళ్లనివ్వని పరిస్థితికి తెచ్చారు. అరెస్ట్ చేస్తామన్నారు. బండి పోవడానికి వీలు లేదన్నారు. అక్కడే నిలబడి నిరసన చేయవలసిన పరిస్థితి వచ్చింది.ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులను ఇలా అవమానపరుస్తారా? నేను నడవకూడదా? దొరవారికి, ఉన్నవారికి ఇలా ఉండదు. మొన్న 30వ తేదీన గాయపడిన గిరిజన సోదరులను చూడడానికిగాను ఆసుపత్రికి వెళుతూ ఉంటే, నన్ను నడిరోడ్డున లాక్కుంటూ,ఈడ్చుకుంటూ వెళ్లి అక్రమంగా అరెస్ట్ చేశారు. తీసుకుపోయారు. గిరిజన శాసనసభ్యుడిని అవమానపరచడం జరిగింది. గిరిజన ప్రజాప్రతినిధిని అవమాన పరచడం జరిగింది. అంతేకాదు, భద్రాచలంలో గంట సేపు, గంటన్నర సేపు ఆగిన తరువాత బయలుదేరితే, కొత్తగూడెం జూలూరుపాడులో వెళ్లడానికి వీలు లేదన్నారు. అక్కడ నేరుగా ఎస్.పితో మాట్లాడాను, ఇది ప్రజాస్వామ్యమా? నియంత్రత్వమా, ఇందిరమ్మ రాజ్యమా , ఏమిటిఅని అడిగాను. మళ్లి పో, పోఅని వారన్నారు. మళ్లీ కొంత దూరం వెళ్లిన తరువాత పోలీసులు, ఎస్.ఐ., పోవడానికి వీలు లేదన్నారు. ఇది చాలా హేయమయిన చర్య. ఎమర్జెన్సీని మరిపించే రోజు. ఈ రోజు చూస్తే చాలా దుర్మార్గం, జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలని దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కావాలని, ఖమ్మం జిల్లా అన్ని పక్షాల ప్రజా ప్రతినిధులు జడ్.పి.టి.సిలు, ఎం.పి.టి.సిలు., అందరూ చూస్తూ ఉంటే, చీమను, దోమను కదలనివ్వకుండా అందరిని అరెస్ట్ చేశారు. దుమ్ముగూడెం ప్రాజెక్ట్ 4.25 లక్షల ఎకరాలకు నీరిచ్చేది. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చెబుతోంది రు.2,500 కోట్లు ఇస్తే జిల్లా సశ్యశ్యామలం అవుతుంది. రైతులు, గిరిజనులు, గిరిజనేతరులు, వెనకబడిన ప్రాంతం అంతా బాగు పడుతుందని ఈ రోజు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో సభ జరపాలని అనుకుంటే, అది కూడా రాష్ట్ర ప్రభుత్వ ఏసిపి., అనుమతి ఇవ్వడం జరిగింది అందరూ వస్తారని దానికి గాను ఎక్కడికక్కడ నాయకులని అరెస్ట్ చేయడం జరిగింది. నా నియోజక వర్గం నుండి నన్ను నిన్న పోనిచ్చిన తరువాత పాల్వంచలో, కొత్తగూడెంలో అరెస్ట్ చేశారు. ఖమ్మం, భద్రాచలం, సతుపల్లిలో అందరిని అరెస్ట్ చేశారు. మా జిల్లా కార్యదర్శి పోతిరెడ్డి సుదర్శన్‌ని, మాజీ మంత్రిగారు తుమ్మలనేని నాగేశ్వరరావుగారిని మా పార్టీ ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేశారు. జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులను అరెస్ట్ చేశారు. ఇదేమి రాజ్యం? అమానుషమైనది. నేను నా భార్యా పిల్లలతో వస్తూ ఉంటే నన్ను అవమాన పరచారు. సదరు ఎస్.ఐని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. దీనికి బాధ్యులైన అధికారుల మీద రాష్ట్రం ప్రభుత్వం చర్య తీసుకోవాలని

కోరుతున్నాను. హైదరాబాదు నుండి కనుసన్నలు చేయడం జరుగుతోందని రాత్రి ఎస్.పి.గారు అన్నారు. నేను ఏమి చేయాలి హైదరాబాదు నుండి వచ్చిన ఆదేశాలని ఎస్.పిగారు చెప్పారు.

ఉ. 10.50

శ్రీ సున్నం రాజయ్య: నిన్నటి రోజున నేను అత్యవసర పని మీద మా నియోజకవర్గం భద్రాచలం వెళ్లాను. పని చేసుకొని రాత్రి 10 గంటలకు వస్తూ ఉంటే భద్రాచలం గోదావరి బ్రిడ్జిమీద నేను నా భార్యా పిల్లలతో వస్తూ ఉంటే అలా పోవడానికి వీలు లేదని పైన నుండి వచ్చిన ఉత్తర్వులని హైదరాబాద్ నుండి ఖమ్మం నుండి వచ్చిన ఉత్తర్వులని, హీనంగా నన్ను అంటూ అవహేళన చేశారు. నేను గిరిజన శాసనసభ్యుడిని. హైదరాబాద్ రావడానికి వీలు లేదా? గౌరవ ముఖ్యమంత్రిగారిపై నాకు అపారమైన గౌరవం ఉంది. నిన్న మాట్లాడేటప్పుడు మాట్లాడారు. టివీలో వారి భార్యామణిగారు అసెంబ్లీ సమావేశాలు చూస్తూ ఉంటే చాలా అవమానం అన్నారు. మరి గిరిజనులను అవమానపరచిన పోలీసులను ఏమని అనాలి?గిరిజనుడిని, పేదవాడిని నన్ను ఎందుకు అలా చేశారు. నా భార్యా, పిల్లల ముందు చేశారు. ఒక శాసనసభ్యుడిని. నా భార్య నన్ను ఎందుకు ఈ ప్రజా సేవ, ఎందుకు ఈ ప్రజా ప్రతినిధిఅని నన్ను అడిగింది అధ్యక్షా. 100 మంది పోలీసులు, ఎస్.పి., పోలీసులు మొత్తం నన్ను వెళ్లనివ్వని పరిస్థితికి తెచ్చారు. అరెస్ట్ చేస్తామన్నారు. బండి పోవడానికి వీలు లేదన్నారు. అక్కడే నిలబడి నిరసన చేయవలసిన పరిస్థితి వచ్చింది.ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులను ఇలా అవమానపరుస్తారా? నేను నడవకూడదా? దొరవారికి, ఉన్నవారికి ఇలా ఉండదు. మొన్న 30వ తేదీన గాయపడిన గిరిజన సోదరులను చూడడానికిగాను ఆసుపత్రికి వెళుతూ ఉంటే, నన్ను నడిరోడ్డున లాక్కుంటూ,ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్ట్ చేశారు. తీసుకుపోయారు. గిరిజన శాసనసభ్యుడిని అవమానపరచడం జరిగింది. అంతేకాదు, భద్రాచలంలో గంట సేపు, గంటన్నర సేపు ఆగిన తరువాత కొత్తగూడెం జూలూరుపాడులో వెళ్లడానికి వీలు లేదన్నారు. అక్కడ ఎస్.పితో మాట్లాడాను, ఇది ప్రజాస్వామ్యమా? నియంత్రత్వమా, ఇందిరమ్మ రాజ్యమా , ఏమిటిఅని అడిగాను. మళ్లీ పో, పోఅని వారన్నారు. మళ్లీ కొంత దూరం వెళ్లిన తరువాత ఎస్.పి వద్దన్నారు. ఇది చాలా హేయమయిన రోజు. ఎమర్జెన్సీని మరిపించే రోజు. ఈ రోజు చూస్తే చాలా దుర్మార్గం, జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలని దుమ్ముగూడెం ప్రాజక్ట్ కావాలని, ఖమ్మం జిల్లా అన్ని పక్షాల ప్రజా ప్రతినిధులు అందరూ చూస్తూ ఉంటే, చీమను, దోమను కదలనివ్వకుండా అందరిని అరెస్ట్ చేశారు. దుమ్ముగూడెం ప్రాజెక్ట్ 4.25 లక్షల వేల ఎకరాలకు నీరిచ్చేది. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చెబుతోంది రు.2,500 కోట్లు ఇస్తే జిల్లా సశ్యశ్యామలం అవుతుందని చెబుతోంది. రైతులు, గిరిజనులు, గిరిజనేతరులు, వెనకబడిన ప్రాంతం అంతా బాగు పడుతుందని ఈ రోజు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో సభ జరపాలని అనుకుంటే, అది కూడా రాష్ట్ర ప్రభుత్వ ఏసిపి., అనుమతి ఇవ్వడం జరిగింది అందరూ వస్తారని దానికి గాను ఎక్కడికక్కడ నాయకులని అరెస్ట్ చేయడం జరిగింది. నా నియోజక వర్గం నుండి నన్ను నిన్న పోనిచ్చిన తరువాత పాల్వంచలో, కొత్తగూడెంలో అరెస్ట్ చేశారు. ఖమ్మం, భద్రాచలం, సతుపల్లిలో అందరిని అరెస్ట్ చేశారు. మా జిల్లా కార్యదర్శి పోతిరెడ్డి సుదర్శన్‌ని, తమ్మలనేని నాగేశ్వరరావుగారిని మా పార్టీ ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేశారు. జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులను అరెస్ట్ చేశారు. ఇదేమి రాజ్యం? అమానుషమైనది. నేను నా భార్యా పిల్లలతో వస్తూ ఉంటే నన్ను అవమాన పరచారు. సదరు ఎస్.ఐని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. దీనికి బాధ్యులైన అధికారుల మీద రాష్ట్రం ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇక్కడి నుండి కనుసన్నలు చేయడం జరుగుతోందని రాత్రి ఎస్.పి.గారు అన్నారు. నేను ఏమి చేయాలి హైదరాబాదు నుండి వచ్చిన ఆదేశాలని చెప్పారు. వేలది కారుల్లో ప్రజా ప్రతినిధులు వస్తున్నారు. వారిని అడ్డుకొన్నారు.

మిస్టర్ స్పీకర్ :– పర్సనల్‌గా మీ పైన ఏదైతే జరిగిందో దాని విషయం మంత్రి గారు చెపుతారు.

శ్రీ కె. జానారెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యుని అటకాయించి, ఆపిన విషయాన్ని తెలుసుకొని, ఒక వేళ ఏదైతే చట్ట విరుద్ధంగా అవమానకరంగా వ్యవహరించిన తీరు ఉంటే వెంటనే దానిని ఎగ్జామిన్ చేయించి, తగిన విధంగా వ్యవహరిస్తాను. కొంత మందిని అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్స్‌లో పెట్టడం జరిగిందని, ఇక్కడ ధర్నాకి రానీయకుండా, విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వనీయకుండా ఆపిన అంశాన్ని ఇక్కడ ఉదయం నుండి కొంత మంది సభ్యులు తెలియజేయగా, విషయాన్ని అర్థం చేసుకొన్నాను. వివరాలతో చెప్పడానికి ఇప్పుడు సమయం లేదు. కానీ, వెంటనే వారు వాహనాలను ఆపకుండా, వారు ధర్నా నిర్వహించుకోడానికి, ఆ తరువాత వారు ముఖ్యమంత్రి గార్కి విజ్ఞాపన అందజేయడానికి, ఎటువంటి ఆటంకం కలిగించవద్దని ఆదేశాలు జారీ చేశాము. అందర్నీ ఇప్పుడు విడుదల చేశారు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :– 12వ తేదీనే పర్మిషన్ ఇచ్చారు. ఇప్పుడు ఇలా చేయడం ఏమిటి.

శ్రీ కె. జానారెడ్డి :– మీరు నాకు తెలియజేసిన తరువాత, వాహనాలకు అడ్డంకి కలిగించరాదని ఆదేశాలు జారీ చేశాను. అంతకు ముందు, అక్కడ ఉన్న పరిస్థితిని సమీక్షించి, గత రాత్రి అక్కడ ఉన్న పరిస్థితిని సమీక్షించి, యూనిట్ ఆఫీసర్ తీసుకొన్న నిర్ణయం సబబా, కాదా అన్న అంశంపైన, మీరు చెప్పిన అంశాలన్నింటిపై ఒక గంటలో నేను సమీక్షించి వెంటనే ఆదేశాలు జారీ చేశాను. వెంటనే అందర్నీ విడుదల చేశారు. ఎవరిని అరెస్టు చేయరు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :– గౌరవ సభ్యులు రాజయ్య గారిపై జరిగిన సంఘటనపై మంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. దీని విషయమై వెంటనే యింక్వైరీ చేసి, తగిన చర్య తీసుకొంటామని చెప్పారు.

( సి.పి.ఐ., సి.పి.ఎమ్., తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన కొంత మంది సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు.)

మిస్టర్ స్పీకర్ :– మంత్రిగారు మీరు వినండి. రాజయ్యగారిపై ఒక ఇన్‌సిడెంట్ జరిగింది. దానిపై మీరు యింక్వైరీ జరిపించి you take necessary action.

శ్రీ కె. జానారెడ్డి :–రాజయ్య గారిపై జరిగిన వ్యవహారం తీరుపై విచారణ జరిపి తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :–మంత్రి గారు యాక్షన్ తీసుకొంటామని చెప్పారు. మీకు ఇంకేమి కావాలి. మీరు ~~ఈ~~ విధంగా పోడియం వద్దకు రావడం న్యాయం కాదు. మీరు అడిగిన విషయాలకు మంత్రిగారు రియాక్ట్ అయ్యారు. ఇది జీరో అవర్. అయినప్పటికీ మంత్రి గారు రియాక్ట్ అయ్యారు. తప్పనిసరిగా యింక్వైరీ జరిపి

న్యాయం చేస్తానని చెప్పారు. What do you want? రెండవ అంశంపై కూడా చెప్పారు. He has taken necessary action. మీకు ఇంకా ఏమి కావాలి. ఒక పరిష్కారం వచ్చిన తరువాత, పోడియం వద్దకు వచ్చి అల్లరి చేయడమేమిటి. This is not proper. What is that you want now? విచారణ చేయిస్తామని అన్నారు. యింక్వైరీ జరిగిన పిమ్మటే కదా యాక్షన్ వచ్చేది. గఫూర్ గారు మీరు సీనియర్ మెంబర్.

( కొంత మంది సభ్యులు పోలీస్ జులూం నశించాలి. పోలీస్ జులూం నశించాలని అని నినాదాలు చేశారు.)

Please go back to your seats. జీరో అవర్ అయినప్పటికి, మంత్రి గారు శాసనసభ్యునిపై జరిగిన విషయంపై క్యాటగారికల్‌గా స్పష్టంగా చెప్పారు. యాక్షన్ తీసుకొంటామని అన్నాక మీకు ఇంకేమి కావాలి. మీకు ఇప్పుడు అల్లరి కావాలా. కేవలం అల్లరి కావాలంటే, 5 నిమిషాలు కూర్చొని అల్లరి చేయండి. When I have found the solution…

(INTERRUPTIONS)

This is not proper. ఇది జీరో అవర్. అయినప్పటికీ గౌరవ సభ్యునిపై జరిగిన ఆ సంఘటనపైన మాట్లాడడానికి మంత్రి గార్కి అవకాశం ఇచ్చాను. మంత్రి గారు యింక్వైరీ చేయిస్తానని అన్నారు. మీ సమస్యకు పరిష్కారం వచ్చిన తరువాత కూడా, ఇక్కడకు రావడం బాధ్యతగా వ్యవహరించడం అనిపించుకోదు. మంత్రి గారు చర్య తీసుకొంటామని అన్నారు. మీరు ఒక అభిప్రాయానికి రావాలి. మంత్రి గారు యింక్వైరీ జరుపుతారు. ఈ సంఘటనలో ఎవరైనా delinquent Officer ఉంటే యాక్షన్ తీసుకొంటారు. మీకు ఇంకేమి కావాలి. What more do you want? You have to keep up the dignity of the House. What is this? This is not proper.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes tea break.

(Then the House adjourned at 10.57 a.m., for ten minutes tea break.)

( టీ బ్రేక్ తర్వాత శాసన సభ ఉ.11.20 గంటలకు సమావేశమైంది. )

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## సభా కార్యక్రమము

( గౌ. సభ్యులు సర్వశ్రీ ఎమ్.ఏ.గఫూర్, గుమ్మడి నర్సయ్య, సున్నం రాజయ్య, కె. నరసింహులు, జె.రంగారెడి తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి స్పీకరు గారికి ఎదురుగా ఉన్న స్థానంలో కింద కూర్చున్నారు. )

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : రాజయ్య గారూ దయ చేసి మీరు మీ స్థానంలో కూర్చోండి. As a Member all the protection will be given. దయచేసి వినండి. మీరు మీ మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్: అధ్యక్షా, నిమ్నకులాల వారం . మేము కింది వారం కిందనే కూర్చుంటాము. ఇక్కడే కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్ : మేము నర్సింహయ్య గారితో మాట్లాడాము. మీరు అడిగే దానిపైన వెంటనే యాక్షన్ తీసుకుంటామని చెప్పాము. వెంటనే 24 గంటలలోనే they said they will initiate necessary action against them. You have to cooperate.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్: ఒక ఎమ్మెల్యేను పై నుంచి ఆదేశాలు వచ్చాయి, పోనీయము అని అడ్డుకోవడం, పోనీయక పోవడం ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్: మేము చర్యలు తీసుకుంటున్నాము. ఫ్లోర్ లీడర్సుకు చెప్పాము. చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్: భార్యా బిడ్డలతో ఉన్నప్పుడు వారిని ఆపి, పై నుంచి ఆదేశాలు ఉన్నాయి. పోనీయము అంటే ఎలా?

మిస్టర్ స్పీకర్ : రాజయ్య గారికి ప్రొటెక్షన్ ఇవ్వడం జరిగింది. I have also told him. You give a privilege notice. మీకు స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. వారికి నేను పరిష్కారం చూపాను. వ్యక్తిగతంగా మీపై జరిగిన విషయాలకు సంబంధించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు అని స్పష్టంగా నేను హామీ ఇవ్వడం జరిగింది. మీరు ఈ విషయమై జీరో అవర్‌లో లేవనెత్తారు. I told him. ఈ రోజు మళ్లీ గవర్నర్స్ ప్రసంగంపై రిప్లై ఉంది. రాజయ్య గారూ మీకు నేను ప్రివిలేజ్ నోటీసు ఇవ్వమని చెప్పాను. ఇప్పుడు మీరు డెలిబరేట్‌గా సభను స్టాల్ చేయాలని ఈ విధంగా చేస్తే బాగుండదు. మంత్రి గారు మీకు అష్యూర్ చేశారు. Within 24 hours they will make an enquiry into the matter. ఈ రోజు ప్రభుత్వం రిప్లై ఉంది. కావాలని హౌస్ ని స్టాల్ చేయాలని అనుకుంటే it is not good. నర్సింహయ్య గారూ వేస్ అండ్ మీన్స్ ఉండాలి. గౌరవ సభ్యులకు కావలసిన న్యాయం గానీ, వారికి ఉన్న హక్కులను గానీ కాపాడవలసిన బాధ్యత మా మీద ఉంది. మేము మా బాధ్యత నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని చెప్పిన తర్వాత గౌరవ సభ్యులు సభను కొనసాగించడానికి సహకరించాలి. What is this? ప్రజా సమస్యలపై మాట్లాడండి. గవర్నర్ రిప్లై ఉంది. దాని తర్వాత మీరు ఏదైనా మాట్లాడ దలచుకుంటే మాట్లాడండి. I found a way out. What is this?

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుల పైన జరిగినటువంటి అవమానం లేక, ఏ విషయం గానీ వారు మా దృష్టికి తెచ్చినటువంటి విషయాన్ని ఇమీడియట్‌గా ఎంక్వయిరీ చేయించి, బాధ్యులైన వారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటాము. రెండవ విషయం ఈ రోజు ఈ గౌరవ సభ్యులకే కాదు, ఏ గౌరవ సభ్యుల మీదా ఇటువంటి అవమానాలను జరుగనీయకుండా తప్పని సరిగా యాక్షను తీసుకుంటాము. ఇప్పుడు ఈ జరిగిన విషయంపై 24 గంటలలో విచారణ చేయమని చెప్పాను. ఈ విషయమై డిజి కి కూడా ఆదేశాలు ఇచ్చాము. అక్కడి ఎంక్వయిరీ రిపోర్ట్సును సాయంత్రానికి నాకు పంపించమని చెప్పాను. తప్పని సరిగా యాక్షన్ తీసుకుంటున్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ మీరు ఒక మాట వినాలి. You are very responsible Member and equally a responsible party. జరిగిన దాని పైన ఎటువంటి స్పందన వచ్చిందో దయచేసి గమనించాలి. Both from the Chair and the Government, you have to kindly observe it. మిగతా బిజినెస్ కంటిన్యూ అయ్యే అవకాశాన్ని మీరు కల్పించాలి. మేము ఎవరం ఈ ఇన్సిడెంట్‌ని ఇది బాగా జరిగింది, మంచిది అని అనడం లేదు. అది చాలా బాధాకరం అయిన విషయం . Everyone is condmning it. Both executive and legislative action will be taken. Both have been assured. It is also your responsibility to see that the House functions. యాక్షన్ తీసుకుంటున్నాము. చర్యలు తీసుకుంటున్నాము. So, now you have to cooperate and let the House runs. సభాపతిగా సభ్యులను రక్షించే బాధ్యత నాపై ఉంటుంది. Necessary action has been taken. ఇది కేవలం హౌస్ ని స్టాల్ చేయడానికే.

నర్సింహయ్య గారూ దయచేసి వినండి. ఇప్పుడు ఈ హౌస్‌లో ఉన్న సాంప్రదాయాలను అర్థం చేసుకోండి This is not proper Narasimhaiah garu.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్: అధ్యక్షా, ఈ సభలో మేము కూడా ఉన్నాము. ఆ విధంగా జరగడానికి కారణం అయిన వారిని సస్పెండ్ చేయమనండి. ఎమ్మెల్యేలను రాకుండా చేయడం ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ మీ సీట్లలో కూర్చోండి. ఇప్పుడు సభ్యుల గౌరవం గురించి మాట్లాడుతున్నాము. మరొక వైపు సభా గౌరవం కూడా మనం చూడాలి. సభా గౌరవం ఈ విధంగా ఉండాలా?

శ్రీ ఎమ్.ఏ. గఫూర్: అధ్యక్షా, గిరిజన ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే సభా గౌరవం అన్నది ఏమి ఉంది?

మిస్టర్ స్పీకర్ : కావాలని హౌస్‌ని స్టాల్ చేయాలని మీరు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్: అధ్యక్షా, మేము అనడం లేదు. మీరు ఆహ్వానిస్తున్నారు.
ఉ.11.30

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, నరసింహయ్యగారిని మాట్లాడమన్నారు. కనీసం వారినైనా మాట్లాడించే అవకాశం ఉండాలి. దయచేసి కూర్చొంటే సభలో మాట్లాడానికి వీలువుంటుంది. నరసింహయ్యగారు మాట్లాడడానికి అవకాశం కల్పించకుండా ఈ సభని ఇట్లానే నడుపుకోవడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం వైపు నుంచి చాలా స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

సర్ ఇది సభ నడుపుకొనేదానికి దోహద పడకపోతే తమ ఇష్టం ఎలానడిపిస్తారో? ఇవాళ ముఖ్యమంత్రిగారు 10.30 గంటలకు జవాబు చెప్పవలసిన సమయం వుంటే టైమ్ కూడా చూడకుండా, ఏమిటి హామీ, ప్రభుత్వం ఏమి హామి ఇస్తుంది. ఏ ప్రభుత్వాన్ని అయితే హామీ అడుగుతున్నారో దాని తరపున, ప్రభుత్వం తరపున చెప్పారు. 24 గంటల లోపల ఉన్నతాధికారిచేత విచారణ చేయించి ఆ తప్పు చేసినటువంటి వ్యక్తిని నిర్ధారణ చేసి అవసరం అయితే సస్పెన్షన్ కాదు ఏ చర్య అయినా తీసుకుంటామని చెప్పారు. శాసన సభ్యుల పట్ల ఏ అధికారి కూడా ఇలా అగౌరవంగా ప్రవర్తించకుండా సందేశం పంపాలి అనేటటువంటి మాట కూడా చెప్పారు. నరసింహయ్యగారు ఏదో చెప్పబోతుంటే దయచేసి వారికైన సభ్యులు అవకాశం ఇవ్వాలి. వారి మాట విని సభ నడుపుకుందాము అని వారికి నేను అప్పీల్ చేస్తున్నాను. దయచేసి మార్క్సిస్టు పార్టీ మిత్రులు వారి సీట్లకు వెళ్లి కూర్చోవాలి , వారిని మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

వారికి మైక్ ఇచ్చారు, నరసింహయ్యగారిని మాట్లాడమన్నారు కాకపోతే నరసింహయ్యగారు మాట్లాడేటప్పుడు అన్నా ఆర్డర్లీగా సభ నడుపుకోవటానికి దయచేసి మీరు వెళ్లి కూర్చొండి, వెళ్లమనడంలో తప్పు అని నేను అనుకోవడం లేదు. కూర్చొంటే వారు మాట్లాడిన తరువాత మీరు ఎప్పుడు ఏది కావాలంటే ఆ రకమైన ప్రొటెస్టు చేయడానికి మీకు అవకాశం వుంటుంది. ప్రజాస్వామ్యంలో మిమ్ములను ఎవరు కూడా బలవంతంగా ఆపలేరు.

కానీ సభని నడుపుకుందాము. అందరి ఆలోచన కూడా సభా గౌరవాన్ని కాపాడుకుందామని అనేది మనస్సులో పెట్టుకొని దయచేసి మీరు మీ సీట్లలో కూర్చొండి. వారిని మాట్లాడనీయండి అవసరం అయితే మరల జానారెడ్డిగారు మరొకసారి జవాబు చెబుతారు.

శ్రీ నోముల నరిసంహయ్య: అధ్యక్షా, నిశ్శబ్దంగా కూర్చొన్నారు.

మిస్టర్ స్పీకర్: నిశ్శబ్దంగా మీ ముందు కూర్చోవడం అది అవమానం నర్సింహయ్యగారు, అందుకే వారిని వెనుకకు వెళ్లి సీట్లలో కూర్చోమని చెబుతున్నాను. This is not proper. You are a disciplined party member. When an appeal comes from the Chair, you do not want to listen to it. ఇప్పుడు నేను చెప్పేది మీరు వినదల్చుకోలేదు.గౌరవంగా మీ మీ సీట్లలో కూర్చొండి, నర్సింహయ్యగారు మాట్లాడిన తరువాత గవర్నమెంటు రిప్లయి అవుతుంది. If you are happy, well and good. If you are not happy, you have the option to protest. But you do not want to heed to the Chair's advice. చైర్‌పై ఏ విధంగా వుంది గౌరవం, and you want protection. నర్సింహయ్యగారు మీరు చెప్పండి సైలంటుగా కూర్చొంటామని ఎక్కడి వాళ్లు అక్కడ కూర్చొంటే నడుపుదామంటే , is this the way the House should go. మీరు దయచేసి కూర్చోండి. I am only appealing to you. అది తప్పు నర్సింహయ్యగారు, you are the party leader. Appeal to them.

(INTERRUPTIONS)

Let him appeal. What is this? ఇప్పుడు దయచేసి వినండి మీరు ఇక్కడికి వచ్చి కూర్చొన్న నా ప్రక్కకు వచ్చి కూర్చొన్న మిమ్ములను ఎవరు ఆపరు. కాని మీరు మాట్లాడేటప్పుడు చైర్ నుంచి అపీల్ చేసేటప్పుడు కనీస మర్యాద ఏమంటే ఎవరి సీట్లో వారు కూర్చోవాలి. ఆ తరువాత మీకు నచ్చకపోతే మీరు ఎక్కడైనా వచ్చి కూర్చొండి . ఆ తరువాత ఏమి యాక్షన్ తీసుకోవాలో తీసుకుంటారు. I am appealing to the Hon'ble Members to please go back to their seats. నేను చైర్ నుంచి రిపీటెడ్లీ అపీల్ చేయగా కూడా, you are not listening. This is not proper. నేను మీకు ఎందుకు అపీల్ చేస్తున్నాను అంటే you should be little sensitive to what I am trying to say. మీరు చెప్పారు మాది క్రమశిక్షణగల పార్టీ. Then go back to your seats. అందుకే మీ సీట్లలో కూర్చొండి. What is this? మీరు కూర్చొండి. Kindly go back to your seats. I am requesting you please. Let the House be in order.

శ్రీ ఎం .అబ్దుల్ గపూర్: అధ్యక్షా, ఒకసారి నర్సింహయ్యగారికి మైక్ ఇవ్వండి, మా బాధ చెప్పుకుంటాము.

(INTERRUPTIONS FROM MEMBERS, CPI(M) FURTHER CONTINUED)

మిస్టర్ స్పీకర్: అందుకే గపూర్‌సాబ్, మీ, మీ సీట్లలో కూర్చొండి, kindly understand. మీరు సభ అర్డర్లోకి తీసుకురావడానికి సహకరించండి. When the mike is given, Members should go back to their seats. మీరు దయచేసి రాజయ్యగారు మిగతా గౌరవ సభ్యులు మీ మీ సీట్లలో కూర్చొండి, మీ ఆందోళన అర్థం చేసుకొనే అపీల్ చేస్తున్నాను మీకు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మాది క్రమశిక్షణగల పార్టీ, మాకు అవమానం జరిగింది. ప్రభుత్వానికి అప్పీల్ చేసే దానికి ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారు ఇప్పుడు ఇక్కడకు వస్తే క్రమశిక్షణ కాదు, అక్కడ కూర్చొని వుంటే వుందా. మీరు చెప్పండి ఎట్లా? The minute you cross the line, it is over. Once you cross the podium, it is over. The minute you cross the line, it is over. Once you cross the podium, it is over. కొత్త ఏరియాస్ క్రియేట్ చేస్తే ఎట్లా అక్కడ ? Kindly understand.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఒక్క నిముషం టైమ్ ఇవ్వండి, వేరే ఏమి లేదు.

MR. SPEAKER : You will not heed the Chair's advice.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, క్రమశిక్షణ అంటే అపారమైన గౌరవం .

MR. SPEAKER : If you want to protest and go, you register your protest and leave. Yes you do that.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, దయచేసి చైర్ ఎడల అపారమైన గౌరవం ఉన్న వాళ్లం, మర్యాద ఎడల అపారమైన గౌరవం ఉన్న వాళ్లం . నేను అనేది ఏమంటే కనీసం ఆలోచించకుండా ఒక ఎంఎల్ఏ అనేది చూడకుండా కుటుంబ సభ్యులతో వుంటే కూడా అవమానపర్చి గంటన్నరసేపు ఆపిపెట్టడం ఎట్లా న్యాయం సర్? ఇప్పుడు రోశయ్యగారు ఎప్పుడో తీసుకుంటామని అంటున్నారు. ఎప్పుడో తీసుకుంటే ఇది ఎట్లా న్యాయం అవుతుంది?

SRI AKBARUDDIN OWAISI : This is a wrong precedent sir. When the mike is given, Members should go back. This is a wrong precedent. They are agitating and the mike is given. What is this?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ ప్రిసిడెంట్ ఉన్నది ఒవైసీ, ఈ ప్రిసిడెంట్ పెద్దలు రాజశేఖరరెడ్డిగారు మనం అంతా గౌరవం ఇచ్చినామయ్యా ప్రిసిడెంట్ వుంది మీకు ఏమి తెలియకపోతే మళ్లీ ఒకసారి చూడు.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, మీ ఫ్లోర్ లీడరు, మీ కోపరేషన్‌తో ఈ హౌస్ నడుస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు నేను అనేది సస్పెన్షన్ ఈ జ్ నాట్ పనిష్మెంటు.

MR. SPEAKER : I have gone on record and commented that it leads to a lot of indiscipline and it does not go with the decorum of the House. I requested. But they did not heed to my advice. Yes, Narasimhaiah Garu, now please complete.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను అనేది ఏమంటే ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఎటువైపు నుంచి చూసినాసరే.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI : It is not a healthy sign. It is not at all a healthy sign. Everybody will send their Members. It is a wrong precedent. I am addressing to you. I do not understand as to why he is so much agitated.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య చైర్ నుంచే కాక లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు, మీ కొలీగ్ ఫ్లోర్ లీడరు అపీల్ చేస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆయన బాధ వేరే వున్నది ఇది కాదు.

మిస్టర్ స్పీకర్: అవి అన్ని రాజకీయాలు వద్దు అండీ. ఇప్పుడు ఈ విషయం చెప్పండి. Yes you register your protest.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు నిండిన వాడు ఏడిస్తే, ఎండిన వాడు ఏడ్చినట్టు వున్నది. ఆయన నిండుగా వున్నాడు, మేము ఎండి ఏడుస్తున్నాము. నేను చెప్పేది ఏమంటే ఇప్పుడు ఉన్న పరిస్థితిలలో మేము అడిగేది ఒకటే. ఎంఎల్ఏను అన్ని రకాల అవమానపర్చినందుకు, పోలీసులు డిమోరల్ చేసినా, ఎన్ని రకాలుగా అవమాన పర్చినా ఎట్లా చేసినా ఊరుకోమా? వినండి సర్. 12వ తారీఖున దుమ్మగూడెం సంబంధించి ముఖ్యమంత్రిగారిని కలవడంకోసం 5 వేల మంది ప్రతినిధులకి 12వ తారీఖున పర్మిషన్ ఇచ్చారు.5 వేల మందిని కంట్రోల్ చేయకపోతే ఎందుకు ఈ ప్రభుత్వం? ఇది ప్రభుత్వం ఎట్లా అవుతుంది? నేను ప్రొటస్టు చేయడానికి కాదు, తమరి మాటను ఎప్పుడైనా జవదాటం .

SRI AKBARUDDIN OWAISI : We also do the same thing.

MR. SPEAKER : That is enough now. You made it very clear. మీరు అప్పీల్ చేయాలనే నేను మీకు మైక్ ఇచ్చానండీ. It is totally misused. మీకు సభలో అస్యూర్ చేయడం జరిగింది. I have made it very clear that legislative protection and executive protection are assured. What is that you want beyond that? ఇది కాక ఇంకా ఏమి కావాలో చెప్పండి, అన్ని చెప్పాము. దాంట్లో చెబితే,సభలో మీ ముందు కూర్చోబెట్టి ఈ విధంగా మాట్లాడడం, it does not go well with the dignity of the House. What is this? Now I request all the Members to go back to their seats. Enough on this. Please resume your seats. Now reply from the Government, by the Chief Minister. I request all the Members to go back to their seats.

శ్రీ నోముల నర్సింహయ్య: అద్యక్షా, అవమానం జరిగింది, ఇక్కడ కూర్చొన్నా ము.

ఉ.11.40

MR. SPEAKER : It does not go well with the dignity of the House. But when the Leader of the House is answering, I want all of you in your respective seats. Please go back. దయచేసి మీరు మీకు కేటాయించిన సీట్లలో కూర్చోండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER : If you do not want to, then I am sorry. If you do not want to cooperate with the Chair, I am sorry. The Business has to go on. The House has to move on with the agenda.

శ్రీ నోముల నర్సింహయ్య: మేము వద్దని అనలేదు సర్.

మిస్టర్ స్పీకర్: ఇంతసేపు మీరు హౌస్‌ను స్టాల్‌చేస్తే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది పోలీసు రాజ్యమా, ఇందిరమ్మ రాజ్యమా?

MR. SPEAKER: We have given protection. We have given assurance to the Hon'ble Members. But if you want to deliberately stall the House, I am sorry. I cannot. No. This is not proper.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రభుత్వం కావాలని ప్రజా ఉద్యమాలమీద దమనకాండ చేస్తున్నది.

MR.SPEAKER : From the Chair's side, and from the Government side also, assurance has been given. మీరు సంతృప్తి చెందకపోతే మీకు నిరసన తెలపటానికి కూడా అవకాశం ఇవ్వటం జరిగింది. The House has to go on. No, I am sorry. It is enough. Narasimhaiah Garu, either you register your protest or sit in your seat. Please, I am sorry. నేను మరొక్క సారి మీకు అప్పీలు చేస్తున్నాను. రాజయ్యగారు and other Members దయచేసి వెళ్లి మీకు కేటాయించిన సీట్లలో కూర్చోండి. Yes. I am sorry. I am appealing to Rajaiah Garu, I will not allow. Please go back to your seats.

శ్రీ నోములు నర్సింహయ్య: మూడు సంవత్సరాల క్రితం వారు ఇటువైపు కూర్చున్నప్పుడు ఏమైనదో చూశాము.

MR. SPEAKER: I have exhausted all my options. Further, I cannot do. Rajaiah Garu, I am totally satisfied as far as the legislative action is concerned. I have taken Legislative action. I have asked the Government also to initiate action. You can also move a privilege motion. You have so many options.

(INTERRUPTIONS CONTINUED)

Then it seems you are not serious. I am sorry. I am appealing for the last time to the Hon'ble Members to go back to their seats.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

SRI NOMULA NARASIMHAIAH : We are not disturbing. హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయటంలేదు. మేము ఇక్కడ కూర్చుంటాము, మీరు కావాలంటే హౌస్ ప్రొసీడింగ్స్ నడిపించుకోండి.

మిస్టర్ స్పీకర్: నేను మరొక్కసారి అప్పీల్ చేస్తున్నాను. దయచేసి మీకు కేటాయించిన సీట్లలో కూర్చోం డి. Otherwise, I will have to name you. I am appealing once again. Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

Minister for Finance & Legislative Affairs to move the motion for suspension.

శ్రీ డి. నరేంద్రకుమార్: మినిస్టర్‌గారికి తెలియకుండా ఇక్కడనుండి ఆర్డర్స్ ఎవరు ఇచ్చారు?

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది మీకు క్రొత్త కాదు. కనీసం ప్రజాస్వామ్యంలో హక్కులు ఉన్నాయా? ప్రజాస్వామ్యంలో దమనకాండే వారికి ముఖ్యమా? కనీసం 5,000 మందిని ఆపలేకపోతే మీరు ఆంధ్రరాష్ట్రంలో పరిపాలన ఏవిధంగా చేస్తారు?

శ్రీ కె. రోశయ్య: తమరు చేసిన విజ్ఞాపనేకాకుండా నేను, జానారెడ్డిగారు కూడా చెప్పాము. మరొక్క సారి రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ఏ రకమైన చర్యనైతే ఆశిస్తున్నారో ఆ రకమైన చర్య తీసుకువటానికి ప్ర భుత్వం సిద్ధంగా ఉన్నది. వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి 24 గంటలలోపు చర్య తీసుకుంటారు. ప్రివిలేజ్ మోషన్ క్రింద స్పీకర్‌గారు కూడా అనుమతిస్తామన్నారు కాబట్టి శాసనసభ తరపునుండి కూడా ఆ రకమైన చర్య తీసు కోవచ్చు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: పోలీసులను సస్పెండ్ చేయటానికైతే ఆలోచిస్తున్నారుగాని సభనుండి మెంబర్స్‌ను సస్పెండ్ చేయటంలో ఏమాత్రం ఆలోచించటంలేదు.

## ప్రభుత్వ తీర్మానము

## సి.పి.ఐ.(ఎం.) పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ శాసన పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె. రోశయ్య: గత్యంతరం లేని పరిస్థితులలో, సభా కార్యక్రమాలను సజావుగా నడిపించవలసిన అవ సరం ఉన్నది కాబట్టి, Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

1. Sri Abdul Gafoor,M.
2. Sri Lakshmana Murthy, K.
3. Sri Narasimha, M.
4. Sri Narasimhaiah, Nomula
5. Sri Rajaiah, Sunnam
6. Sri Ranga Reddy, J.
7. Sri Venkata Narasaiah, K.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

Sri Abdul Gafoor,M.
Sri Lakshmana Murthy, K.
Sri Narasimha, M.
Sri Narasimhaiah, Nomula
Sri Rajaiah, Sunnam
Sri Ranga Reddy, J.
Sri Venkata Narasaiah, K.

(Pause)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

(“పోలీసు రాజ్యం, నశించాలి”, ”పోలీసు జులుం, నశించాలి” అని ఈ సందర్భంగా సి.పి.ఐ.(ఎమ్)పార్టీకి చెందిన శాసనసభ్యులు నినదించారు)

MR. SPEAKER : I now request the Hon’ble Members who have been named to kindly leave the House. Members who have been named are asked to leave the House. Please leave the House.

(ఈ దశలో గౌరవ సభాపతి అనుమతితో సభలోకి ప్రవేశించిన మార్షల్స్ పోడియంవద్ద ఉన్నటువంటి సి.పి.ఐ.(ఎమ్) పార్టీ గౌరవసభ్యులను సభనుండి వెలుపలికి తీసుకెళ్లారు)

(At that stage, Members belonging to TDP rushed to the podium and started raising slogans)

(ఈ సందర్భంగా పోడియంవద్ద ఉన్నటువంటి టి.డి.పి. పార్టీకి చెందిన గౌరవసభ్యులు “ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, నియంత రాజ్యం”, ”సభ్యులు లేకుండా సభనడుపుకుంటున్న ప్రభుత్వం, షేమ్, షేమ్”, ”సభ్యులు హక్కులు హరిస్తున్న ప్రభుత్వం, షేమ్, షేమ్”, ”ఎమ్.ఎల్.ఎ.ల హక్కులను కాపాడలేని ప్రభుత్వం, షేమ్, షేమ్”, ’’గిరిజన శాసనసభ్యుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వం, షేమ్, షేమ్” అని నినదించారు.)

MR. SPEAKER : Minister for Finance & Legislative Affairs to move the motion for suspension.

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

1. Smt. Aruna Padala
2. Sri Atchannaidu, K.
3. Sri Balarama Krishna Murthy, Karanam
4. Sri Dayakar Rao, Errabelli
5. Sri Harishwar Reddy, K.

6. Sri Jayaprakash, T.
7. Sri Jogulu, K.
8. Smt. Lalitha Kumari, L.
9. Sri Manohar, A.S.
10. Sri Mohana Rao, K.
11. Sri Narayanaswami Naidu, P.
12. Sri Narendra Reddy, V.
13. Sri Narendra Kumar, D.
14. Sri Satyanarayana Murty, Ch.
15. Smt. Sridevi, A.
16. Sri Srivenkateswara Rao, Kodali
17. Sri Subbarayudu, Kothapalli
18. Smt. Sujatha, P.
19. Sri Uma Maheswara Rao, D.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

Smt. Aruna Padala
Sri Atchannaidu, K.
Sri Balarama Krishna Murthy, Karanam
Sri Dayakar Rao, Errabelli
Sri Harishwar Reddy, K.
Sri Jayaprakash, T.
Sri Jogulu, K.
Smt. Lalitha Kumari, L.
Sri Manohar, A.S.
Sri Mohana Rao, K.
Sri Narayanaswami Naidu, P.
Sri Narendra Reddy, V.
Sri Narendra Kumar, D.
Sri Satyanarayana Murty, Ch.
Smt. Sridevi, A.
Sri Srivenkateswara Rao, Kodali
Sri Subbarayudu, Kothapalli
Smt. Sujatha, P.
Sri Uma Maheswara Rao, D.

(Pause)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

MR. SPEAKER : I request all the Hon'ble Members who have been named to leave the House. Members who have been named are asked to leave the House. Please leave the House.

(ఈ దశలో గౌరవ సభాపతి అనుమతితో సభలోకి ప్రవేశించిన మార్షల్స్ పోడియంవద్ద ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులను సభనుండి వెలుపలికి తీసుకెళ్లారు)

ఉ.11.50

డా.జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): స్పీకర్ సర్, ఒక ప్రక్క శాసన సభ సమావేశాలు జరుగుతున్న సమయంలో సిపిఎం పార్టీ వారు ఒక ప్రాజెక్టు విషయంలో, దానికి నిధుల కేటాయింపుల విషయంలో అనుమతి తీసుకొని అక్కడి నుండి ఇక్కడికి వస్తున్న సందర్భంగా పోలీసు అధికారులు ఒక శాసనసభ్యుని పట్ల దురుసుగా వ్యవహరించటం, అఘాయిత్యం చేయటం అప్రజాస్వామికం. ప్రభుత్వం యొక్క దమన నీతి, ప్రభుత్వం ప్రతిపక్షాల పట్ల వ్యవహరించే తీరుతెన్నుల గురించి, ఎంత దురుసుగా వ్యవహరిస్తున్నదో అనే దాని గురించి ఈ సంఘటన ద్వారా తేటతెల్లమవుతున్నది. కనీసం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భలో అయినా అధికార యంత్రాంగం పోలీసు శాఖ కాని, రెవిన్యూ శాఖ కాని ఏ శాఖ వారైనా శాసనసభ్యుల పట్ల మర్యాదగా వ్యవహరించకపోవటం, తద్వారా శాసన సభ్యులు శాసన సభలో పాల్గొనలేకపోవటం వలన ఈ రోజు ఎంతో సమయం వృథా కావటం జరిగినందువల్ల ఇందుకు పభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరమున్నది. కనీసం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈ సంఘటన పట్ల మా టిఆర్ఎస్ శాసన సభా పక్షాన మా నిరసన వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, సున్నం రాజయ్యగౌరవ శాసనసభ్యులు. నిన్న వారు తమ భార్యా, కుటుంబంతో కలిసి హైదరాబాదుకు వస్తున్న సందర్భంలో రెండు, మూడు సార్లు వారిని పోలీసులు ఆటంకపరచటమనేది ఒక రకంగా శాసనసభ్యుని ప్రివిలేజ్‌కు భంగం కలగించినట్లుగా విదితమవుతున్నది.ఇది అమానుషం. ఇలాంటి బాధాకరమైన చర్యలు జరగకూడదు. పోలీసు యంత్రాంగం ఇట్లాంటి మితిమీరిన చర్యలు చేపడుతున్న తరుణంలో హోం శాఖ మంత్రి గారు కూడా చెప్పారు. ఏదైనా సీరియస్‌గా ఇట్లాంటి చర్యలు చేపట్టకుండా వారిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంది. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. మంత్రి గారు ఉదయం నుంచి చెబుతున్నారు. మేం పరిశీలన చేస్తామని చెప్పారు. ఏమైనా సీరియస్‌గా చర్యలు తీసుకోవాలి. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు అలాంటి సంఘటనలు జరగడమనేది, సిటింగ్ మెంబర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీయ అసభ్యకరంగా ఉంది కాబట్టి దీనిపై మా నిరసన వ్యక్తం చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, the incident that had happened, on behalf of my party, I would like to lodge our protest in that because even if an M.L.A. is arrested also, the Court allows the legislator to come and attend the House. But here, the police was stopping the legislator who is coming to Hyderabad to attend the Assembly Session. It clearly shows the high handedness of the police officials and therefore, action should be taken against those officials. I would also like to tell you and ask you one thing. We are the elected representatives of people. I would like to know as to what is the protocol of a legislator. Wherever we go and wherever we meet any police officials, we are not being given that sort of respect that we are entitled to. Nobody knows as to what is the protocol of a legislator.

Speaker Sir, one more thing. Whenever Members agitate and after their agitation, when the mike is given to the leader of those Members; the Members are requested and the Members automatically go back to their seats. But Sir, the Members who are sitting here are agitating even though their leader was given the mike. I requested you to please disconnect the mike and request the Members to go back to

their seats. But that does not mean that we are against the CPI (M) Party's agitation. Every Party has the right. But it is a very wrong precedent and this would be adopted by other parties as well. Members will come to the podium and sit there and their leader will enjoy the mike at his seat. This is very sad indeed. I think this should not happen.

Once again, I would like to reiterate that MLAs. should be given proper respect by the police officials. You are the Speaker of the House. You should also say as to what is the protocol that is being enjoyed by the elected representatives. The Police should give that respect to the MLAs. We are not getting that respect anywhere in the State. Even when we try to contact them over phone, there will not be any response. So also, when we go and meet them, there is no respect for us.

MR. SPEAKER : You are aware of the protocol guidelines. They are being issued from time to time. There are well established guidelines. If at all, at any point of time, when this protocol is violated; the Member is entitled to give me a privilege notice basing on which the matter will be examined and necessary action will be taken. As far as Mr.Rajaiah's incident is concerned, today, legislative action as also the executive action are initiated. These are the established practices which will continue and once again, I reiterate also that the Members will be given a copy of book pertaining to the protocol to be extended to Hon'ble Members. A copy will be circulated to all the Members. It clearly says as to what are the courtesies to be extended to MLAs.; what the established norms which we need to follow and they need to follow.

SRI AKBARUDDIN OWAISI : I read and searched the whole book to know as to what is meant by protocol? But I could not get it. That is the reason as to why I am requesting you. Please give us the details as to the protocol that we are entitled to.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): స్పీకర్ సర్, ప్రొటోకాల్‌కు సంబంధించినంతవరకు చాలా జిఒలున్నా అవి ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ కావటం లేదనే భావన అటు శాసనసభ్యులందరిలోనూ, ఇటు ప్రివిలేజ్ కమిటీ సభ్యుల్లోనూ ఉంది కాబట్టి ఈ మధ్య ప్రివిలేజ్ కమిటీ పోలీసు డిపార్ట్‌మెంటు వారిని, ఛీఫ్ సెక్రటరీ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ తదితరులందరినీ సమావేశానికి పిలిపించి ప్రొటోకాల్‌కు సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా చర్చించిన తరువాత కొత్తగా వారు ఒక జిఒ ఇష్యూ చేయటం జరిగింది. శాసనసభ్యులకు ఏవిధమైన గౌరవం ఇవ్వాలి. పోలీసు డిపార్ట్‌మెంట్ కాని, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ కాని ఇంక్లూడింగ్ కేబినెట్ మినిస్టర్స్...... వాళ్లు రెప్రజెంటేషన్ చేస్తే ఏవిధంగా సమాధానమివ్వాలనే దానిగురించి, మానిటరింగ్ సెల్ పెట్టమనేదానిగురించి, రెవిన్యూ సెల్ పెట్టమనే దానిగురించి, ఒకవేళ వారు టెలిఫోన్ చేస్తే మీటింగ్‌లో ఉన్నా కర్టెసీగా ఇన్‌ఫామ్ చేసి టైం ఫిక్స్ చేయాల్సిన అవసరముందని ఎలాబరేట్‌గా, డీటెయిల్డ్‌గా ఒక రిపోర్ట్ ప్రివిలేజ్‌కమిటీ తరఫున సబ్మిట్‌చేయటం జరిగింది. దాని మీద ప్రభుత్వ అధికారులతో చర్చించి గవర్నమెంట్ కొత్తగా ఒక జిఒ ఇష్యూ చేశారండీ .... అందువల్ల నేను మనవి చేసేదేమంటే ఆ జిఒ కాపీలను శాసనసభ్యులందరికీ సర్క్యులేట్ చేయించాలని తద్వారా ప్రొటోకాల్‌కు సంబంధించిన నియమనిబంధనలు శాసనసభ్యులందరికీ తెలిసే అవకాశముంటుంది. We have safeguarded the interests of MLAs. This is what I wanted to inform to the House.

SRI AKBARUDDIN OWAISI : A strong message should go.

MR. SPEAKER : We will implement it. That is enough. The very fact that the matter has been discussed here and also copies of the protocol courtesies will be circulated to the Members itself reiterates the stand of the Chair that protocol has to be

followed and it has to be maintained. Both the Legislative and the Executive are involved in this. We will circulate that copy Venkat Reddy Garu. ప్రోటోకాల్ విషయంలో శాసనసభ్యులకు ఉన్న హక్కులు, అధికారాల గురించి, వారికి ఉన్న ప్రొటొకాల్ విషయంలో వయొలేషన్ జరిగితే ప్రివిలేజ్‌కమిటీకి నోటీస్ ఇవ్వమని చెప్పటం జరిగింది. ఆ కాపీలు సభ్యులకు సర్క్యులేట్ చేయిస్తాము.

12.00 Noon/grr/rss

మిస్టర్ స్పీకర్ : ప్రొటోకాల్‌కు సంబంధించిన కాపీలను గౌరవసభ్యులందరికీ సర్క్యులేట్ చేస్తారు .

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన ఒకరిద్దరు అధికారులను సస్పెండ్ చేస్తే అప్పుడు మిగతా అధికారులందరికీ భయం ఉంటుంది సార్ . జీ.ఓ .లు చాలా వచ్చాయి గాని ఇంప్లిమెంటు కావడం లేదు.

MR.SPEAKER : As far as protocol is concerned, there are clear-cut guidelines issued through the General Administrative Department (GAD). A copy of that will be once again re-circulated to all the Hon'ble Members. Now, the Hon'ble Chief Minister would reply to the Debate on the Motion of Thanks to the Address of the Governor.

## గవర్నరు గారి ప్రసంగముపై ధన్యవాదములు తెలిపే తీర్మానముపై –చర్చ (కొనసాగింపు) ముఖ్యమంత్రి గారి సమాధానం

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ 12 వ శాసనసభకు నాలుగోసారి గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్నాం . మొట్టమొదట గవర్నర్‌గారికి ధన్యవాదాలు తెలపాలి, కారణం– వారు శాసనసభకు మంచి ప్రసంగం ఇచ్చారు. మంచి ఆలోచనలు రేకెత్తించే ప్రసంగం అది. ప్రారంభంలోనే వారు ఒక మంచి మాటన్నారు. ప్రజాస్వామ్యమంటే కేవలం నిర్ణీత కాలంలో ఎన్నికలు జరపడమే కాదు, ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలకు రావలసింది కేవలం రాజకీయపరమైన స్వాతంత్ర్యం మటుకే కాదు, రాజకీయ స్వాతంత్ర్యంతోబాటు తప్పనిసరిగా కావలసింది ఆర్థికపరమైన స్వాతంత్ర్యం . Poverty eradication అన్నది చాలా అవసరం . దారిద్ర్యం నుంచి బయటపడవలసిన అవసరం సామాన్య ప్రజలకు పూర్తిగా వుంది. స్వాతంత్ర్యం వచ్చిన 60 సంవత్సరాల తర్వాత కూడా ఇంకా చదువు లేనివారు, చదువు రాని వారు రాష్ట్రంలో ఉన్నారంటే సమాజానికే మచ్చ. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వాలు చాలా కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది. సమాజంలో అట్టడుగున వున్న వారిని పైకి తీసుకరావలసిన అవసరం వుంది. విద్య లేని వారికి విద్యను అందించవలసిన అవసరం వుంది. ప్రతి ఒక్కరికీ కావలసిన కనీస అవసరాలు తీర్చడా నికి కార్యక్రమాలు చేపట్టాలి. ఇవన్నీ చేసుకుంటూ, ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిలోకి తీసుకెళ్లాలని గవర్నర్ గారు చేసిన ప్రసంగం నిజంగా అభినందించదగ్గది.

అధ్యక్షా, ఈ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొన్న చాలామంది నాయకులు, ప్రతిపక్ష నాయకులు, లేకపోతే మరికొన్ని ఇతర పక్షాల నాయకులు – ఈ ప్రసంగానికి దశ, దిశ లేదని చెప్పి చాలా ప్రధా నంగా అనడం విన్నాం . ఈ ప్రసంగానికి దశ లేదని ఏ ఒక్కరైనా అంటే మరి దశ అంటే ఏమిటో దానికి వారే నిర్వచనం చెప్పాలి. This is an absolutely focussed speech delivered by the Governor. ప్రజా

స్వామ్యంలో ప్రభుత్వం అంటే ఏమిటి? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలేమిటి? ప్రభుత్వానికి వచ్చే ఆదాయాలేమిటి? ఆ ఆదాయాన్ని ఏవిధంగా ఖర్చు పెట్టాలనే అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం వల్ల ప్రజల యొక్క జీవన స్థితిగతులను మార్చడానికి అవకాశం పూర్తిగా ఉంటుంది. ప్రభుత్వం తీసుకునే various initiatives ద్వారా, ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలయొక్క స్థితిగతులను మార్చడానికి అవకాశం ఉంటుంది. అటువంటి దశ, దిశ నిర్ధేశించేదే ఈ గవర్నర్‌గారి ప్రసంగం . ప్రజల దగ్గర నుంచి పన్నుల రూపేణా వసూలు చేసిన డబ్బులు ఏవిధంగా ఖర్చు పెడుతున్నాం, ఏఏ రంగాలలో ఖర్చు పెడుతున్నాం, ఖర్చు పెట్టే చోట సక్రమంగా ఖర్చు చేయడం జరుగుతోందా లేదా, ఆ ఖర్చు పెట్టే కార్యక్రమంలో కొంత ఇనిషియేటివ్ తీసుకుని, కొన్ని ఇన్నోవేషన్స్‌తో, కొత్తకొత్త ఆలోచనలతో మనం కొన్ని నిధులు ఖర్చు పెడితే, బ్యాంకుల ద్వారా మరి కొన్ని నిధులు సమకూర్చుకుని వాటిని పేద ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగించాలనే వివిధ రకాల ఆలోచనలతో ప్రభుత్వం ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుంది. మేము అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలవుతోంది. ఇది నాలుగో ప్రసంగం, ఈ మూడు సంవత్సరాలలో మేము చేసిన కార్యక్రమాలు, ఈ ప్రభుత్వం తీసుకున్న విధానాలు చూసి, దశ దిశ వుందో లేదో దయచేసి ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయాలని, ప్రతి చోటా ఒక్కొక్క ఎకరాన్ని వెతికి, ఎక్కడెక్కడైతే సేద్యపునీరు ఇవ్వగలుగుతామో అటువంటి ప్రతిచోటా కావలసినంత నీరు ఇవ్వాలని, అవసరమైన చోట స్టెబిలైజేషన్ చేయడానికి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టాలని, సేద్యపు నీటికి సంబంధించి నూటికి నూరు శాతం ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయాలన్నది ఈ ప్రభుత్వం యొక్క విధానం . అలాగే రాష్ట్రంలో ఉన్న పేద మహిళలకు ఇందిరా క్రాంతి పథం ద్వారా పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాం . ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు బ్యాంకులు, 11, 12శాతానికి ఇచ్చేవి, అదే బ్యాంకులు యుపిఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత 9 శాతానికే ఇచ్చినా కూడా తిరిగి కట్టడానికి పేద మహిళలకు ఇబ్బందే . గ్రామాలలో పేదవారు వ్యాపారస్తుల దగ్గర రూ. 2లు, రూ . 3 ల వడ్డీకి అప్పులు తెచ్చుకుంటే వారి సంపాదన అంతా వడ్డీలు కట్టడానికే సరిపోతుంది . తొమ్మిది శాతానికి రుణాలు ఇచ్చినా ఆ పేదవారికి కట్టడానికి ఇబ్బందే, కారణమేమంటే, గొర్రెలు, బర్రెలు పెంచుకుంటూ, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వీరికి నెలకు వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. వారికి వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం మళ్లీ వడ్డీకే పోతే మిగిలేది ఎంత? ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేయాలంటే పెట్టుబడి ఉండాలి. ఆ పెట్టుబడులు సరసమైన వడ్డీ రేట్లకు లభింపజేసేదే ఈ పావలా వడ్డీ కార్యక్రమం . బ్యాంకులు 9 శాతం వడ్డీకి మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇచ్చినపుడు వారు సక్రమంగా కడితే, వారు ఏమాత్రం ఆలస్యం లేకుండా తిరిగి కట్టవలసిన డబ్బు సరైన సమయంలో కడితే, ఆ 9 శాతంలో 6శాతం మహిళలకు వెనక్కి ఇప్పించే కార్యక్రమం ఈ పావలా వడ్డీ కార్యక్రమం . ఈవిధంగా చేస్తున్నందువల్ల సక్రమంగా, సరైన కాలంలో బ్యాంకులకు తిరిగి చెల్లించాలని, కరెక్టుగా చేయాలనే ఆలోచన మహిళలకు వచ్చింది. ఈరోజు అందుకే 99 శాతానికి పైగా రికవరీస్ ఉంటున్నాయి. ఈవిధంగా రికవరీస్ బాగా ఉంటున్నాయి కాబట్టే ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా రుణాలు ఇస్తామని బ్యాంకర్స్ ముందుకు వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలకు ఇప్పించిన రుణాలు మొత్తం రూ. 700 ల కోట్లయితే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రూ. 1120కోట్లు, రెండో సంవత్సరంలో రూ. 2200 కోట్లు, ఈ సంవత్సరం రూ. 3500 కోట్లు దాటుతోంది. వచ్చే సంవత్సరం రూ. 5000 కోట్లకు పెరుగుతుంది. ఆ లెవెల్లో పెరిగే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇది ఒక డైరెక్షన్ . పావలా వడ్డీకి సంబంధించి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కేవలం

రూ. 70 కోట్లు, 100 కోట్లు, 150 కోట్లయినా, ఆవిధంగా సబ్సిడీ ఇవ్వడం మూలంగా బ్యాంకుల ద్వారా చాలా డబ్బు పేద ప్రజలకు చేరేటట్లు చేసి, వారు ఆ డబ్బు ద్వారా వ్యాపారమో, మరొకటో చేసి వారు పది రూపాయలు సంపాదించుకునే విధంగా చేసే కార్యక్రమం ఇది. These are all called innovative activities. ఇంతకు ముందెన్నడూ ఆలోచించని విధంగా, కొత్త తరహాలో ఆలోచన చేసి వాళ్లు ఏదో ఒక విధంగా సాధికారత పొందాలని, కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో చేసే కార్యక్రమాన్నే పావలా వడ్డీ కార్యక్రమం , ఇందిరాక్రాంతి పథం అంటున్నాం .

మ.12.10

ఇదొక ఫోకస్డ్ అప్రోచ్ . సాచురేషన్ కన్‌సెప్ట్. గడచిన 20, 30 సంవత్సరాలుగా ఇళ్లు కడుతూనే ఉన్నాము. పెన్షన్లు ఇస్తూనే ఉన్నాము. ఏగ్రామానికి, ఏపార్టీకి చెందిన నాయకుడు ఎక్కడికి వెళ్లినా ముందుగా ముసలి, ముతక, వితంతువులు, వికలాంగులు ముందుకు వచ్చి ఏదో ఒక విధముగా పెన్షన్లు ఇప్పించమని అడిగేవారు. టిడిపి గవర్నమెంట్‌లో వితంతువులకు రు.50లు, వికలాంగులకు రు.75లు ఇచ్చేవారు. కొంతమంది మాకు ఇళ్లు లేవని తలదాచుకోవడానికి ఇల్లు లేదని, వర్షాలు వస్తే గుడిసెలు కారిపోతున్నాయని, పాములు తేళ్లు వస్తున్నాయని, మాకు ఇల్లు కట్టించే ఏర్పాటు చేయించమని అనే వారు. ఎన్ని ఇళ్లు కట్టించినా పూర్తి కావడం లేదు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇళ్లకంటే మేము అధికారంలోని వచ్చిన తరువాత, వారి కంటే రెట్టింపు, 250 శాతం కట్టినా చాలడం లేదు. ఇంకా 30 నుండి 35 శాతం మంది ఇళ్లు లేనివారు ఈ రాష్ట్రంలో ఉన్నారు. ఇంకా 60 లక్షల కుటుంబాల వారు ఇళ్లు లేని వారున్నారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత సగటున ఆరు లక్షల ఇళ్లు కట్టాము. మరో మూడు సంవత్సరాలలో 24 లక్షల ఇళ్లు కట్టినా ఇంకా ఇళ్లు లేని వారి సంఖ్య 35 లక్షలు ఉంటాయి. కాబట్టి దీనికి శాశ్వతమైన పరిష్కారం కావాలి. కనీసం ఈ మూడు సంవత్సరాలలో అయినా ఇళ్లు లేని పేదవారికి ఇళ్లు నిర్మించే కార్యక్రమం జరగాలి. ఏ గ్రామానికి ఏ ఒక్క నాయకుడు వెళ్లినా, మీ గ్రామంలో ఇళ్లు లేని వారు ఎవరైనా ఉన్నారా? అంటే ఏఒక్క చేయి లేవకుండా చేసే కార్యక్రమము ఇందిరమ్మ కార్యక్రమంలో చేయాలి. ఆ ఆలోచనతో మూడవ భాగం గ్రామంలో మూడవ భాగం మున్సిపల్ వార్డులను ఇందిరమ్మ వార్డులుగా తీసుకొని వాటిలో కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్డి, కరెంటు ఉండేలా ప్రతి ఇందిరమ్మ గ్రామాలలో మంచినీటి సరఫరా పూర్తిగా చేసే కార్యక్రమము ఇది. 1500 కంటే ఎక్కువ జనాభా ఉన్న ఇందిరమ్మ గ్రామాలకు తారు రోడ్డు, 500 కంటే ఎక్కువ మంది ఉన్న హ్యాబిటేషన్లుకు మట్టి రోడ్డు, గ్రామాలలో స్కూల్సు బిల్డింగ్సుకు మౌలికసదుపాయాలు కల్పించే కార్యక్రమం చేయడం . ఒక ఫోకస్డ్ అప్రోచ్‌తో చేసే కార్యక్రమం ఈసంవత్సరం చేస్తున్నాము. వచ్చే సంవత్సరం ఇంకొక మూడవ భాగం, పై వచ్చే సంవత్సరం ఇంకొక మూడవ భాగం చొప్పున అందరికీ పూర్తిగా ఇళ్లు ఇవ్వాలని చూస్తున్నాము. ఏ పార్టీకి సంబంధించిన వారు శాసనసభ్యులైతే శాసనసభ్యుల కోటలో, వారికి ఎవరు ఓట్లు వేశారో చూసుకొని వారికి మాత్రమే చేసిన కార్యక్రమాలు ఇంతకుముందు జరిగాయి. వాటి నుండి కొత్తగా వచ్చినదే ఇందిరమ్మ కార్యక్రమము. ఇటువంటి కార్యక్రమాలే దశ దిశ. ఇంతకంటే దశ, దిశ ఏమి ఉంటుంది? చాలామంది మాట్లాడినప్పుడు మేము ఉన్న డబ్బులన్నీ సేద్యపు నీటి రంగానికి ఖర్చు పెడుతున్నామని, మిగిలిన రంగాలకు ఖర్చు పెట్టడం లేదని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెల్ఫేర్ చాలా కుంటు పడిందని చెప్పారు. ముఖ్యమైన ఏడెనిమిది రంగాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టింది, మేము అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టింది చెబుతాను. ఇరిగేషన్‌కు సంబంధించి టిడిపి చివరి మూడు సంవత్సరాలలో వరుసగా రు.1376 కోట్లు, రు.1565 కోట్లు, రు.1764 కోట్లు ఖర్చు పెడితే, మేము

అధికారంలోకి వచ్చిన తరువాత  మూడు సంవత్సరాలలో వరుసగా  రు.3469 కోట్లు, రు.6690 కోట్లు, రు.10041 కోట్లు ఖర్చు పెట్టాము.   ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల   సంక్షేమానికి సంబంధించి తక్కువ చేస్తున్నామని అన్నారు.   సంక్షేమానికి సంబంధించి టిడిపి వారు చివరి మూడు సంవత్సరాలలో రు.1255 కోట్లు, రు.1293 కోట్లు, రు.1752కోట్లు ఇచ్చారు.  చివరి సంవత్సరంలో ఇచ్చిన దానిలో చాలా వరకు కోటి వరాలు, పెన్షన్సుకు  ఎక్కువ కేటాయించడం జరిగింది. మేము  వచ్చిన తరువాత రు.1670 కోట్లు, రు.2206 కోట్లు, రు.3388 కోట్లు ఇచ్చాము.  ఇళ్ల నిర్మాణానికి సంబధించి  టిడిపి వారు రు.456 కోట్లు, రు.424 కోట్లు, రు.721 కోట్లు అయితే మేము రు.900 కోట్లు, రు.684 కోట్లు, రు.1824 కోట్లు ఇచ్చాము.  వచ్చే సంవత్సరం ఎంత ఖర్చు పెడుతున్నామో ఇంకా నాలుగైదు రోజులలో రోశయ్యగారు  19వ తేదిన చెబుతారు.  హౌసింగ్‌కు సంబంధించి  ప్రతిపక్ష సభ్యులు  మాట్లాడుతూ 20 లక్షల ఇళ్లు కట్టాలంటే  రు.5వేల కోట్లు కావాలని ఎక్కడ నుండి తెస్తారని అడిగారు.  దానికి జవాబు రోశయ్యగారు 19వ తేదిన చెబుతారు.  విద్యకు సంబంధించి  టిడిపి వారు   ఖర్చు పెట్టింది వరుసగా రు.3693 కోట్లు , రు.3815కోట్లు, రు.4316 కోట్లు అయితే మేము రు.4361 కోట్లు, రు.5025 కోట్లు, రు.6693 కోట్లు, వైద్యానికి సంబంధించి టిడిపి వారు రు.1394 కోట్లు, రు.1384 కోట్లు, రు.1452కోట్లు   అయితే మేము ఖర్చు పెట్టింది రు.1492 కోట్లు, రు.1623కోట్లు, రు.2113కోట్లు,   అలాగే బియ్యానికి సంబంధించిన సబ్సిడీ  టిడిపి వారు  రు.454 కోట్లు, రు.242కోట్లు, రు.340 కోట్లు అయితే మేము  రు.499కోట్లు, రు.541 కోట్లు, రు.720 కోట్లు ఇవ్వడం జరిగింది.  మేము వారికంటే ఎక్కడ తక్కువ  ఖర్చు పెట్టామో చెప్పండి.  వ్యవసాయానికి సంబంధించి వారు రు. 794కోట్లు, రు.907కోట్లు, రు.1240కోట్లు  అయితే  మేము రు.1764 కోట్లు, రు.1326కోట్లు రు.1788 ఖర్చు పెట్టడం జరిగింది.  అలాగే ప్రతిదానిలో ఏ ఒక్క చోట కూడా తక్కువ చేశామని అనడానికి లేదు.  వారు ఖర్చు పెట్టిన దానిలో ఏ ఒక్క రంగంలో తక్కువ చేయడం లేదు.  మా ఉద్దేశ్యము లిబరలైజేషన్ వల్ల, సంస్కరణల వల్ల, సరళీకృత  ఆర్థికవిధానాల వల్ల వస్తున్న అదనపు ఆదాయాన్ని గ్రామాలలో పట్టణాలలో ఉన్న పేద ప్రజలకు చెందాలి.

మ.12.20

ఆ సంస్కరణలనేవి పూర్తిగా మానవీయతా కోణంలో చూసి అమలుపరచాలి.  రాష్ట్రం పెరుగుతుంది, దేశం పెరుగుతుంది, దేశంలో ఆర్థిక పెరుగుదల రేటు వచ్చింది.  ఏ ఒక్కరికి  అది మేలు చెయ్యడం లేదు. ఆ పెరుగుదల  సమాజంలో అట్టడుగున ఉన్న వాడికి చెందుతుందా లేదా, వాడి జీవితం బాగుపడుతుందా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా ఆలోచించాలి. I will  quote John Kenedy's quotation " If a free society cannot take care of millions who are poor, we cannot protect the few who are rich."  లక్షలాది, కోట్లాది మంది బీద వారి గురించి, వాళ్ల యోగక్షేమాల గురించి  ఒక డెమాక్రటిక్ సొసైటి  if it cannot take care of them, they will not be also able to take care of the few rich .. ఎప్పుడూ కూడా ఆలోచన చెయ్యవలసిన అవసరం ఉంది.  మనకు స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు అయ్యింది. స్వాతంత్ర్యం  వచ్చినప్పటి నుండి  మనం బాగానే అబివృద్ధి చెందాము.  ఎన్నో రంగాలలో  అబివృద్ధి పథంలో ముందుకు వచ్చాము.  ఆహార భద్రతలో, వ్యవసాయ రంగంలో, పవర్ రంగంలో ఈ విధంగా చాలా రంగాలలో ముందుకు వచ్చాము. అట్లాగే వ్యవసాయ ఉత్పత్తిలో, స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పర్ హెక్టార్ అఫ్ ప్యాడీకి కేవలం వెయ్యి కేజిల ఉత్పత్తి ఉండేది.  ఈరోజు 3500 కేజీల ఉత్పత్తి అయ్యింది.  లిట్రసీలో ఇవ్వాళ అరవై శాతానికి వచ్చాము.   అంతో ఇంతో బాగు పడ్డాము.   కాని, పూర్తిగా మనం అనుకున్నంత పెరగలేకపోయాము. సాధించుకోవలసింది సాధించుకోలేకపోయాము.

అధ్యక్షా, వచ్చే మాసం చివరికల్లా టెంత్ ప్లాన్ పీరియెడ్ అయిపోతుంది. పదవ పంచవర్ష ప్రణాళిక పూర్తవుతుంది. దేశం యొక్క పరిస్థితి, మన పరిస్థితి చూస్తే, 8,9,10 పంచవర్ష ప్రణాళికలలో అంటే గడచిన 17 సంవత్సరాలలో దేశం యొక్క సగటు పెరుగుదల రేటు కంటే మన రాష్ట్రం యొక్క పెరుగుదల రేటు తక్కువగా ఉంది. పదవ పంచవర్ష ప్రణాళిక విషయానికి వస్తే కంట్రీస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ యొక్క పెరుగుదల రేటు 7.5 ఉంటే, మన రాష్ట్రం యొక్క పెరుగుదల రేటు 6.8 శాతం ఉంది. ఈ సంవత్సరానికి వస్తే, ఇంకా ఫైనల్ ఫిగర్స్ రాలేదు. అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయి. ఈ సంవత్సరానికి వస్తే దేశం యొక్క డొమెస్టిక్ ప్రొడెక్ట్ జాతీయ స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు 9.2 శాతం ఉంటే మన రాష్ట్రంలో ఆ పెరుగుదల రేటు కేవలం ఏడున్నర శాతం ఉంది. చాలా తక్కువగా ఉంది. 1.7% lower than the national growth rate. దీనికి కారణం మనం ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. ఇటువంటి పరిస్థితుల నుండి బయట పడడానికి ఏ రకమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. It is a serious concern for us. దేశంలో సగటున పరిస్థితి, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు ఇటువంటి రాష్ట్రాలే కాదు. యు.పి, బీహార్ వంటి రాష్ట్రాలను కూడా కలుపుకుని చూస్తే, వచ్చే దేశ average కంటే తక్కువగా ఉన్నాము. కొంత దూరం పోయి ఆలోచన చేస్తే 7వ పంచవర్ష ప్రణాళికలో 1987 వ సంవత్సరం నుండి 1992 వ సంవత్సరం వరకు రాష్ట్ర స్థూల ఉత్పత్తి యొక్క పెరుగుదల రేటు 7.45 శాతం ఉంది. ఆరోజున దేశం యొక్క స్థూల ఉత్పత్తి పెరుగుదల రేటు 6 శాతం మాత్రమే ఉంది. 1987 వ సంవత్సరం నుండి 1992 వ సంవత్సరం వరకూ మన కంటే నేషనల్ పెరుగుదల రేటు చాలా తక్కువగా ఉంది. ఆ రోజున ఇంత పెరుగుదల రేటు మన రాష్ట్రానికి రావడానికి కారణం ఏమిటంటే, మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రం. వ్యవసాయానికి ఇతరత్రా రంగాలకు సంబంధించి మన పెరుగుదల రేటు 4.97 శాతం ఉంది. దేశంలో పెరుగుదల రేటు మూడు శాతం ఉంది. అంతకుముందే ఈ రాష్ట్రంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయ్యింది. వృద్ధిలోకి వచ్చింది, ఆయకట్టు పెరిగింది, ఆయకట్టుకు మంచి అబివృద్ధి సాధించాము. వరి లాంటి ఉత్పత్తులు పెరిగాయి. శ్రీరాంసాగర్ యొక్క ఆయకట్టు పూర్తి అయ్యింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద రైతాంగం బాగా పంటలు పండించుకునే కార్యక్రమం చేశారు. ఆ విధంగా పెద్ద పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేశారు. ఆ నాలుగైదు సంవత్సరాలలో బాగా పెరుగుదల రేటు వచ్చింది. 1987వ సంవత్సరం నుండి 1992వ సంవత్సరం వరకు బాగా పెరగగలిగాము. జాతీయ స్థూల ఉత్పత్తి ఆరు శాతం ఉంటే, మనది 7.45 శాతంలో ఉన్నాము.

అధ్యక్షా, 7వ పంచవర్ష ప్రణాళిక తరువాత 8,9,10 పంచవర్ష ప్రణాళికలలో కూడా మన ఉత్పత్తి రేటు జాతీయ ఉత్పత్తి రేటు కంటే తగ్గింది. దానికి కారణం అంతకు ముందు ఇచ్చిన ప్రాధాన్యత సేద్యపు నీటి రంగానికి మనం ఇవ్వలేదు. వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యత ఇవ్వలేదు. 1983 వ సంవత్సరం తరువాత ప్రాధాన్యతలు మారాయి. అప్పటికప్పుడు మనం ఆలోచనలు చెయ్యడం, ఏదో విధంగా ఓట్లు రాబట్టుకోవాలని ఆలోచన చెయ్యడం. 8,9,10వ పంచవర్ష ప్రణాళికలలో పెరిగిన రేటు చూసుకుంటే ఇవన్నీ కనపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోయిన సంవత్సరం వ్యవసాయానికి సంబంధించి బాగా మంచి పెరుగుదల రేటు వచ్చింది. పోయిన సంవత్సరం వ్యవసాయంలో 169 లక్షల మిలియన్ టన్నుల పంటను పండించాము. దానికి కారణం ప్రభుత్వ గొప్పతనం కాదు. భగవంతుని గొప్పతనం. భగవంతుడు మంచి వర్షాలు ఇచ్చాడు. వర్షాలు బాగా పడ్డాయి కాబట్టి 169 లక్షల మిలియన్ టన్నుల పంట వచ్చింది. ఈ సంవత్సరం చూస్తే వ్యవసాయం చాలా దెబ్బతిన్నది. ఒక వైపు గోదావరి పొంగి పొర్లి వరదలు వచ్చాయి. కృష్ణా డెల్టాలో 11 లక్షల ఎకరాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయి. విపరీతమైన వర్షాల వల్ల ఈ విధంగా జరిగింది.

9,10 రాయలసీమ జిల్లాలు, దక్షిణ తెలంగాణా, ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా పూర్తిగా కరవు బారిన పడ్డాయి. ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. కాబట్టి దేశం యొక్క వ్యవసాయాధారిత రంగాలలో పెరుగుదల రేటు ఈ సంవత్సరం ఎస్టిమేట్స్ ప్రకారం రెండు శాతం ఉంటే, మన రాష్ట్రంలో -2 శాతం ఉంది. రాష్ట్రంలో ఉన్న 3 కోట్ల 89 లక్షల ఎకరాలలో ఇప్పటికి కూడా ఇరిగేషన్ అవకాశాలు, ఇరిగేషన్ సౌకర్యాలు కేవలం ముప్పై శాతం మాత్రమే ఉంది. మిగిలిందంతా వర్షాధారిత పరిస్థితి కాబట్టి వర్షాలు వస్తేనే బాగా పండుతాయి, వర్షాలు రాకపోతే ఎండిపోతుంది. ఇటువంటి పరిస్థితి నుండి బయటకి రావడానికే మనం చేసే ప్రయత్నాలంతా. వ్యవసాయానికి సంబంధించిన ప్రొడక్షన్, వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తులు, మంచి విత్తనాలిచ్చే కార్యక్రమాలు జరగాలి. విత్తనాలు మంచివైతే ఉపయోగంగా ఉంటుంది. మంచి ఎరువులు గాని, మంచి మందులు సక్రమంగా సకాలంలో వాడడం, మంచి అగ్రికల్చర్ ప్రాక్టీసెస్, దీనితోబాటు మంచి ధరలు రాగాలిగితేనే మంచి స్థూల ఉత్పత్తి ఉంటుంది. అత్యంత ప్రధానంగా ఇరిగేషన్ అవసరం. పంట సక్రమంగా పండాలంటే maximum weightage goes for irrigation. Almost 65 to 70 percent of the weightage will be on irrgation. ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వీటన్ని మీద ముప్పై శాతం ఆధారపడి ఉంది. Compounded Annual Growth Rate - CAGR అంటారు. వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయంతోబాటు ఇతరత్రా రంగాలలో ముఖ్యంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆధారపడ్డ రంగాలలో, 7వ ప్లాన్‌లో రాష్ట్రానికి సంబంధించిన పెరుగుదల రేటు ఇంతకు ముందు నేను చెప్పినట్లు 7వ పంచవర్ష ప్రణాళిక అంటే 1985 నుండి 1990 వరకూ 4.49 శాతం, 8వ పంచవర్ష ప్రణాళిక అంటే 1990 నుండి 1995 సంవత్సరం వరకూ 3.84 శాతం, 9వ పంచవర్ష ప్రణాళికలో 1995 నుండి 2000 సంవత్సరం వరకూ 3.07 శాతం, 10వ పంచవర్ష ప్రణాళిక అంటే 2002 నుండి 2007 సంవత్సరం వరకూ 2.88 శాతం.

మ.12.30

అధ్యక్షా, 7,8,9,10 ఈ నాలుగు పంచవర్ష ప్రణాళికలలో మధ్యలో రెండు సంవత్సరాలు తీసేస్తే ఈ నాలుగు పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయం తదితర రంగాలలో మనకు సంబంధించిన వృద్ధి రేటు పెరుగుదల క్రమక్రమంగా తగ్గింది. దయచేసి అందరూ గమనించాలి. 7వ పంచవర్ష ప్రణాళికలో 4.49 శాతం, 8వ పంచవర్ష ప్రణాళికలో 3.84 శాతానికి, 9వ పంచవర్ష ప్రణాళికలో 3.07 శాతానికి, 10వ పంచవర్ష ప్రణాళికలో 2.88 శాతానికి వచ్చింది. వ్యవసాయం తదితర రంగాలని నేను అన్నాను. ఇతర రంగాలు కూడా ఉన్నాయి. పౌల్ట్రీ, డెయిరీ, ఫిషరీస్ వంటివి ఉన్నాయి. కాని, ఒట్టి వ్యవసాయానికి సంబంధించిన పెరుగుదల చూసుకుంటే 1994 నుండి 2004 సంవత్సరం వరకూ వ్యవసాయానికి సంబంధించిన compounded agriculture growth rate between 1994 - 2004 is just 0.13 percent, which employees 55% of the rural population. కనీసం అక్కడ జనాభా ఉత్పత్తి పెరుగుదల రేటు మీద కూడా లేదు. జనాభా ఉత్పత్తి పెరుగుదల రేటు 1.2 శాతం ఉంది. ఇక్కడేమో వ్యవసాయానికి సంబంధించిన పెరుగుదల రేటుకు వస్తే 0.13 శాతం. This explains everything. Why farmers committed suicides? Why there was distress among the rural economy? Why rural people went about begging? Why there were large scale migrations? This explains everything. ప్రతీది ఇందులో జవాబు ఉంది. ఈ హౌస్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. ఎక్కడెక్కడైతే సేద్యపు నీటికి సంబంధించిన వసతులుంటాయో అక్కడ వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తులు బాగా ఎక్కువగా ఉంటాయి. మన రాష్ట్రంలో ఉన్న మొత్తం 3 కోట్ల 89 లక్షల ఎకరాలలో కేవలం 30 శాతం మట్టుకు బాగా సేద్యపు నీటి వసతులున్న ప్రాంతం. మిగిలిన 70 శాతం రెయిన్ అటెండెడ్ శాతం. ఒక వైపేమో నూటికి 70 శాతం మనకు సంబంధించిన భూములలో సేద్యపు నీటిని ఇవ్వలేకుండా ఉన్నాము. మరో వైపు నీళ్ల సముద్రంలో కలసిపోతున్నాయి. ఇందులో అత్యధిక భాగం గోదావరి

నుండి కలిసిపోతున్నాయి. ఎట్లా ఇటువంటి పరిస్థితి నుండి బయటపడడం.? 7వ పంచవర్ష ప్రణాళిక వరకు మనకు సంబంధించిన పెరుగుదల బాగానే ఉంది. 8,9,10వ పంచవర్ష ప్రణాళికలలో మన పెరుగుదల బాగా తగ్గింది.

అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలన్నీ కూడా గడచిన ఏడెనిమిది సంవత్సరాల నుండి వింటున్నాము. అంతకు ముందు వినలేదు. వ్యవసాయానికి సంబంధించిన తీవ్రమైన సంక్షోభం, గడచిన దశాబ్దం నుండి వింటున్నాము. ఇక్కడ నుండి బయట పడడానికి ఏమి చెయ్యాలి, ఎలా చెయ్యాలి అని ఈ రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేసి కార్యక్రమాలు చేసాము. దీనికి సంబంధించి రిజల్ట్స్ మొదలయ్యాయి. అధ్యక్షా, పంజాబ్, హర్యాన రాష్ట్రాలలో బాగా ఉత్పత్తులు వస్తున్నాయి. పంజాబ్, హర్యాన మంచి వ్యవసాయ రాష్ట్రాలని అంటున్నాము. పంజాబ్, హర్యానలలో నూటికి తొంభై శాతం ఇరిగేషన్ ఉంది, మనకు ముప్పై శాతమే ఉంది. ఈ రాష్ట్రప్రభుత్వం ఎంత కష్టమైనా సరే ఈ రాష్ట్రంలో కోటి ఎకరాలకు కొత్తగా ఇరిగేషన్ ఇప్పించాలి, దీనికి లక్షల, కోట్ల రూపాయలు ఖర్చైనా సరే ఈ కార్యక్రమాన్ని చెయ్యాలని జలయజ్ఞం అనే కార్యక్రమాన్ని చేపట్టాము. గడచిన రెండున్నర సంవత్సరాలలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత పన్నెండు లక్షల ఎకరాలకు కొత్తగా సేద్యపు నీటిని అందించే కార్యక్రమాన్ని చేశాము. డబ్బులు ఖర్చు పెడుతున్నాము, ప్రాజెక్టులు వస్తున్నాయనేది లెక్క కాదు. అల్టిమేట్‌గా రైతుకు తమ పొలానికి నీరు చేరిందా లేదా అనేది లెక్క. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో సేద్యపు నీటి రంగం పైన పది వేల మూడు వందల తొంభై రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 9900 కోట్లరూపాయలు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం 10 వేల 40 కోట్ల రూపాయలకు బడ్జెట్ ఏర్పాటు చేస్తున్నాము. కేవలం డబ్బు ఖర్చు పెడితే లాభం లేదని అన్నాము. డబ్బు ఖర్చుతోబాటు ఇరిగేషన్ పొటెన్షియల్ ఏ మేర క్రియేట్ అయ్యిందో చూడాలి.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో 10 లక్షల 59 వేల 971ఎకరాలకు సేద్యపు నీటి వసతులు ఏర్పాటు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 11 లక్షల 86 వేల 764 ఎకరాలకు సేద్యపు నీటి వసతులు ఏర్పాటు చేశాము. వచ్చే సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం క నీసం 12 లక్షల ఎకరాలకు సేద్యపు నీటిని అందించే కార్యక్రమం చెయ్యడం ఈ రాష్ట్ర విధానం. This is our focus. మా విధానం, మా సిద్ధాంతం అది. దశ, దిశ లేదని అన్నారు. దశ, దిశ ఇంతకంటే ఏమిటని అడుగుతున్నాను. ఇంతకంటే ఎవరైనా చెయ్యగలుగుతారా? అధ్యక్షా, ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. ఈ మధ్యకాలంలో, తెలంగాణాలో, రాయలసీమలో అక్కడక్కడా entrepreneurs వస్తున్నారు. పది సంవత్సరాల క్రితం రాష్ట్రానికి సంబంధించి entrepreneurs అందరూ కూడా కేవలం కోస్తా ఆంధ్రాకు సంబంధించిన ఆ నాలుగు జిల్లాల వారే అయి ఉంటారు. అంతో ఇంతో అయితే నెల్లురు. తూర్పు, పశ్చిమ లేకపోతే కృష్ణా, గుంటూరు అంతో ఇంతో అయితే నెల్లూరు జిల్లా.

మ.12-40

ఈ నాలుగైదు జిల్లాలకు సంబంధించినవారే ముందున్నారు. వ్యవసాయంలోనూ, పారిశ్రామికవేత్తలుగా లేకపోతే సినిమా రంగంలోనూ, వ్యాపారవేత్తలుగా కూడా వారే ఉన్నారు. ఇలా ఆ జిల్లాలవారు ముందు ఉండడానికి కారణమెవరంటే సర్ ఆర్థర్ కాటన్. ఆయన 150 సంవత్సరాల క్రితం ఆ ప్రాంతానికి సేద్యపునీటి వసతి కల్పించగలిగారు కాబట్టే వారికి వ్యవసాయంలో బాగా లాభాలు వచ్చాయి కాబట్టే వారు ఇంకొక రంగంలో పెరగడానికి అవకాశం వచ్చింది. That is how the local entrepreneurship

grows. ఇవాళ కూడా మనం ఆలోచిస్తే ఒకసారి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగుపడితే ఇకముందు మిగిలినవన్నీ ఆటొమేటిగ్గా బాగుపడతాయి. పర్ కాపిటా ఇన్‌కం పెరుగుతుంది. వారికి సంబంధించిన కనీస వసతులు పెరుగుతాయి. మంచి ఇల్లు, మరుగుదొడ్లు, రోడ్లు , ఇతర మంచి సదుపాయాలు వస్తాయి అవి ఎంత కష్టమైనవైనా సరే. ఇరిగేషన్ పొటెన్షియల్ పెంచాలనేది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యోద్దేశం . ఇంతకు ముందు మనవి చేసినట్లుగా ఈ రాష్ట్రంలో మనకు మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల ఎకరాలు సేద్యానికి అనువైన భూమి ఉంది. ఇందులో ఆంధ్ర ప్రాంతంలో 1956వ సంవత్సరం నాటికి 124 లక్షల ఎకరాలుంటే అందులో 41.93 లక్షల ఎకరాలు అనగా దాదాపు మూడవ వంతు, 32 శాతం భూమికి సేద్యపు నీటి వసతులున్నాయి. 2004 సంవత్సరానికి వచ్చేసరికి ఇది దాదాపు 63 లక్షల ఎకరాలు అయినది. ఇప్పుడు మేమనుకొంటున్న జలయజ్ఞం కార్యక్రమంలో పోలవరం, జంజావతి, పెద్దగడ్డ, వంశధార తదితర ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే, నెల్లూరులో తెలుగు గంగ, ప్రకాశం జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులన్నీ పూర్తయితే 97 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. అప్పటికి కోస్తా ప్రాంతంలో మొత్తం 65 శాతం వరకు ఇరిగేట్ చేయడానికి అవకాశం ఉంటుంది.

ఇక రాయలసీమ విషయానికి వస్తే మొత్తం 92 లక్షల ఎకరాలు సేద్యానికి అనువైన భూమి ఉంటే అందులో 1956 నాటికి 9.25 శాతానికి అంటే ఇదాదాపు పది శాతానికి ఇరిగేషన్ పొటెన్షియల్ ఉంది. 2004 సంవత్సరానికి ఇది దాదాపు 20 శాతం అయింది. జలయజ్ఞం పూర్తి అయితే 37 లక్షల 70 వేల ఎకరాలకు పెరుగుతుంది. అంటే దాదాపు 33 శాతానికి పెరుగుతుంది. ఆ విధంగా సేద్యపు నీటి వసతి కల్పించబడతాయి. జలయజ్ఞం పూర్తయితే మరో నాలుగైదు లక్షల ఎకరాలకు సేద్యపు నీటి వసతి కల్పించడం జరుగుతుంది.

ఇక తెలంగాణా విషయానికి వస్తే సేద్యానికి అనువైన భూమి కోటీ డెబ్బై రెండు లక్షల ఎకరాలుంటే 1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి, అంతకు ముందున్న నిజాం కార్యక్రమాల ద్వారా కానివ్వండి, మరొక విధంగా కానివ్వండి అన్నీ కలిపి పద్దెనిమిది లక్షల ఎకరాలుంది. ఇది దాదాపు పది శాతం ఉంది. Rayalaseema and Telangana is almost equal. గడచిన 2004 సంవత్సరం వరకు చూస్తే 18 లక్షల ఎకరాలు కాస్తా 52 లక్షల 94 వేల ఎకరాలు అంటే దాదాపు 28 శాతం అయింది. ఇక జలయజ్ఞం పూర్తి అయితే 102 లక్షల ఎకరాలు అవుతుంది. అంటే దాదాపు 52.4 శాతం అవుతుంది. ఈవిధంగా జలయజ్ఞం కార్యక్రమం పూర్తి అయితే కోస్తాంధ్రలో 65 శాతం ఇరిగేషన్ పొటెన్షియల్ కాబడితే, రాయలసీమలో 33 శాతం, తెలంగాణాలో 52.4 శాతం అవుతుంది. అంటే సగటున రాష్ట్రం మొత్తం మీద చూస్తే కూడా దాదాపు అరవై శాతం అవుతుంది. ఇంకా కూడా దాదాపు 40 శాతం మన రాష్ట్రంలో ఇరిగేషన్ సౌకర్యంలేని భూములుంటాయి. దీని ప్రకారం చూస్తే జలయజ్ఞం పూర్తి అయిన తరువాత ఇరిగేషన్ పొటెన్షియల్ రాయలసీమలో తక్కువగా ఉంటుంది. కారణమేమంటే, మేం చేయాలనుకున్నా కూడా పెద్దగా చేయడానికి అవకాశాలు లేవు. Inspite of my sincere feelings, I will not be able to do. కాబట్టి ఎక్కడెక్కడ చేయగలుగుతామో అక్కడ చేయగలుగుతాము. అనంతపురం జిల్లా నా మనసుకు చాలా దగ్గరగా ఉన్న జిల్లా. అత్యంత కరవుబారిన పడుతున్న, వర్షపాతం తక్కువ ఉన్న జిల్లా. భారతదేశంలో జైసల్మేర్ తరువాత అత్యంత తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతం . జలయజ్ఞం తరువాత కూడా అటువంటి పరిస్థితే ఉంటుంది. మేం మాత్రం ఇరిగేషన్ ప్రాజక్టులు కట్టాలనే కృతనిశ్చయంతో ఉన్నాం . ప్రాజక్టులు కట్టే కార్యక్రమం జరుగుతోంది.

ఇవాళ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీకి చెందిన గౌరవసభ్యులు, తెలుగుదేశం సభ్యులు ఒక ఉద్యమంగా లేకపోతే ఒక కార్యక్రమంగా దుమ్ముగూడెం నిర్మించాలని ప్రభుత్వం మీద వత్తిడి తీసుకరావడానికి గట్టి ప్రయత్నం చేస్తూ, దాని గురించి ఇంతకు ముందు అసెంబ్లీలో కూడా మాట్లాడడం జరిగింది. నేను మనవి చేసే ఇంకొక విషయమేమంటే ఒకవేళ సీపీయం వారు వచ్చారు, దీనిగురించి మాట్లాడడానికి వచ్చారంటే అర్థం ఉంటుంది. కానీ తెలుగుదేశం పార్టీవారు తొమ్మిది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి కమ్యూనిస్టు పార్టీవారితో కలిసి రావడం ఏమిటి . దుమ్ముగూడెం ద్వారా దాదాపు 3.5 లక్షల ఎకరాలకు నీరు ఇప్పించాలనే ఆలోచన ఈనాటిది కాదు. గడచిన 30, 40 సంవత్సరాల నుంచి ఉన్న ఆలోచన.. అటువంటి ఆలోచన పూర్తిగా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టి, పట్టించుకోకుండా ఉన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు కార్యక్రమం రెండు విడతలుగా నిర్మిస్తున్నాం . ఒక భాగం రాజీవ్ సాగర్ అంటాము, రెండవ భాగం ఇందిరమ్మ సాగర్ అంటాము. ఒకటేమో దుమ్ముగూడెం నుంచి నేరుగా వచ్చేది. రెండవది పోలవరంనుంచి ఫోర్‌షోర్ నుంచి లిఫ్ట్ చేసే వాటర్. 3.5 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాలో మిగిలిన 50, 60 వేల ఎకరాలకు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లా లోని నాలుగు లక్షల ఎకరాలకు సంబంధించి ఇందిరమ్మ సాగర్ లిఫ్ట్ , రాజీవ్‌సాగర్ లిఫ్ట్ కార్యక్రమం కూడా టెండర్లు పిలవడం జరిగింది. Tenders are in the process. ఇది దాదాపు నాలుగువేల కోట్ల రూపాయల ఖర్చు కాగల ప్రాజక్టులు. దీనిగుంచి డీటైల్డ్‌గా ఇన్వెస్టిగేట్ చేయడానికే సంవత్సరం, సంవత్సరన్నర కాలం పడుతుంది. మేం ఇంతకు ముందు చేయాలనుకున్నాం కానీ, కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు వచ్చి రీఇన్వెస్టిగేట్ చేయాల్సి వచ్చి మరొక 7,8 మాసాలు ఆలస్యమైంది. అవన్నీ పూర్తిచేసి ఇవాళ టెండర్లు పిలిచే కార్యక్రమం జరుగుతోంది. టెండర్లు కూడా కొన్ని ఓపెన్ అయ్యాయి. ఉగాదికల్లా పనులు మొదలుపెడతామని నేను మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలా పనులు మొదలవుతున్నాయనే విషయం ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులకు, ప్రజలందరికీ తెలుసు. కానీ, ఈ ప్రాజెక్టు మేం అడిగితేనే వచ్చిందని చెప్పుకోవాలని సీపీయం పార్టీవారు అనుకొని వస్తే మాకు అభ్యంతరం లేదు. రాజకీయంగా ఎవరైనా అడ్వంటేజ్ పొందడానికి ప్రయత్నిస్తారు కానీ తెలుగుదేశానికి సంబంధించిన వారు సీపీయంవారితోబాటు రావడం ఏమిటి? ఇది పెద్ద ప్రాజెక్టు . టెండరు నోటిఫికేషన్ కూడా వచ్చింది. టెండర్ల ప్రాసెస్ జరుగుతోంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దాదాపు 600 కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుకు కేటాయించాలని ఇరిగేషన్ డిపార్టుమెంట్ రోశయ్యగారిని అడిగింది. వారు 600 కోట్ల రూపాయలు ఇస్తారో, పది కోట్లు తక్కువ ఇస్తారో, ఎక్కువ ఇస్తారో చూద్దాం. ఇంకా అవసరమనుకొంటే పనులు జరిగి, అదనంగా వంద, రెండు వందల కోట రూపాయలు ఖర్చుపెట్టడానికి అయినా సిద్ధంగా ఉన్నాం . ఈ విషయం సీపీయం సభ్యులందరికీ తెలుసు. నేను కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, మా శాసనసభ్యులతో మాట్లాడినపుడు సీపీయం నాయకులు కూడా ఉన్నారు. ఆ సమయంలో సభ్యులు శ్రీ వీరభద్రంగారు కూడా ఉన్నారు. వారికి కూడా ఈ విషయం తెలుసు. కానీ, విషయం తెలిసినా కూడా ఇది ఒక రాజకీయపరమైన లబ్ధికోసం ప్రయత్నం చేస్తారు. కానీ సీపీయం పార్టీవారు చేస్తున్నారంటే నేను అర్థం చేసుకుంటాను. కానీ, తెలుగుదేశం పార్టీ వారు చేయడం ఏమిటి? తెలుగుదేశం పార్టీ పాలనలో తొమ్మిది సంవత్సరాలు ఒకే వ్యక్తి అనగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నవారు దీనిగురించి కొంచెం కూడా పట్టించుకోలేదు. ఇవాళ మేం ఇంత పెద్దఎత్తున కార్యక్రమం మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలలో పూర్తిచేస్తాం . టెండర్లు ఈపీసీ పద్ధతిలో పిలుస్తున్నాం . 2007వ సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టు మొదలై 2011 లో తప్పనిసరిగా పూర్తవుతుందని, సంవత్సరానికి 600 కోట్ల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలలో బడ్జెట్ కూడా కేటాయించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మ.12.50

చేస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో వారు రాజకీయలబ్ధి కోసం తప్ప మరొకటి ఏమిటి? నేదు అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడుని గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఈ ప్రాజెక్టులు రెండు సంవత్సరాల తొమ్మిది నెలల క్రితం జరిగిన ఎన్నికలలో పొరపాటున కాంగ్రెస్ పార్టీ కాకుండా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఇటువంటి ప్రాజెక్టులు ఇటువంటి యుద్ధ ప్రాతిపదికన జరిగి ఉండేవా? చంద్ర బాబు నాయుడు గారిని జవాబు చెప్పమనండి. అసలు వ్యవసాయమే దండుగ అన్న పెద్ద మనుషులు. సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ప్రాధాన్యత కంటే ఇంకా ఏమి ఉంటాయి? మొన్న మా చెల్లెమ్మ సబిత అన్నది నాతో. ఈ మధ్య కాలంలో 7 నెలలో, 8 నెలలో, సంవత్సరం క్రితమో అనుకుంటా దేవేందర్‌గౌడ్ గారు పాద యాత్ర చేశారు. ప్రాణహిత నుంచి చేవెళ్ల దాకా. ప్రాణహిత నుంచి చేవెళ్ల వరకు పాద యాత్ర చేసి ఇక్కడకు వచ్చిన తరువాత మా సబితమ్మ అడిగిందంట. ఎందుకన్నా పాద యాత్ర చేశారు మీరు? మేము ప్రాజెక్టులు టేకప్ చేస్తున్నాము కదా జరుగుతున్నాయి కదా అని. అప్పుడు దేవేందర్ గౌడ్ అన్నారట అమ్మా మీ ముఖ్యమంత్రి మొండివాడు, అనుకున్నది చేస్తాడు. ప్రాణహిత చేవెళ్ల తప్పనిసరిగా ఆయనే చేస్తాడు. కానీ మేము కూడా కొంచెం వత్తిడి చేస్తే ఇంకా తొందరగా చేస్తాడని ఆశా, ఆలోచనా తప్ప మరేమీ లేదు. తప్పనిసరిగా జరుగుతాయి అన్న నమ్మకం నాకు ఉంది అని దేవేందర్‌గౌడ్ అన్నారట.

డా. జి. విజయరామా రావు:- వారు ఉన్నప్పుడు చెబితే బాగుండేది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- తప్పనిసరిగా అధ్యక్షా, ఇవ్వాళ ప్రాణహిత చేవెళ్ల అన్న ప్రాజెక్టుకు ఊపిరి పోసింది ఎవరు? మేము అధికారంలోకి రాక ముందు ప్రాణహిత చేవెళ్ల అన్న ప్రాజెక్టు గురించి ఏ ఒక్కరైనా మాట్లాడినారా, ఏ ఒక్కరికైనా తెలుసా అని అడుగుతున్నాను. It is we who designed the project. It is we who conceived the project. It is we who want to bring the Godavari water to the thirsty land of Telangana. ప్రాణహిత నుంచి చేవెళ్లకు నీరు అంటే ప్రాణహిత నుంచి ఎల్లంపల్లికి నీరు తీసుకునివస్తే ఎల్లంపల్లి నుంచి చేవెళ్లకు నీరు తీసుకుని వస్తే దాదాపు 600 మీటర్లకు సంబంధించిన లిఫ్ట్. దాదాపు రు.15 వేల కోట్లు ఖర్చు అయ్యే ప్రాజెక్టు అది. దాదాపు 12 లక్షల ఎకరాలకు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి ఈ 5 జిల్లాలకు సంబంధించిన 12 లక్షల ఎకరాలకు సంబంధించిన కొత్త ప్రాజెక్టు. It is we who conceived it. It is we who got it investigated. ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టి ఇన్వెస్టిగేషన్ చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టిస్తే కొంతమంది మిత్రులు మీరేమో రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులో లేక కోస్తా ఆంధ్రాకు సంబంధించిన ప్రాజెక్టులో EPC ద్వారా వెంటనే ఏర్పాటు చేస్తు న్నారు. వెంటనే కార్యక్రమాలు మొదలు పెడుతున్నారు. టెండర్లు పిలిచారు కానీ ప్రాణహిత చేవెళ్లకు ఎందుకు ఆలస్యం చేస్తున్నారు ఇన్వెస్టిగేషన్ పేరుతో అని అంటున్నారు. మిగిలిన ప్రాజెక్టులు లాంగ్ పెండింగ్ ప్రాజెక్టులు. ఈవెన్ పోలవరం ప్రాజెక్టు లాంటివి లెక్క చూసుకున్నా కూడా 50 సంవత్సరాల క్రితం కన్సీవ్ చేయబడిన ప్రాజె క్టు. దానికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు 40, 50 సంవత్సరాల క్రితం అమెరికా నుంచి ఇంజనీర్లు వచ్చి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసిన ప్రాజెక్టులు అవి. అటువంటి ప్రాజెక్టులకు సంబంధించి మొదలు పెట్టే కార్యక్రమం డబ్బులనే చూసుకుంటే మొదలు పెట్టగలిగినాం. ఇ.పి.సి ద్వారా కార్యక్రమ మొదలు పెట్టగలిగినాం. కానీ ప్రాణహిత చేవెళ్ల లాంటి ప్రాజెక్టు రు.15 వేల కోట్లు పైగా ఖర్చు అయ్యే ప్రాజెక్టు డీటె యిల్డ్ ఇన్వెస్టిగేషన్‌కే పోతే టైమ్ పడుతోంది. I think ఈ మంత్ ఎండింగ్‌కల్లా డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ పూర్తి అవుతుందనుకుంటా. గవర్నమెంట్ దానిని పరిశీలన చేసి తప్పకుండా మరొక రెండు, మూడు నెలల్లో దీనికి సంబంధించిన టెండర్లు పిలిచే కార్యక్రమం కూడా చేస్తాము. కేవలం మాటలకు గాలి కబుర్లు చెప్పడానికి మేము

సిద్ధంగా లేము. ప్రతి ఒక్క కార్యక్రమం చేస్తాము అధ్యక్షా. అట్లాగే ఈ రాష్ట్రంలో ఓవరాల్ కాంప్రెహెన్సివ్ ఔట్ లుక్ మాకు ఉంది. ఈ రాష్ట్రానికి సంబంధించిన సేద్యపు నీటి అవసరాలు ఏ విధంగా తీర్చాలి అని చెప్పి. పోతి రెడ్డిపాడు కు సంబంధించి మేము ఏదో కొత్తగా చేసిన కార్యక్రమం కాదు. పోతిరెడ్డిపాడు అన్నది వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా 11 వేల క్యూసెక్కులకు కట్టబడ్డ ప్రాజెక్టు. వెంగళరావు గారు వెళ్లిపోయిన తరువాత అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడ, రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తెలుగు గంగకు సంబంధించిన గాలేరు నగరికి సంబంధించి న ప్రాజెక్టులకు సంబంధించి పునాది రాళ్లు వారు వేశారు. మరీ ముఖ్యంగా తెలుగు గంగకు సంబంధించిన కార్యక్రమాలే చాలో చోట్ల మొదలయ్యాయి. ఇవ్వాళ అనంతపురం జిల్లాకు సంబంధించి కె.సి కెనాల్ కు వచ్చే నీళ్లు శ్రీశైలం ద్వారా కొంత ఇచ్చి 10 టి.ఎమ్.సి ల నీళ్లు అనంతపురానికి ఇవ్వాలంటే అలాగే కర్నాటక పుణ్యమా అని ఆల్‌మిట్టి పుణ్యమా అని చెప్పి శ్రీశైలానికి వచ్చే వరద నీళ్లు 45 రోజుల నుంచి 30 రోజులకు తగ్గాయి కాబట్టి ఇవన్నీ కూడా ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాం. అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్లతో విషయాలన్నీ చెప్పాము. కాంగ్రెస్, కమ్యూనిస్ట్, టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ అన్ని పార్టీల వారికీ చెప్పాం. ఒక్క టి.ఆర్.ఎస్ అయితే as a policy they do not agree. పోతిరెడ్డి పాడు వెడల్పు చేసే కార్యక్రమం మేము ఒప్పుకోము ఇది మా పాలసీ అన్నారు. Fine. That is O.K. కానీ తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వాళ్లు అక్కడ ఒప్పుకుని ప్రతి రోజూ దీనికి వ్యతిరేకంగా మాట్లాడడం ఏమిటి అధ్యక్షా? పోతిరెడ్డిపాడు తప్పనిసరిగా కావాలని చెప్పి రాయలసీమ ప్రాంత ప్రజలు చాలా గట్టిగా అడుగుతున్నారు. కర్నూలు ప్రాంతానికి సంబంధించిన తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వారు అడుగుతున్నారు కానీ వాళ్ల నోళ్లు మూసి వేసే విధంగా ఇక్కడ నాగం జనార్ధన్ రెడ్డి గట్టి గట్టిగా మాట్లాడుతున్నారు. నిన్న మా కిరణ్ కుమార్ రెడ్డి గారు చాలా గట్టిగా అడిగారు. చంద్రబాబు నాయుడు గారిని మాట్లాడుతూ అసలు నీ పద్ధతి ఏమిటి? నీ ఆలోచన ఏమిటి ? పోతిరెడ్డిపాడు వెడల్పు చేసే కార్యక్రమానికి నీవు ఔను అంటావా? కాదు అంటావా, చెప్పగలుగుతావా అని అడిగారు. మైసూరా రెడ్డి అయితే పుంఖాను పుంఖలుగా రాస్తున్నాడు. వారి పార్టీకి సంబంధించిన అఫిషియల్ స్పోక్స్‌మన్ మైసూరా రెడ్డి. ఇది లేని కాంట్రవర్సీ తెచ్చే ప్రయత్నం కాంగ్రెస్ వారు చేస్తున్నారు తప్ప ఈ పోతిరెడ్డిపాడు తప్పనిసరిగా ఉండాల్సిందేనని ఆయన అంటాడు. అధ్యక్షా, నేను అంటున్నా 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్ర బాబు నాయుడు గారు ఇవ్వాళ ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ వారి పార్టీకి ఒక లైన్ ఉండవలసిన అవసరం ఉందా, లేదా? ఆ పార్టీకి సంబంధించిన లైన్ ఏమిటి అని చెప్పి చెప్పాలంటే మాట్లాడకుండా ఆ మాటను దాట వేయడం కరక్టు ఔనా, కాదా? ఇది పద్ధతి కాదు అధ్యక్షా. ఆ విధంగా అల్టిమేట్‌గా గోదావరిలో నీళ్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు 3 వేల శతకోటి ఘనపుటడుగుల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. అందులో పోలవరం కడితే దాదాపు 80 టి.ఎమ్.సి ల నీళ్లు కృష్ణా డెల్టాకు ఇవ్వడానికి అవకాశం ఉంది. స్టెబిలైజేషన్‌కు ఇవ్వడానికి అవకాశం ఉంది. కృష్ణా డెల్టాకు 80 టి.ఎమ్.సి ల నీళ్లు ఇవ్వగలిగితేనే ఆ 80 టి.ఎమ్.సి ల నీళ్లు శ్రీశైలం దగ్గర నిలబెట్టడానికి అవకాశం ఉంటుంది. ఏ ఒక్కరికైనా ఒకరికి ఒక చుక్క నీళ్లు వస్తుంటే ఆ ఒక్క చుక్క నీళ్లు తీసివేసే దానికి ఏ ఒక్కరికీ చేత కాదు. వీలు కాదు. అన్యాయం కూడా. కాబట్టి కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు మళ్లిస్తే నాగార్జునసాగర్ మొత్తం ఆయకట్‌కు సంబంధించి లెఫ్ట్ కెనాల్ కానీ రైట్ కెనాల్ కానీ దుమ్మగూడెం నుంచీ నాగార్జునసాగర్ టెయిల్ పాయింట్ వరకు మరొక కార్యక్రమం, మరొక ప్రాజెక్టు నిర్మించి ఆ ప్రాజెక్టుకు కూడా గోదావరి నీళ్లు ఇవ్వగలిగితే వీళ్లకు ఇచ్చిన నీళ్ల మేరకే శ్రీశైలంలో నిలబెట్టగలుగుతాము. చాలా క్లియర్‌గా ప్రభుత్వం ఎనౌన్స్ చేసింది. మాట్లాడింది. ఇందులో ఏ మాత్రం తేడా ఉండదు. పోతిరెడ్డి పాడు నుంచి పోయేది కేవలం వరద నీళ్లే. పోతిరెడ్డి పాడుకు సంబంధించి ఇంకో రకంగా పోవడానికి వీలు లేదు. ఇప్పుడు ఉన్న ఎక్జిస్టింగ్ ఆయకట్ కు వచ్చే నీళ్లు ఏ ఒక్క చుక్కా తగ్గించే కార్యక్రమం జరగదు అని నిర్ద్వంద్వంగా

చెప్పినా కూడా ఇదేదో పెద్ద రాజకీయ ఇష్యూ చేసే ప్రయత్నం చేస్తున్నారు. చాలా క్లియర్‌గా చెబుతున్నాను. మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ప్రతి ఒక్క విషయంలో కూడా సముద్రంలోకి పోయే నీళ్లు ఏదో విధంగా అవసర మైన మేరకు లిఫ్టులు పెట్టి ఎత్తిపోతల ద్వారా వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి కానివ్వండి, వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి కానీ అందరికీ నీరు పారించే కార్యక్రమం చేస్తున్నాము. మిగులు జలాలకు సంబంధించి ప్రాజెక్టులు ఎలా కడతారని చెప్పి మరొక ఆర్గ్యుమెంట్ వస్తోంది. మిగులు జలాలకు సంబంధించిన ప్రాజెక్టులు కట్టడానికి అభ్యంతరం అయితే చాలా ఉన్నాయి అధ్యక్షా. మిగులు జలాలకు సంబంధించి అబ్జెక్షన్ వస్తే తెలుగు గంగకు అబ్జెక్షన్ వస్తే, గాలేరు-నగరికి అబ్జెక్షన్ వస్తే, హంద్రీ-నీవా సృజల స్రవంతికి అబ్జక్షన్ వస్తే ఆదే విధమైన అబ్జెక్షన్ కల్వకుర్తిపైన వస్తుంది.

మ. 1.00

నెట్టెంపాడుపైన వస్తుంది. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్, కోయిల్ సాగర్, వెలిగొండ ప్రాజెక్ట్ వీటన్నింటిపైన కూడా వస్తుంది. ఇవన్నీ మిగులు జలాల పైన కట్టుకోవలసిన ప్రాజెక్టులు. ఇప్పుడున్న మిగులు జలాల పైన ప్రాజెక్టులు కట్టుకోవచ్చునని బచావత్ యింటీరియం జడ్జిమెంట్ యిచ్చి నాలుగైదు మాసాలు గడుస్తోంది. మన రాష్ట్రానికి సంబంధించిన మిగులు జలాలను బేస్ చేసుకొని ప్రాజెక్టులు ఎలా కడతారు అని అడగడం అత్యంత బాధాకరమైన విషయం . మిగులు జలాలపైన ప్రాజెక్టులను గనుక కడితే ప్రతి నాలుగు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు నీరు రాగలుగుతుంది. ఏమీ లేకుండా వుండడం కంటే నాలుగు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు నీరు వచ్చి బ్రతకగలిగినా చాలు . ఇప్పుడు మొత్తం నాలుగు సంవత్సరాలు ఎండిపోతున్నాము. నాలుగు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు బ్రతకగలుగుతే are we not supposed to take them up? దీనికి సంబంధించి ఖర్చు ఎక్కువా, తక్కువా అని చూసుకోవడం అవసరమా?

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: మిగులు జలాల నుండి ఫ్లోరైడ్ ఎక్కువగా వున్న నల్గొండ జిల్లాకు 200 టియంసి నీరు యివ్వండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: ఏ ఒక్కరికీ యివ్వకుండా పోయే సమస్యే లేదు. అందరికీ యిస్తాము. ఏ ఒక్కరికీ యివ్వకుండా పోయే సమస్యే లేదు నర్సింహారెడ్డి గారూ. కేవలం ఫ్లోరైడ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడతాను. ఎందుకు తొందరపడుతున్నావు ? ఇటువంటి కార్యక్రమాలు చేయడంతోబాటు అవసరమైన మిగతా కార్యక్రమాలకు కూడా ప్రాముఖ్యత యిస్తున్నాము. మొన్న వచ్చిన గోదావరి వరదల వల్ల గోదావరి కరకట్టలకు సంబంధించిన పరిస్థితి బాగాలేక లక్షల ఎకరాల గోదావరి డెల్టా మునిగిపోతే, ~~ఈ~~ ప్రభుత్వానికి బాధ్యత వుందా, లేదా? గోదావరి, వంశధార, నాగావళి కరకట్టలను అవసరమైన మేరకు స్ట్రెంగ్తెన్ చేసే కార్యక్రమం కోసం రు. 700, రు. 800 కోట్ల దాకా ఖర్చయినా వెనుక ముందు చూడకుండా పనులు మొదలు పెట్టాము. డబ్బు ఎక్కడ నుండి వస్తుందనే విషయంలో భగవంతునిపై భారం వేసి పనులు మొదలుపెట్టే కార్యక్రమం చేపట్టాము, పనులు జరుగుతున్నాయి. కృష్ణా డెల్టాలో కూడా 10, 12 లక్షల ఎకరాల భూమి ముంపుకు గురి అయింది. పైనుండి వచ్చిన కృష్ణా ఫ్లడ్ వాటర్ కాదు. లోకల్‌గా కృష్ణా, గుంటూరు జిల్లాలలో పడిన వర్షాలకు 10, 12 లక్షల ఎకరాల ఆయకట్టు, సుసంపన్నమైన ఆయకట్టు పూర్తిగా మునిగిపోతే దాని గురించి మంచిచెడ్డలు ఆలోచించి, మరలా అటువంటి పరిస్థితి రాకుండా చూడవలసిన బాధ్యత

ప్రభుత్వానికి వుంటుందా, లేదా? రు. 4000 కోట్లు ఖర్చయినా వెనుకాడము. కృష్ణా, గోదావరి డెల్టాలకు సంబంధించిన కాల్వల ఆధునీకరణ మాత్రమే కాకుండా, డ్రైనేజ్ ఆధునీకరణ కూడా పూర్తి స్థాయిలో చేస్తాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఏమేరకు ఎప్పుడు వరద వచ్చినా ముంపు వచ్చిన వెంటనే నీరు తీసివేసే కార్యక్రమం చేస్తాము. కాల్వకు లైనింగ్ వుంటే వాటర్ ఫ్లో ఫాస్ట్‌గా వుంటుంది. లైనింగ్ లేకపోతే వాటర్ ఫ్లో స్లోగా వుంటుంది. డ్రెయిన్స్‌కు లైనింగ్ కార్యక్రమాన్ని ఎవరూ ఊహించి వుండరు. ఇటువంటి కార్యక్రమాలు మొదలుపెడుతున్నాము అధ్యక్షా. We want the entire State to develop. రాష్ట్రానికి చెందిన ప్రతి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలి. రాష్ట్రానికి చెందిన అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కూడా వున్న యిబ్బందులు తొలగిపోవాలి. 150 సంవత్సరాల కృష్ణా డెల్టాలో కావలసిన నీరు లేకపోతే, మరొకవైపు ఆల్మట్టి కట్టడం వల్ల మనకుబ సక్రమంగా రావలసిన నీరు రాకపోతే, పులిచింతల కట్టే కార్యక్రమానికి వెనుకాడితే ఎలా? కడతాము, కడుతున్నాము అని మనవి చేస్తున్నాను. ఎన్ని యిబ్బందులు వచ్చినా పులిచింతల, పోలవరం, యింకా రాష్ట్రానికి సంబంధించిన ప్రతి ప్రాజెక్టు కడతాము. ఇందులో ఏమాత్రం సందేహం లేదు. More equitable distribution of wealth can happen only through irrigation.

దేశ జనాభాలో 80 శాతం గ్రామాల్లో నివశిస్తున్నారు. వారి ఆర్థిక స్థితిగతులు బాగుపడాలంటే తప్పకుండా సేద్యపు నీటి రంగంలో అత్యధికంగా డబ్బు ఖర్చుచేయవలసి వుంటుంది. This is our focus. ఇది మా దిశ, యిది మా దిశా నిర్దేశ కార్యక్రమం . యిరిగేషన్ మా ప్రధాన కార్యక్రమంగా చెబుతున్నాము. ఆయా ప్రాంతాలలో సేద్యపు నీటి రంగంలో బెటర్ ఎగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ వల్ల , మంచి పంటలు వచ్చే కార్యక్రమాలు మొదలవుతే , రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతాయి. గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో పన్నెండున్నర లక్షల ఎకరాలకు కొత్తగా నీరు యిచ్చే కార్యక్రమం చేపట్టాము. రైతుల కళ్లలో వచ్చే వెలుగు చూస్తే , వారి సంతోషం చూస్తే,, వారి ముఖాల్లో తాండవించే ఆనందం చూస్తే, నిజంగా నాకు అనిపిస్తుంది ఈ జన్మకు యింతకంటే కావలసింది లేదని.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీ నాయని నర్సింహారెడ్డి: తెలంగాణా విషయం ఏమిటి?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అంత ఫోకస్ యిచ్చి చేస్తున్నాము అధ్యక్షా. తెలంగాణాకు యివ్వవలసిన దానికంటే ఎక్కువ యింపార్టెన్స్ యిస్తున్నాము. యివ్వడం లేదని పొరబాటున కూడా అనుకోవద్దు నర్సింహారెడ్డి గారూ.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : పులిచింతల ప్రాజెక్ట్ వల్ల సిమెంట్ యిండస్ట్రీస్ లేకుండా పోతున్నాయి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: మీరు దయచేసి కూర్చోండి. అడ్డగోలుగా మాట్లాడకండి. కరెక్ట్ ఫిగర్స్ తీసుకొని, మీ సజెషన్స్‌తో మాట్లాడండి, మాకు అభ్యంతరం లేదు. క్లారిఫికేషన్స్ అడగండి. ఎక్కడ తప్పు వున్నా సవరించుకోవడానికి సిద్ధంగా వున్నాము. తెలంగాణాకుబ చేయవలసిన దానికంటే అధికంగానే చేస్తాము.

డాక్టర్ జి. విజయరామారావు: పోతిరెడ్డిపాడు నిర్మాణం తరువాత పులిచింతలకు నీరు ఎక్కడి నుండి వస్తుంది సర్?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: మీకు డిటెయిల్స్ చెప్పమంటారా? సమయం లేదు కాబట్టి చెప్పలేకుండా వున్నాను. అధ్యక్షా, గ్రామాల్లో పైర్లు బాగా పండినప్పుడు రైతుల ఆర్థిక స్థితిగతులు బాగుపడతాయి. గ్రామాలలోని సామాన్య ప్రజలకు మేలు జరుగుతుంది. అప్పుడు వారికి మంచి విద్యాబుద్ధులు, మంచి వైద్యం లభిస్తుంది. వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. It has set in motion the virtuest demand growth. అప్పుడే మొత్తం రాష్ట్రానికి సంబంధించిన పెరుగుదల కనబడుతుంది. అందుకే ఎంత కష్టమైనా నూటికి నూరు శాతం యిరిగేషన్ పొటెన్షియల్‌క్రియేట్ చేయాలి. ఈ సంవత్సరానికి సంబంధించిన గ్రోత్ రేట్ తగ్గడానికి ముఖ్యంగా వ్యవసాయం తదితర రంగాలలో పెరుగుదల రేటు తగ్గడానికి ప్రధాన కారణం నేను యిందాక చెప్పినట్లుగా కరవు వచ్చింది. కొన్ని ప్రాంతాలలో వరదలు వచ్చాయి. దానితోబాటు మరొక ప్రధాన కారణం పౌల్ట్రీ యిండస్ట్రీకి వచ్చిన బర్డ్ ఫ్లూ . We are the leading producers of poultry in the country. బర్డ్ ఫ్లూ వల్ల చాలా పెద్ద నష్టం వచ్చింది. దానితోబాటు పశువులు గొర్రెలలో blue tongue and foot and mouth డిసీజెస్ రావడం వల్ల చాలా పశువులు చనిపోయాయి. ఎక్కడెక్కడ ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలను పట్టించుకొని ఏ విధంగా రెమెడియల్ మెజర్స్ తీసుకోవాలనేది ఆలోచిస్తున్నాము. గొర్రెలు చనిపోతున్న విషయం మా దృష్టికి వచ్చినప్పుడు కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. చనిపోయిన గొర్రెలను రిప్లేస్ చేయలేము. గతంలో గొర్రెలు చనిపోతే బ్యాంకుల ద్వారా అదనంగా లోన్స్ యిప్పించే కార్యక్రమం చేసేవారు. గొర్రెలకు యిన్స్యూరెన్స్ చేసే కార్యక్రమం మేము మొదలుపెట్టాము. ఇప్పటికి 10 లక్షల గొర్రెలకు యిన్సూరెన్స్ చేశాము. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని గొర్రెలకు యిన్సూరెన్స్ చేసే కార్యక్రమం చేపడుతున్నాము. ప్రతి గొర్రెకు రు.40 యిన్సూరెన్స్ ప్రీమియం కట్టవలసి వుండగా అందులో 50 శాతం ఉచితంగా గవర్నమెంట్ యిస్తుంది. గొర్రె చనిపోతే రు.1000 రైతుకు వస్తుంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మేము చేస్తున్నాము. ఇంత చేసినా యింకా చేయవలసింది చాలా వుంది. చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి.

మ.1.10

అధ్యక్షా, ఒకటి మనవి చేయాలి. ఎప్పుడైనా కూడా, ఎక్కడైనా కూడా నిజంగా ఒక్కోసారి అనిపిస్తుంది నాకు. చైనాలాగా ఒక ఇరవై సంవత్సరాల కంటే ముందే భారతదేశంలో ఈ సంస్కరణలు మొదలు పెట్టి ఉండి ఉంటే, మనం ఈ రోజు ఇటువంటి పరిస్థితుల్లో మాట్లాడుకుని ఉండే వాళ్లం కాదు. Even to day China is our role model. మన కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతం అది. వ్యవసాయానికి సంబంధించిన పరిస్థితులు మనంత బాగా కూడా లేవు వారికి కాని, but their growth rate is phenomenon. మేజర్ అడ్వాంటేజ్ ఏమిటంటే, మనం 90వ దశకంలో లిబరలైజేషన్ ప్రాసెస్ మొదలు పెట్టాము, పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు. అంతకు ముందే రాజీవ్‌గాంధీగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆలోచన చేసి మొదలు పెట్టే కార్యక్రమాలు చేస్తే, పి.వి. నరసింహారావుగారి కాలంలో బాగా

ముందుకు సాగింది. 90వ దశకంలో లిబరలైజేషన్ కార్యక్రమం మొదలయింది. కాని చైనాలో అంత కంటే 20 సంవత్సరాల కిందటే లిబరలైజేషన్ మొదలైంది, సంస్కరణలు మొదలయ్యాయి. అన్నిటి కంటే ప్రధానంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుకోండి, గవర్నమెంట్ ఆఫ్ చైనా అనుకోండి deficit financiing కు అవకాశం ఉంటుంది. అవసరమనుకుంటే, పది వేల కోట్లు, ఇరవై వేల కోట్లు, ముప్పై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయవచ్చు. అయితే చైనాలో ఆ deficit financing తర్వాతి సంవత్సరానికి carry forward కాదు. మామూలు సాధారణ భాషలో చెప్పాలంటే అవసరమైన మేరకు నోట్లు ముద్రించుకునే అవకాశం ఉంటుంది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు. అట్లాగే గవర్నమెంట్ ఆఫ్ చైనాకు. ఆ విధంగా గవర్నమెంట్ ఆఫ్ చైనా 70వ దశకంలో అవసరమైన మేరకు, అంటే ఎక్కువ నోట్లు ముద్రిస్తే మళ్లీ inflation సమస్య ఉందనుకోండి ...... అవసరమైన మేరకు ఇరిగేషన్ ప్రాజక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, ఒక పది సంవత్సరాలపాటు డిటేల్డ్ ప్రోగ్రామ్ తీసుకుని మొత్తానికి మొత్తం ఆ దేశానికి సంబంధించి ఇరిగేషన్ ప్రాజక్టులు పూర్తి చేసింది. వ్యవసాయానికి సంబంధించి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. నూటికి అరవై, డెభై శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న వాళ్లను ఆర్థికంగా పైకి తీసుకుని వచ్చే కార్యక్రమం చేశారు. వారు ఒక లెవల్‌కు వస్తూనే ...ఈవేళ కూడా జరుగుతున్నది....చైనాలో ప్రతి సంవత్సరం ఒక ఫోకస్డ్‌గా ఎవరెవరైతే గ్రామాల నుంచి పట్టణాలకు రాగల్గుతారో వారందరినీ వ్యవసాయం నుండి తప్పించి, వాళ్లకు better avenues, better opportunities ఇప్పించి, ప్రతి సంవత్సరం ఫోకస్డ్‌గా పట్టణాలకు తీసుకుని వచ్చి, better ways of living అవకాశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇంత చేసినా కూడా, గ్రామాల్లో సేద్యపు నీటి రంగంలో ఇంత పెట్టుబడులు పెట్టినా, వ్యవసాయ రంగంలో ఇన్ని కార్యక్రమాలు చేసినా, ఎక్కువ మంది ప్రజలు తక్కువ ఆదాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇప్పటికీ మన రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో కేవలం 26 శాతం మాత్రమే వ్యవసాయ రంగం నుండి వస్తున్నది. కాని దాని మీద ఆధారపడిన ప్రజలు 62 శాతం. 62 శాతం మంది ప్రజలు 26 శాతం ఆదాయం కల్పించే రంగం మీద ఆధారపడి ఉన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు ఉండి, వారిలో ఏ ఒక్కరు అయినా ఉద్యోగం చేసుకుంటే, వారికి ఉన్న రెండు, మూడు ఎకరాల భూమిని ఉద్యోగం లేని అన్నకో, తమ్ముడికో వదిలివేస్తే చాలా మంచి జరుగుతుంది. ఈ విధమైన ఆలోచనలు చైనాలో బాగా చేస్తున్నారు.

ఒకసారి బుద్ధదేవ్ భట్టాచార్య, జ్యోతిబసులను, I met them approximately one and half year back. ఆ రోజు చైనా గురించి టాపిక్ వస్తే నేను వారితో అన్నదేమటంటే, చైనాకు ఉన్న advantage ఏమిటంటే ... they got best of both worlds, namely, they have Reforms and Liberalization as well as Communism మన నాగం జనార్దన రెడ్డిలాగా అవసరం ఉన్నా, లేకపోయినా ప్రతి రోజూ విమర్శించే వాళ్లుండరు. దాంతోబాటుగానే అనుకున్న కార్యక్రమాలు బాగా చేసుకునే అవకాశం ఉంది. అక్కడ liberalisation and communisin రెండూ ఉన్నాయి కాబట్టే, అక్కడ అంత ఫాస్ట్‌గా గ్రోత్ ఉంది. అవన్నీ నేను చెప్పినపుడు, బుద్దదేవ్ గాని, జ్యోతిబసుగాని కాదనలేకపోయారు. అధ్యక్షా, ఆ విధమైన కార్యక్రమాలు మన రాష్ట్రంలో కూడా జరగాలన్నదే మా ప్రధానమైన, ప్రగాఢమైన విశ్వాసం. అందుకనే ఇరిగేషన్ మీద ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు మొదలుపెట్టాము. ఇరిగేషన్‌తోబాటే వ్యవసాయనికి సంబంధించి చేయవలసిన ప్రతి కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఈ రెండింటితోబాటు సంక్షేమానికి ఏ మాత్రం తక్కువ లేకుండా బీద వర్గాలకు సంబంధించి ప్రతి మేలు చేసే విధంగా ఎస్సీ గాని, ఎస్టీ గాని, బి.సి. గానీ, మైనార్టీలు గాని, ఫిజికల్లీ హ్యాండికేప్డ్ గాని, వుమెన్ అండ్ ఛైల్ వెల్ఫేర్ గాని ఏ ఒక్క చోట కూడా తక్కువ చేయడం లేదు. ప్రతి చోట చేసుకుంటూనే ఉన్నాము. అయితే ఇవన్నీ ఎలా చేయగల్గుతారని మీరు అడగవచ్చు. ఈ రిఫామ్స్ వల్ల, రాష్ట్రానికి వస్తున్న అదనపు ఆదాయాల వల్ల, లేదూ మేము చేస్తున్న innovative thinking వల్ల వస్తున్న అదనపు ఆదాయాలు

గ్రామాల్లోని పట్టణాల్లోని ప్రతి పేద వాడికి ఏ విధంగా చేర్చే కార్యక్రమం చేస్తున్నామో మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు కేంద్రంలో మనకు అనుకూలమైన ప్రభుత్వం ఉంది. యూ.పి.ఏ. ప్రభుత్వం వీలున్న చోట మనకు చాలా బాగా సహాయం చేస్తున్నది. JNNURM కింద మన రాష్ట్రానికి కేంద్రం నుండి వేల కోట్ల రూ.లు వస్తోంది. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే చాలా ఎక్కువుగా మన రాష్ట్రానికి నిధులు వస్తున్నాయి. AIBP కింద దేశంలో ఏ రాష్ట్రానికి రానంతగా మన రాష్ట్రానికి డబ్బు వస్తోంది. అటు కేంద్రం నుండి వచ్చే సహాయం, ఇటు రాష్ట్రానికి సంబంధించి పెరిగిన అదనపు ఆదాయాల్ని అన్ని రకాలుగా ఫోకస్డ్‌గా ఖర్చు పెడుతున్నాము. రాష్ట్ర ప్రజలకు శాశ్వతమైన ప్రయోజనాలు కలిగేటట్లు ఖర్చు పెడుతున్నాము. మరి అటువంటప్పుడు దీనిని ఫోకస్ కాదని అంటే ఎట్లా? దీనికి దశ, దిశ లేదని అన్నారు. యతి ప్రాస కొరకు దశ, దిశ అని ఒక రైమ్‌గా ఉపయోగించారు తప్ప ఇంకొకటి కాదు. కేవలం విమర్శ కోసమే విమర్శించడం కొరకు మాట్లాడినట్లుగా ఉందని అనుకుంటున్నాను.

అధ్యక్షా, మొన్న చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి గురించి చెప్పారు. ఎవరైనా తెలియని వారు విద్యుచ్ఛక్తి గురించో లేకపోతే ఈరోజు ఉన్న power situation కు సంబంధించి మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైంది, మీరు సక్రమంగా చేయలేకపోతున్నారని తెలియని వారు ఏ ఒక్కరైనా అంటే పట్టించుకునే వాడిని కాదు. కాని తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు .........వారు హౌజ్‌లో లేరు కాబట్టి నేను ఆయన గురించి ఎంత తక్కువగా విమర్శిస్తే అంత మంచిది అనుకుంటున్నాను. వారు ఉన్నప్పుడు విమర్శిస్తే అది వేరు. కాని అధ్యక్షా, కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరం తప్పకుండా ఉంది. రాష్ట్ర ప్రజల దృష్టికి, శాసనసభ దృష్టికి తీసుకుని రావలసిన అవసరం ఉంది.

1993-94వ సం.లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, నాలుగు ప్రయివేట్ కోల్ బేస్డ్ పవర్ ప్రాజక్ట్స్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. హిందుజాకు సంబంధించి 1000 మె.వా. ప్రాజక్టు, బి.పి.ఎల్.కు సంబంధించి 500 మె.వా., జి.వి.కె.కు సంబంధించి 500, బ్రూక్లీకు సంబంధించి 500 మె.వా. మొత్తం 2500 మె.వా. సామర్థ్యం గల పవర్ ప్రాజక్టుల ఏర్పాటు గురించి పి.పి.ఏ.లు ఎంటర్ అయ్యాము ఇన్ ప్రిన్సిపుల్. కాని చంద్రబాబునాయుడుగారికి బొగ్గు ఆధారిత ప్రాజక్టులంటే అంత కోపం ఎందుకో తెలియదు. బొగ్గు చూడటానికి నల్లగా ఉంటుంది కాబట్టి ఇష్ట పడలేదే ఏమో నాకు తెలియదు కాని, కోల్ బేస్డ్ పవర్ ప్రాజక్ట్స్ తీసుకుని రావడానికి ఏ మాత్రం అంతకు ముందు చేసిన కార్యక్రమాల్ని కొనసాగించలా. 1994వ సం.లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ నాలుగు కోల్ బేస్డ్ ప్రాజక్టుల్లో కనీసం ఏ ఒక్క ప్రాజక్టును అయినా చేపట్టలేదు. Not even one of them had seen the light of the day. If they are not able to produce or construct the facilities, the Government should have looked into it. At least AP Genco should have done it or else Electricity Board should have done it. ఏమి చేసినట్టు ఆయన? మొత్తానికి మొత్తం నాలుగు ప్రాజక్టులు అటకెక్కితే, ఆనేళ ప్రయివేట్ వారు ఎవరైనా రాకపోతే, కనీసం ఎ.పి జెన్‌కో ....అప్పుడు జెన్‌కో లేదనుకోండి, ఎపిఎస్ఇబి తోనే ఇటువంటి కార్యక్రమాలు చేయించి ఉండాలి కదా! దాని గురించి పట్టించుకునే పట్టించుకోలేదు.

ఇక విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముద్దనూరులో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజక్టుకు టెండర్లు కూడా పిలిచారు. బిహెచ్ఇఎల్‌కు ఇవ్వాలని కూడా అనుకున్నారు దాదాపుగా. కాని

ఈయన గారికి బిహెచ్ఇఎల్‌కు ఇవ్వడానికి ఎందుకు మనసు రాలేదో, ఎందుకు ఇష్ట పడలేదో నాకు తెలియదు. మొత్తానికి 1994 నుండి బిహెచ్ఇఎల్‌కు ఇవ్వడానికి ఏదో ఒక విధంగా అడ్డంకులు సృష్టించసాగారు. ఆఖరుకు 2000 సంవత్సరం వరకు అంటే ఆరు సంవత్సరాలు అధ్యక్షా ..........

మ.1.20

2003 వరకూ అనుకుంటాను, if I am right, దీనిని అటకెక్కించారు. మధ్యలో చైనా డెవలపర్ వస్తాడని, మెషిన్ సప్లయి చేస్తాడని ఏదో అన్నారు. చైనా పోయింది, రష్యా పోయింది. ఆఖరుకి 2003లో ఆర్డరు ఇచ్చి, అది ఇప్పుడు ప్రొడక్షనులోకి వచ్చే కార్యక్రమం ఉంది.

షార్టు జెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సు 1800 మెగావాట్లకు సంబంధించిన వి, ఇవి త్వరగా అంటే, 2 సంవత్సరాలలో వస్తాయని వీటికి సంబంధించి, 31-3-97న పి.పి.ఎ.లకు అగ్రిమెంట్ అయ్యారు. అధ్యక్షా, బొగ్గు అందంగా వుండదని కాబోలు దానిని పక్కన పెట్టి, నాఫ్తా అయితే చాలా బాగుంటుందని, నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజెక్ట్సు 1997లో పి.పి.ఎ.లకు ఎంటర్ అయ్యారు. అయితే 400 మెగావాట్లు, ల్యాంకో మరియు కొండపల్లి తప్ప, మిగిలినవేవీ, 2000-01లో ల్యాంకో వచ్చిందనుకుంటాను, కనీసం మిగిలిన వేవీ ఈ సంవత్సరం వరకూ రాలేదు. ఈ 1800 మెగావాట్ల 4 ప్రాజెక్టులలో, ల్యాంకో అప్పుడే న్యాఫ్తా ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది, మొదలు పెట్టేక నాఫ్తా నుంచి గ్యాస్‌కు మార్చుకున్నారు. ల్యాంకోకు అంతో ఇంతో గ్యాస్ వచ్చే కార్యక్రమం అప్పుడు జరిగింది. గెయిల్ ద్వారా – లేని గ్యాస్‌కు ఒప్పందం కుదుర్చుకున్నారు చంద్రబాబు నాయుడు గారు. ల్యాంకో, కొండపల్లి పోగా 1500 మెగావాట్ల పవర్ ప్రాజెక్టులకు గెయిల్ వద్ద, ఓఎన్‌జిసి వద్ద గ్యాస్ లేకపోయినా, వాళ్లు ఇవ్వలేమని అన్నా వినలేదు. అధికారులు చెబుతున్నారు, ఇవ్వలేము కుయ్యో మొర్రో అన్నా కూడా వినలేదని. మీరు సంతకాలు పెట్టండి, మీరు ఇస్తామంటే బ్యాంకుల ద్వారా ఋణాలు వస్తాయి, తర్వాత ఏదో విధంగా జరుగుతుంది అని, వాళ్ల చేత బలవంతంగా సంతకాలు పెట్టించుకుని, అగ్రిమెంట్సు ఎంటరయ్యారు. ఇది ఎంత అన్యాయం అధ్యక్షా? గెయిల్ ఈ ప్రైవేటు ప్రొడ్యూసర్స్‌కు పవర్ సప్లయి చేయకపోతే, దాని వల్ల కరెంటు ఉత్పత్తి చేయలేకపోతే, దానికి సంబంధించి నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఇదెక్కడి న్యాయం? గెయిల్ ఈ ప్రైవేటు ప్రొడ్యూసర్స్‌కి గ్యాస్ సరఫరా చేయాలి. వాళ్లు సరఫరా చేయకపోతే, వీళ్లు ఈ లోపల పవర్ ప్రాజెక్ట్సు కడితే, కట్టిన పవర్ ప్రాజెక్ట్సుకి సంబంధించిన క్యాపిటల్ కాస్టుకి సంబంధించిన నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. అటువంటి నష్టం రూ.1200 కోట్లు సంవత్సరానికి. సంవత్సరం క్రితం దాదాపు ప్రాజెక్టులు పూర్తి చేశాం. మా సంతోషం ఏమిటంటే, రూ.1200 కోట్లు మేము కట్టలేము, నాఫ్తా క్లాజు తీసివేయాలి, గ్యాస్ వచ్చినపుడే తీసుకోవాలి అని రోశయ్య గారు చాలా పెద్ద ఎఫర్ట్ చేసి, కనీసం రూ.1200 కోట్లు తీసివేసే కార్యక్రమం చేపట్టారు. రూ.1200 కోట్లు విషయంలో మేము గాని, మా ప్రభుత్వం గాని ఈ అగ్రిమెంట్సును మళ్లీ తిరగతోడలేకపోయి వుంటే అప్పనంగా రూ.1200 కోట్లు ఈ 3 ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్సుకు కట్టవలసి వచ్చేది. దీనికంతటికీ కారణం చంద్రబాబు నాయుడు గారు తప్ప ఇంకొకరు కాదు. నేనేదో వారిని విమర్శించాలని లేనే లేదు గాని, మీ దృష్టికి తెస్తున్నాను.

మరో ముఖ్య విషయం, చాలా మందికి ఇక్కడున్న వాళ్లకు గుర్తుండే వుంటుంది. 7-8 సంవత్సరాల క్రితం ప్రతి రోజు వార్తాపత్రికలలో వచ్చేది, ఎల్.ఎన్. జి టెర్మినల్ కాకినాడలో వస్తోంది అని. కోల్ బేస్డ్ కి పోతే ఎల్ .ఎన్.జి. టెర్మినల్ అవసరం లేదని, ఐ.ఓ.సి. రూ.20 వేల కోట్ల ఖర్చుతో ఎల్.ఎన్.జి. టెర్మినల్ పెడతామంటూ, వాళ్లు అడిగింది 1000 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి అయ్యే విధంగా స్థాపిస్తామని, దానిలో 500 మెగావాట్లు

మీరు, అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకోండని అన్నారు. అప్పుడు వాళ్లన్నారు మాకు 500 మెగావాట్లు అవసరం లేదు కాబట్టి 500 మెగావాట్లు ఉత్పత్తి చేసినా మేము తీసుకోలేము అని. వాళ్లంతట వాళ్లే ఎల్.ఎన్.జి. టెర్మినల్ పెట్టేవాళ్లు కొంత కాకపోతే కొంత అయినా డెఫినిట్ మార్కెట్ ఉంటుందా అని చూశారు. అది కూడా ఇవ్వలేదు. దానితో వాళ్లు ఎల్.ఎన్.జి. టెర్మినల్ మానుకుని వెళ్లిపోయారు. అదే సంవత్సరంలో గుజరాత్‌లో ఎల్.ఎన్.జి. టెర్మినల్ వచ్చింది. ఈవేళ ఎల్.ఎన్.జి. టెర్మినల్ వచ్చి వుంటే ఈ 3 గ్యాస్ ఆధారిత 1500 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్సు ఏవైతే వున్నాయో అవి ఓఎన్‌జిసి గాని, గెయిల్ గాని సప్లయి చేయలేకపోయినా ఎల్.ఎన్.జి. టెర్మినల్ ఉంటే దాని ద్వారా గ్యాస్ వచ్చే అవకాశం ఉండేదే. అది కూడా రాకుండా చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది తప్ప మరొకరిది కాదు.

ఇవన్నీ చేసి ఈవేళ అంటున్నాడు ఈ రాష్ట్రంలో కరెంటు వెతలకు కాంగ్రెసు ప్రభుత్వం కారణమని. ఏదైనా కరెంటు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ పెట్టాలంటే, కనీసం 4 సంవత్సరాలు పడుతుంది. అల్లావుద్దీన్ అద్భుత దీపం ఏదీ లేదు మన దగ్గర. రేపు వచ్చేది కాదు. ఇటువంటి సమస్యల గురించి మేము ప్రతిపక్షంలో ఉండగా మాట్లాడేము. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎ.పి.జెన్కో పూర్తిగా పునర్వైభవాన్ని సంతరించుకునే కార్యక్రమం జరుగుతోంది. ఈ ప్రభుత్వంలో ఒక్క జెన్కో ద్వారా 8,963 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి చేసే కార్యక్రమాలను ఇప్పటి నుంచే మొదలు పెడితే 2008లో అవుతుంది. 11వ ప్లానులో 9 వేల మెగావాట్లకు సంబంధించి పవర్ ఉత్పత్తి చేసే కేంద్రాలను ఎ.పి. జెన్కో మటుకే చేసే కార్యక్రమాలు చేస్తున్నాము. ప్రభుత్వరంగ సంస్థలను మళ్లీ పునర్వైభవానికి తెచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

స్ట్రాంగ్ పాయింట్ ఒకటి ఉంటే, స్ట్రాంగ్ బేస్ ఉంటే ప్రైవేట్ ఉత్పత్తిదారుడు వస్తాడు. లాభం ఉంటే వస్తాడు లేకపోతే మూసుకుంటాడు. ప్రభుత్వరంగ సంస్థలు ఎప్పుడూ ప్రజలకు మేళ్లు చేసి, ప్రభుత్వానికి సంబంధించిన అవసరాలను తీర్చే కార్యక్రమాలను అవి చేస్తాయి. కాబట్టి, ఈవేళ ఆ విధమైన కార్యక్రమాలను చేస్తున్నాము.

మాతోబాటు మాకు ఊతం ఇచ్చే కార్యక్రమంగా నెల్లూరు కృష్ణపట్నం వద్ద అల్ట్రా మెగాపవర్ ప్రాజెక్టును 4 వేల మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోంది. దానిలో మనకు ఎంత కావాలంటే అంత కరెంటును తీసుకోవచ్చు. తక్కువ ధరకు వచ్చే కార్యక్రమం కూడా జరుగుతోంది. అలాగే సింహాద్రికి సంబంధించి 1000 మెగావాట్ల ఎక్స్‌పాన్షన్‌కు పోతున్నాము. ఇవన్నీ రావడానికి ఇంకా 2-3 సంవత్సరాలు పడుతుంది. చాలా త్వరగా రాగలిగింది 1500 మెగావాట్లకు సంబంధించి గ్యాస్ ఆధారిత పవర్ ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేయలేకుండా ఉండటానికి కారణం, ఓఎన్‌జిసి, గెయిల్ వారి అగ్రిమెంటు ప్రకారం సరఫరా చేయలేకపోవడం. కనీసం రిలయెన్స్ అయితే 2008 జూన్ కల్లా ఇస్తామని అంటున్నారు. వాళ్లు ఇవ్వగలిగితే ఇబ్బందే ఉండదు. లేకపోతే 2008 లో ఎంత కష్టపడాలో అనుకుంటేనే భయం వేస్తోంది.

కాని ఒకటి గమనించాలి. ఈవేళ కరెంటు ఇబ్బంది పడటానికి కారణం ఏమిటి? ఈ సంవత్సరం రూ. 912 కోట్లు వ్యవసాయానికి సంబంధించిన కరెంటు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మిగిలిన సబ్సిడీలు అన్నీ కలిపితే దాదాపు రూ.1500 కోట్లు. అధ్యక్షా, పోయిన సంవత్సరం, ఇంతకు ముందు సంవత్సరం కొన్ని ప్రాంతాలలో ఎక్కువ వర్షాలు వచ్చాయి. ముఖ్యంగా కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు వంటి జిల్లాలలో బావులు తవ్వాలంటే ఉదయం ఒక మెషిన్‌ను ఏ కిరాయికో తీసుకుంటే మధ్యాహ్నానికి బావి తవ్వడం పూర్తి అవుతుంది.

మిషన్‌తో తవ్వడం పెద్ద కష్టమైన పని ఏం కాదు. రూ. 4 వేలు లేక 5 వేలతో ఎక్కువలో ఎక్కువ రూ.10 వేలతో 3-4 గంటలలో పూర్తి చేయవచ్చు. ఆ విధంగా నీళ్లు అనగా గ్రౌండ్ వాటర్ బాగా వచ్చింది కాబట్టి ఇంతకు ముందు లేని చోట్ల కూడా బావులు తవ్వే కార్యక్రమం చేస్తున్నారు. మెట్ట రైతులు విపరీతమైన ఇబ్బందులతో ఉన్నారు. ఇప్పుడు అంతో ఇంతో వర్షాలు పడ్డాయి, బావులు తవ్వుకుంటున్నారు. కరెంటు కనెక్షను ఇచ్చినా ఇవ్వకపోయినా, వీలున్న చోటల్లా కొక్కేలు వేసుకుంటున్నారు. వాటిని బలవంతంగా, దౌర్జన్యంగా తీసివేయాలంటే, వాళ్లు రైతులు. ఇబ్బందులు పడుతున్నవాళ్లు.

మ . 1 .30

ఏదో ఒక అవకాశం వచ్చినపుడు వాళ్ల ఆశయం నెరవేర్చుకుంటుంటే మనం ఏదో ఒకవిధంగా వాళ్లకు సహాయం చేసే కార్యక్రమంచేయాలి తప్ప వాళ్లను ఇబ్బందులకు గురి చేయవద్దనే ఉద్దేశ్యంతో మేము అధికారంలోకి వచ్చినపుడు 23 లక్షలు ఉన్న పంపుసెట్లు ఈ రోజు 25, 26 లక్షలుగా పెరిగాయి . ఇంకా ప్రతిరోజు అక్కడ క్కడ పంపుసెట్లు వచ్చినపుడు వ్యవసాయానికి కరంటు అవసరం దాదాపు 11 శాతం పెరిగింది . విపరీతమైన డిమాండ్ పెరిగింది . డిసెంబరు నెలలో ఈ డిమాండ్ చాలా బాగా వచ్చింది . ఆ విధంగా డిమాండ్ వచ్చినపుడు బాగానే ఇబ్బంది పడ్డాము . అదే సమయంలో బొగ్గు ఆధారిత మేజర్ ప్రాజెక్టులు బ్రేక్ డౌన్ కావడం జరిగింది . అవి బ్రేక్ డౌన్ అయినా డిమాండ్ పెరిగింది . ఒక్కొక్కచోట పవర్ కట్‌తో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది . దానికి మేము ఏ మాత్రము వెనుకాడలేదు . ఎంత ఖర్చయినా సిద్ధంగా ఉండి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, అస్సాం నుండి గుజరాత్ వరకు ఎక్కడ పవర్ దొరికినా కొనే కార్యక్రమం చేశాము . అంతకుముందు ఈ సంవత్సరంలో రు . 1500 కోట్లు పవర్ సబ్సిడీగా ఇచ్చినా, మళ్లీ ఈ మూడు నాలుగు నెల లల్లో అదనంగా , యూనిట్ రు . 6, 7 లు అయినా లెక్క చేయకుండా వెనుకాడకుండా కరంటు కొనే కార్యక్రమం చేశాము . ఆ కార్యక్రమం గట్టిగా చేయగలిగాము కాబట్టి అంతగా పెరిగిన డిమాండ్‌ను తట్టుకోగలిగాము . ఒక వైపు వీలున్నచోట ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను మేనేజ్ చేస్తూ, నష్టాలు తగ్గించగలుగుతున్నాము . వాటిని తగ్గిస్తూనే, మరొకవైపు డొమెస్టిక్, గృహ అవసరాలకు సంబంధించి ఏ ఒక్కచోట చార్జీలు పెంచకుండా రైతులకు ఉచితంగా ఇస్తూ ఇండస్ట్రియల్ ట్యారిఫ్‌ను తగ్గిస్తూ, ఆంధ్రప్రదేశ్ కరంటు వ్యవస్థ మొత్తం భారతదేశంలోనే అత్యంత మేలైన కరంటువ్యవస్థగా తీర్చిదిద్దబడింది . We got the highest Plant Load Factor and we must congratulate our Officers, technicians and workers. ఆ విధంగా చేసే కార్యక్రమం చేయకుండా ఎప్పుడయినా ఇబ్బంది వస్తే - I want to take this opportunity to request all the opposition parties to look at our sincerity. మా చిత్తశుద్ధి చూడండి . ఎక్కడయినా సమస్య వస్తే సహకరించండి . సమస్య వచ్చినపుడు మా దృష్టికి తెస్తే దానికి ఎటువంటి ఇబ్బంది లేదు . కానీ రైతులను వారి యొక్క మొరేల్ దెబ్బతీసే కార్యక్రమం చేయవద్దు . ప్రతి చోట రైతాంగానికి ఎక్కడ వీలుంటే అక్కడ అర్థరాత్రి అపరాత్రి ఏ సమస్య వచ్చినా తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . ఈ రాష్ట్రప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం . రైతులకు అన్ని రకాలుగా మేలు చేయాలని ఆలోచించే ప్రభుత్వం . మరీ ముఖ్యంగా మన రైతాంగం బలహీన, దళిత, పేద, చిన్న, సన్నకారు వర్గాలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. ఇటువంటి రైతులకు 2, 3 ఎకరాలు ఉన్న రైతులు ఎంత చిన్న ఇబ్బంది వచ్చినా తట్టుకోలేరు అని మాకు తెలుసు . రాష్ట్రప్రభుత్వం ఎంత ఇబ్బంది ఉన్నా వారికి మేలు చేసే కార్యక్రమం చేస్తున్నాము . ప్రతి ఆదివారం సబ్ స్టేషన్లలో మీటింగ్ పెడుతున్నాము . ఏ సబ్ స్టేషన్‌లో ఇబ్బంది వచ్చినా చేయాలని చెప్పాము . చెప్పిన ప్రకారం ఎన్ని ఇబ్బందలు ఉన్నా 7 గంటలు కరంటు తప్పనిసరిగా

ఇస్తున్నాము . గడచిన మూడు సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు ఎదురయినా దానిని అధిగమించి కరంటు ఇస్తుంటే, చంద్రబాబు నాయుడుగారే అన్నారు . అప్పుడు వారు అధికారంలో ఉన్నారు, మేము ప్రతిపక్షంలో ఉన్నాము . . ఉచిత కరంటు అంటున్నారు , ఒకవేళ పొరబాటున మీరు అధికారంలోకి వచ్చినపుడు ఉచిత కరంటు ఇస్తే , కరంటు తీగలలో కరంటు ఉండదు, బట్టలు ఆరవేసుకోడానికి పనికివస్తుంది అన్నారు . పేపర్లో ప్రకటనలు చేశారు . ఎప్పుడైనా పొరబాటున చంద్రబాబు నాయుడుగారు తన స్వంత అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో కరంటు 7 గంటలు వస్తుందా అని చూడడానికి ఎప్పుడైనా కరంటు తీగ పట్టుకున్నారా అని అడుగుతున్నాను . దయచేసి ఆలోచించండి . చాలా సులభంగా మాటలు చెప్పడం కాదు . రైతాంగం యొక్క తీవ్రమైన ఇబ్బందులను, సంక్షోభాన్ని, కష్టాలు నష్టాలు చూచి, గమనించి ఎంత ఇబ్బందయినా ఆ కష్టాలను తీర్చడానికి చిత్తశుద్ధితో చేస్తున్న కార్యక్రమం . వీటిని అభినందించండి . మీరు అధికారంలో ఉన్నపుడు చేయలేదు . కనీసం మేము చేస్తున్నపుడు విమర్శించవద్దు, కార్యక్రమాలు జరగడం కోసం ఆఫీసర్స్, రైతులలో మొరేల్ పోకుండా చూడాలని కోరుతున్నాను .

అధ్యక్షా, ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలు గ్రామాలలో రైతాంగానికి, సంక్షేమ రంగానికి ఏ మాత్రం తక్కువ లేకుండా ప్రతిచోట కావలసిన మేలు చేసుకుంటూ అవసరమైన మేరకు మౌళిక వసతులు కల్పించడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదు . పరిశ్రమల రంగానికి కావలసిన ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంది . పరిశ్రమల రంగంలో ఎంత ఎక్కువ ఉత్పత్తి సాధించితే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి అంత ఎక్కువగా సాధించడానికి అవకాశం ఉంది . మనం ఒకసారి చైనాతో పోల్చుకుంటే, చైనాలో పరిశ్రమల రంగం ద్వారా వచ్చే ఉత్పత్తి 35 శాతం ఉంటే, భారతదేశంలో 15 శాతం ఉంది . మొత్తం మీద ఈ సరళీకృత ఆర్థిక విధానం వలన , సంస్కరణల వలన ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ గడచిన 10, 15 సంవత్సరాల నుండి పెరిగింది . సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభించిన కొత్తలో మొదటి 5 సంవత్సరాల లలో ఎంత ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్మెంట్ వచ్చిందో చూద్దాము . 91 ఏప్రిల్ నుండి 95 మార్చి వరకు సాధించిన లార్జ్ అండ్ మీడియం స్కేల్స్ ద్వారా స్థాపించబడిన పరిశ్రమలకు రు . 10,066 కోట్లు వచ్చింది . ఒక్కొక్క సంవత్సరానికి సగటు ఇన్వెస్ట్మెంట్ 94-95 సంవత్సరం, అంతకుముందు నాలుగు సంవత్సరాలలో రు.. 2013 కోట్లు వచ్చింది . 95 నుండి 99 వరకు ఈ నాలుగు సంవత్సరాలలో వీటికి సంబంధించి ఇన్వెస్ట్మెంట్ రు . 9739 కోట్లు వచ్చింది . సగటున ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రు 2434 కోట్లు వచ్చింది . భారతదేశం అంతా సంస్కరణల పుణ్యమా అని బాగా పెరుగుతుంటే 95 వరకు ఉన్న సగటు ఇండస్ట్రియల్ ఇన్ఫ్లోర్ పెట్టుబడి రు . 2013 కోట్లు అయితే తరువాత నాలుగు సంవత్సరాలలో రు . 2434 కోట్లు అంటే కేవలం సుమారు రు. 400 కోట్లు మాత్రమే పెరిగింది . 99 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడుగారి రెండవ టెరంలో ఈ అయిదు సంవత్సరాలలో వచ్చిన ఇన్వెస్ట్మెంట్ మొత్తం రు. 5685 కోట్లు, సగటున సంవత్సరానికి కేవలం రు. 1137 కోట్లు , ఇంతకుమునుపు 4 సంవత్సరాల తన పరిపాలనలోనే రు . 2434 కోట్లు వస్తే, చివరి 5 సంవత్సరాల తన పరిపాలనలో , ఆ అయిదు సంవత్సరాలలో వచ్చింది రు .1137 కోట్లు వచ్చింది . పంచపాండవులు, మంచంకోళ్ల సామెతలాగా ఉంది . పార్ట్నర్షిప్ సమ్మిట్స్ అని చంద్రబాబు నాయుడుగారు చాలా చాలా కండక్ట్ చేశారు కానీ కనీసం 5 శాతం కూడా మెటీరియలైజ్ కాలేదు . బాధాకరమైన విషయం ఏమిటంటే - the contribution of manufacturing of the state to that of the country is only six percent. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల రంగానికి సంబంధించిన కంట్రిబ్యూషన్ మొత్తం నేషనల్ ప్రొడక్షన్లో కేవలం 6 శాతం .

మ.1.40

మన జనాభా 7.7 శాతం వుంది. మన రాష్ట్రంలో 7.7 శాతం జనాభా వున్న మేరకైనా కాని మన రాష్ట్రానికి సంబంధించిన ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ లేదు. సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి మిగిలిన రాష్ట్రాలన్నీ పెరుగుతున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు విపరీతంగా పెరుగుతున్నాయి. కాని మనకు ఇతర దేశాల నుంచి వచ్చిన వారు మన ముఖ్యమంత్రిని పొగిడి, డ్రీమ్ క్యాబినెట్ అని, డ్రీమ్ గవర్నమెంట్ అని పొగిడారే తప్ప మనకు పెట్టుబడులు వచ్చిన పాపాన పోలేదు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండగానే భారత దేశానికి ఇతర దేశాల నుంచి మంచి మంచి కార్ల ఫ్యాక్టరీలు వచ్చాయి. ఫోర్డ్, స్కోడా, మిత్సుబిషి, హోండాయ్, వోల్వో, వంటి మంచి మంచి కార్ల ఫ్యాక్టరీలు, చంద్రబాబు నాయుడు గారు మనకు ముఖ్యమంత్రిగా వుండగానే మన దేశానికి వచ్చాయి. అయితే ఒక్కటి కాకపోతే మరొకటైనా మన రాష్ట్రానికి ఆయన ఎందుకు సాధించుకోలేకపోయారని అడుగుతున్నాను.

వోక్స్ వాగన్ మీరు సాధించలేకపోయారని అన్నారు. వోక్స్ వ్యాగన్ విషయంలో ఎవరితో మాట్లాడాలి, ఏ కార్యక్రమాలు చేయాలనే విషయాలకు సంబంధించి, ముందుగా కార్యక్రమం ప్రారంభించిందే చంద్రబాబు నాయుడు గారు. సుష్టర్ అనే ఒక మోసగాడిని రాష్ట్రానికి తీసుకొచ్చిందీ, పరిచయం చేసిందీ, డిన్నర్ ఇచ్చిందీ చంద్రబాబు నాయుడు గారే. మేము అధికారంలోకి వచ్చిన తరువాత, అంతకు ముందు వున్న కార్యక్రమాలనే కొనసాగించాము. సుష్టర్ మోసగాడని సంవత్సరం లోపలే తెలిసిపోయింది. ప్రభుత్వం దగ్గర తీసుకున్న అడ్వాన్స్ కూడా ఖర్చు పెట్టేసాడు, దాని మీద సి.బి. ఐ. ఎంక్వైరీ వేసారు, అది జరుగుతోంది. వోక్స్ వాగన్ మా వల్ల రాలేదని చెప్పడానికి ప్రయత్నం చేస్తే, ఇది మర్యాదా అని అడుగుతున్నాను.

మేము అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమల రంగంలో ఇంతకు ముందు ఎప్పుడూ లేనంతగా పురోగతి జరుగుతోంది. గుంటూరు జిల్లాలో 65, 70 స్పిన్నింగ్ మిల్లులు వచ్చే కార్యక్రమం జరుగుతోంది. తమిళనాడుకు సంబంధించి దాదాపు 10, 12 స్పిన్నింగ్ మిల్లులు నెల్లూరు జిల్లాకు వచ్చే కార్యక్రమం జరుగుతోంది. విశాఖపట్నంలో బ్రాండిక్స్ అనే ఒక పెద్ద సంస్థ తమ ఫ్యాక్టరీని పెట్టబోతోంది. దాదాపు 30,000, 40,000 మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అక్కడ ట్రైనింగ్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి.

ఆదిదాస్ సంస్థ వారు, పోయిన సంవత్సరమే ఫ్యాక్టరీని నెల్లూరు జిల్లాలో నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. ల్యాండ్ అంతా ఇచ్చేసాము. కావలసిన మౌలిక సదుపాయాలను కూడా ఇచ్చేసాము. సంవత్సరం తిరగకుండానే వారు అప్పుడే ఫస్ట్ కన్‌సైన్‌మెంట్ ఆఫ్ షూస్‌ను ఎక్స్‌పోర్ట్ కార్యక్రమం మొదలు పెట్టారు. మన రాష్ట్రానికి సంబంధించిన కొంత మంది ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎం.ఎల్.ఆర్. మోటార్స్ అనే సంస్థను మెదక్ జిల్లాలో కార్లను తయారు చేసేందుకు పెట్టబోతున్నారు. వారికి కావలసిన ల్యాండ్ ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాము. మేమైతే వీటి గురించి ఎక్కువగా మాట్లాడే ప్రయత్నాలు చేయడం లేదు. ఊరికే ఎక్కువగా మాట్లాడితే అటు తరువాత కాకపోతే ఇబ్బందిగా వుంటుందనే ఉద్దేశ్యంతో మేము చెప్పుకోవడం లేదు. మామూలుగానే మాకు పబ్లిసిటీ తక్కువ. పబ్లిసిటీ చేసుకోవడం మాకు చాతకాదు.

కాని కార్యక్రమాలు మాత్రం జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. అదే విధంగా జెమ్ అండ్ జువలరీ పార్క్, టెక్స్‌టైల్ పార్క్, గార్మెంట్ ఫాక్టరీలు మన హైదరాబాదుకు వస్తునాయి. చాలా ఎక్కువగా ఎంప్లాయ్‌మెంట్ క్రియేషన్ వుండే అవకాశాలు వున్నాయి. గడచిన 2 సంవత్సరాలుగా మేము తీసుకున్న ఇనీషియేటివ్స్ వల్లనే ఇంత పెద్ద ఇండస్ట్రీ ఈవాళ వస్తోంది. మరొక రెండు సంవత్సరాలలో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చాలా ఎక్కువగా వుంటుంది. ఈ ఇండస్ట్రీస్ అన్నీ కొద్ది కాలంలోనే ప్రొడక్షన్‌లోకి వస్తాయి. అదే విధంగా ఒక గార్మెంట్ ఇండస్ట్రీకి పునాది రాయి వేయడం జరిగింది. తమిళనాడు బోర్డర్ వద్ద, నెల్లూరు జిల్లాలో మాస్ అనే ఒక పెద్ద గార్మెంట్ ఫాక్టరీ రాబోతోంది.

ఈ విధంగా విపరీతంగా ఇండస్ట్రీలు మన రాష్ట్రానికి వచ్చే విధంగా ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు కూడా ప్రయత్నాలు బాగా జరుగుతున్నాయి. ఐ.టి. రంగానికి సంబంధించి, మేము అధికారంలోకి వచ్చినపుడు, ఈ ఐ.టి. రంగం నిలబడదు, కేవలం రైతుల గురించే మాట్లాడుతున్నారు, వ్యవసాయం గురించే మాట్లాడుతున్నారు, ఐ.టి.ని నెగ్లెక్ట్ చేస్తున్నారని అన్నారు. ప్రతి దాని యొక్క ప్రాధాన్యతనూ కాపాడుతూనే, అంతకు ముందు ఎవరూ చూడని, ఎవరూ పట్టించుకోని రంగాలను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే విధంగా చేస్తూనే, ఏ మాత్రం తగ్గకుండా ఐ.టి.కి ఒక చక్కని ఊతం ఇచ్చే కార్యక్రమం చేసాము. అందుకే ఈ రోజు భారత దేశంలో ఎక్కడా లేని విధంగా గడచిన 2, 3 సంవత్సరాలుగా ఐ.టి. గ్రోత్ 50 శాతానికి తగ్గకుండా వుంటోంది.

ఈ సంవత్సరం ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్ మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి రు.19,000 కోట్లకు తక్కువ కాకుండా వుంటుంది. మరి ఎక్కడ తక్కువ చేస్తున్నాము ? అధ్యక్షా, ఇంతకు ముందు పరిశ్రమలు సక్రమంగా మన రాష్ట్రానికి రాకపోవడానికి మరొక ప్రధానమైన కారణం, ఉత్తరాంచల్, హిమాచాల్ ప్రదేశ్ వంటి కొండ ప్రాంత రాష్ట్రాలలో పెట్టే పరిశ్రమలకు సేల్స్ టాక్స్, ఇన్‌కం టాక్స్ ఇన్‌సెన్టివ్స్‌ను అప్పటి ఎన్.డి.ఎ. ప్రభుత్వం ప్రకటించడం వల్ల చాలా పరిశ్రమలు అటువైపు తరలి వెళ్లిపోయాయి. దానివల్ల ఇక్కడ పరిశ్రమలు రావడం చాలా వరకూ తగ్గిపోయింది. ఈవాళ కొత్తగా ఒక కాన్‌సెప్ట్ వచ్చింది. అది ఎస్.ఇ.జడ్. కాన్‌సెప్ట్. కొండ ప్రాంత రాష్ట్రాలలో ఎటువంటి కన్‌సెషన్లు ఇస్తున్నారో, ఇక్కడ ఎస్.ఇ.జడ్.లలో కూడా అదే రకమైన కన్సెషన్లు వుంటాయి. Is it not the responsibility of the state government to see that every effort is done and ensure that every SEZ that can come up should come up? అధ్యక్షా, మన రాష్ట్రం వెస్ట్‌బెంగాల్, హర్యానా, పంజాబు రాష్ట్రాల మాదిరిగా ల్యాండ్ తక్కువగా వున్న రాష్ట్రం కాదు. దాదాపుగా వెస్ట్ బెంగాల్ కంటే మనం ఏరియాలో రెట్టింపు ఎక్కువగా వున్నాము. జనాభా కాని, పార్లమెంటు సీట్లు కాని సమానంగా వుంటే వుండవచ్చు కాని ఏరియా విషయంలో మనం రెట్టింపు ఎక్కువగా వున్నాము.

మనకు కావలసినంత ల్యాండ్ వుంది. జలయజ్ఞం ఈ రాష్ట్రంలో పూర్తయిన తరువాత, 3.96 కోట్ల ఎకరాలలో అంటే 60 శాతం మటుకు నీటి పారుదల సౌకర్యం వుంటుంది. ఇంకా దాదాపుగా 40 శాతం ల్యాండ్‌కు సౌకర్యాలు వుండవు. మెట్ట వ్యవసాయం పూర్తిగా రెమ్యూనరేటివ్ కాకుండా వుంది. ఇటువంటి పరిస్థితులలో ఎస్.ఇ.జడ్.లను వీలైనంత ఎక్కువగా తీసుకొచ్చే కార్యక్రమం చేయడంలో తప్పేమిటని అడుగుతున్నాను. మేము ఎక్కడ ఏ కార్యక్రమం చేసినా విమర్శించే కార్యక్రమమే పెట్టుకున్నారు తప్ప మరొకటి కాదు. ఇదంతా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంగా

ఎస్.ఇ.జడ్.లు అయ్యే అవకాశమే లేదని నేను మనవి చేస్తున్నాను. కారణమేమిటంటే, ఎస్.ఇ.జడ్. లలో ప్రమోటర్ మరొకరికి భూములను లీజుకు ఇచ్చుకోవచ్చు కాని, అమ్ముకోడానికి లేదు.

ఇదే కాకుండా 35 శాతం ల్యాండ్ నేరుగా పరిశ్రమలకు ఇస్తే, మిగిలిన 65 శాతం కామన్ ఫెసిలిటీస్‌కు, ఇళ్లు కట్టుకోవడానికీ వాడుకోవచ్చు. మన కళ్ల ముందరే జరుగుతున్నాయి. బి.హెచ్.ఇ.ఎల్. కాని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కాని, ఇటువంటి పెద్ద పెద్ద గవర్నమెంట్ సంస్థలు చూడండి. 15,000 ఎకరాల ల్యాండ్‌ను స్టీల్ ప్లాంట్‌కు అక్వైర్ చేసాము. మొత్తం ల్యాండ్‌లో ఫాక్టరీ వుండదు. 10, 15 శాతం ల్యాండ్‌ను ఫాక్టరీకి వాడుకుని, మిగిలిన 90 శాతం ల్యాండ్‌లో ప్లాంటేషన్స్, వర్కర్లకు క్వార్టర్లు, హౌజింగ్ ప్రోగ్రామ్స్ వంటి కార్యక్రమాలను చేసుకుంటారు. ఐ.డి.పి.ఎల్., బి.పి.ఎల్ వంటి సంస్థలను చూడండి. 10, 20 శాతం ల్యాండ్‌లో కూడా ఫాక్టరీ ప్రెమిసెస్ వుండవు. మిగిలిన 80 శాతం కామన్ ఫెసిలిటీస్, హౌజింగ్ కార్యక్రమాలు వుంటాయి.

ఇవన్నీ ఆలోచించే, ఎస్.ఇ.జడ్.లలో సుమారు 30, 35 శాతం ఫాక్టరీకి, మిగిలిన 65 శాతం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కాని వాడుకోవాలని అన్నారు. చైనాలో ఎక్కువగా 20 వేలు, 30 వేలు, 40 వేల ఎకరాలు, లక్ష ఎకరాలలో కూడా ఈ ఎస్.ఇ.జడ్.లు వుంటున్నాయి. ఇటువంటి ఎస్.ఇ.జడ్.లు ఏర్పాటు చేసే కార్యక్రమాలకు కొన్ని మౌలిక సదుపాయాలు కావాలి. ఎయిర్‌పోర్టు, ట్రెయిన్ ఫెసిలిటీస్, పోర్ట్ ఫెసిలిటీస్ కావాలని అంటారు. పోర్ట్ ఫెసిలిటీస్ చాలా ప్రధానంగా వుంటాయి. నెల్లూరులో ఎక్కువగా ఇండస్ట్రియల్ గ్రోత్ వస్తోంది అంటే కారణం పోర్ట్ ఫెసిలిటీస్ వల్లనే.
మ. 1.50

విశాఖపట్టణం, కాకినాడలలో యిండస్ట్రియల్ గ్రోత్‌కు ప్రధాన కారణం పోర్ట్. ఎక్కడైనా పోర్ట్ ఫెసిలిటీస్ వుంటే, ఇండస్ట్రియల్ గ్రోత్ బాగా వుంటుంది. కానీ యింటర్‌ల్యాండ్ ఏరియాస్‌లో , కోస్టల్ ఏరియాస్ కాని ఏరియాస్‌లో, తెలంగాణా, రాయలసీమ ఏరియాస్‌లో ఎక్కడైనా సరే యస్ఇజడ్‌లు రావడానికి అవకాశం వుంటే, ఆ అవకాశాలను వదలడం లేదు. అనంతపురంలో సైన్స్ సిటీ కన్సోర్షియం కొరకు రు. 1 లక్ష కోట్లు ఖర్చు చేస్తామని అంటున్నారు. 20 వేల ఎకరాలో, 40 వేల ఎకరాలో భూమి కావాలని అంటున్నారు. కావాలంటే అక్కడి స్థానిక శాసనసభ్యులను అడగండి. అక్కడి స్థానిక శాసనసభ్యులను ఎకరం భూమి విలువ రు. 30 వేలు, రు. 40 వేలు వుంటుందా అని నేను అడుగుతే రు. 20 వేల నుండి రు. 22 వేల వరకు ఎకరం భూమి విలువ వుంటుందని వారు చెప్పారు. అనంతపురం జిల్లాలో అడ్వాంటేజ్ ఒక రోడ్డు వేసుకుంటే దేవనహళ్లి యింటర్‌నేషనల్ ఎయిర్ పోర్ట్ 60 కిలోమీటర్ల దూరంలో వుంటుంది. మంచి రోడ్డు వేసుకుంటే 15 నిముషాల్లో అక్కడికి పోవచ్చు. That is the only advantage that place has. The major dis-advantage is water. అక్కడ డిజ్ఎడ్వాంటేజ్ నీరు. రెండు టియంసి నీరు యివ్వండని అన్నారు. మిగతా నీరు విషయంలో నెల్లూరు దగ్గర డిజనరేషన్ ప్లాంట్ పెట్టుకొని నెల్లూరు నుండి యిక్కడికి పైప్ లైన్ వేసుకుంటామని అన్నారు. వారి ఖర్చు, వారి డబ్బు. 20, 30 , 40 వేల ఎకరాల భూమి కావాలంటే ఎకరానికి కనీసం రు. 1 లక్ష, రు. 1.50 లక్షలు యివ్వవలసి వుంటుందని వారికి చెప్పడం జరిగింది. అంతే కాకుండా ప్రతి వారికి ఉద్యోగావకాశం యిస్తామని అన్నారు. రైతు లక్షన్నర రూపాయలు బ్యాంకులో వేసుకుంటే సంవత్సరానికి రు. 9 వేలో, రు. 10 వేలో ఆదాయం వస్తుంది. మామూలుగా ఎకరానికి అంత ఆదాయం రాదు. ఒకవైపు ఆదాయం, మరొక వైపు వారి పిల్లలకు ఉద్యోగావకాశాలు వచ్చే కార్యక్రమం చేస్తున్నాము. జిల్లా శాసనసభ్యులు, ప్రజలు యింత పెద్ద అవకాశం వచ్చినందుకు సంతోషంగా వున్నారు. కానీ యిక్కడున్న కొంతమంది విమర్శించే కార్యక్రమం

చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? ఎక్కడైనా మంచి కార్యక్రమం జరుగుతూ వుంటే అభినందించవచ్చు. కానీ ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వారు, ప్రధాన ప్రతిపక్ష నేత అదేదో మూడు సంవత్సరాల క్రితం అధికారం పోవడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదమని ఈ రోజుకూ అనుకుంటాడు. తన తప్పు వల్ల అధికారం పోయిందని అనుకోనే అనుకోడు. ఈ రోజు కూడా మేము ఎప్పుడు అక్కడికి పోతామా, తను ఎప్పుడు యిక్కడ కూర్చుంటానా అని అనుకుంటూ వుంటాడు. తప్పు చేస్తే మేము పోతాము, ఎవరు శాశ్వతం కాదు. కొంత ఓపిక వుండాలి కదా అని అడుగుతున్నాను. ఏ ఓపికా లేకుండా వుండే పరిస్థితి ఎందుకు? ప్రతి దానికి వక్ర భాష్యం ఎందుకు చెబుతారు?

అధ్యక్షా యిప్పటికి రెండు గంటలు అయింది ఉపన్యాసం మొదలుపెట్టి. మరొక పది నిముషాల్లో ముగిస్తాను. అధ్యక్షా, రెవిన్యూ డెఫిసిట్ విషయంలో 1956 నుండి 1994 వరకు 128 కోట్ల రూపాయల రెవిన్యూ సర్‌ప్లస్ వుండేది. 1994 నుండి 2004 వరకు రెవిన్యూ డెఫిసిట్ రు. 22,156 కోట్లు. స్వర్ణయుగం, చంద్రబాబు యుగం అది. అప్పుడు రెవిన్యూ డెఫిసిట్ రు.22,156 కోట్లు. అప్పు మేరకు ఆస్థులు సృష్టించలేకపోతే దాన్ని రెవిన్యూ డెఫిసిట్ అంటారు. ఈనాడు యిరిగేషన్‌కు రు. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము. హౌసింగ్ పైన బడ్జెట్‌లో రు. 4000 కోట్లు, రు. 5000 కోట్లకు తక్కువ లేకుండా యిస్తారు రోశయ్య గారు. ఇరిగేషన్ కొరకు రు. 13 వేల కోట్లు యిస్తారేమోచూడాలి. ఇరిగేషన్ పైన, హౌసింగ్ పైన ఏవరేజ్‌న రు. 15 వేల కోట్ల నుండి రు. 17 వేల కోట్ల వరకు బడ్జెట్ వుండబోతోంది. అప్పు రు. 8 వేల కోట్ల కంటే ఎక్కువ వుండదు. రెవిన్యూ సర్‌ప్లస్ స్టేట్ కాబోతున్నది మన స్టేట్. అంటే తీసుకున్న అప్పుల కంటే ఆస్థులు పెంచే కార్యక్రమం యిది.. ఒక రూపాయి అప్పు తెస్తే రెండు రూపాయలు ఆస్థులు పెంచే కార్యక్రమం జరుగుతున్నది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా రు. 50 వేల కోట్లు అప్పు చేస్తే అందులో రు. 22 వేల కోట్లు డెఫిసిట్ క్రింద పోయింది. అంటే రూపాయి అప్పు తెస్తే అర్థ రూపాయి పెట్టుబడిగా చూపించారు, అంటే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద చూపించారు.. మిగతా డబ్బు స్నో రాసుకోవడానికి, పౌడర్ పూసుకోవడానికి సరిపోయింది. మాట్లాడితే ' మమ్మల్ని చూడండి' అంటారు. ఈ రాష్ట్రం డెట్ ట్రాప్ రాష్ట్రం అయిందని అన్నారు. అందుకు చెబుతున్నాను. వారు క్రియేట్ చేసిన డెట్ ట్రాప్ నుండి బయటపడుతూ వున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అప్పు చేయడం తప్పు కాదు. అప్పు చేసి యిరిగేషన్ ప్రాజెక్టులు కట్టు. పేదవారికి ఇళ్లు, రోడ్లు, విద్య, స్కూల్ బిల్డింగ్స్ కట్టు. హాస్పిటల్స్ కట్టు. వాటి కోసం అప్పు చెయ్యి. కానీ అప్పు చేసి స్నో , పౌడర్ పూసుకోవద్దు. పబ్లిసిటీ కోసం అప్పు చేయవద్దు. ఆ విధంగా అప్పు చేయవద్దని కోరుతున్నాను. కొంచెం అప్పుతో ఆస్థులు బాగా పెంచే కార్యక్రమం మేము చేస్తున్నాము. అధ్యక్షా, యిందిరమ్మ గురించి డిటెయిల్డ్‌గా మాట్లాడుదామనుకుంటున్నాను, కానీ టైమ్ లేదు.

పెన్షన్స్ విషయంలో మేము అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల్లో కలిపి ఒకటిన్నర లక్షల పెన్షన్స్ యిచ్చాము. 2006 ఏప్రిల్ నాటికి మన రాష్ట్రంలో పెన్షన్స్ సంఖ్య 21 లక్షలు వుంటే యిందిరమ్మ పెన్షన్స్ 10 లక్షలు అధ్యక్షా. అంటే మొత్తం 31 లక్షల పెన్షన్స్ యిస్తున్నాము అధ్యక్షా. ఈ రెండు సంవత్సరాల్లో యిందిరమ్మ పెన్షన్స్ మరో 20 లక్షలు యిస్తే ఈ రాష్ట్రంలో 50 లక్షల మందికి పైచిలుకు పెన్షన్స్ యిచ్చే కార్యక్రమం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ప్రతి వృద్ధునికి, వితంతువుకు, వికలాంగునికి, దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి తమకు దిక్కు లేనందున సహాయం చేయవలసిందిగా కోరితే అటువంటి ప్రతి వారికి పెన్షన్స్ యిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా రు. 50, రు. 75 పెన్షన్ యిచ్చేవారు. ఈనాడు రు. 200 చొప్పున పెన్షన్ యిచ్చే కార్యక్రమం చేస్తున్నాము. 31 లక్షల పెన్షన్స్‌లో కేంద్రప్రభుత్వం యిచ్చేది 4 లక్షల 40 వేల పెన్షన్స్ మాత్రమే. మిగతా పెన్షన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి యిస్తున్నాము. మేము యిన్ని కార్యక్రమాలు ఎలా చేయగలుగుతున్నాము? మా శ్రీనివాస్ అంటూ వుంటాడు ముఖ్యమంత్రికి ఎక్కడి నుండి వస్తాయి యిన్ని మంచి ఐడియాస్ అని. ఇందిరమ్మ కార్యక్రమం Saturation of the conception. చాలామంది ఈ కార్యక్రమం అమలవుతుందా, చేయగలరా అన్నారు. శ్రీనివాస్ లాంటివారు ఇలాంటి మంచి ఆలోచన ఎలా వచ్చింది మా ముఖ్యమంత్రికి అని అన్నారు. నేను మనవి చేస్తున్నాను. ప్రతిరోజు ఉదయం కనీసం గంట సేపు యోగా, ధ్యానం చేస్తాము. బ్రహ్మీ ముహూర్తం అంటూ వుంటారు కదా. అప్పుడు పేద వారిని గురించి ఆలోచన చేయాలి. ఆ తలపులు తలలో వుంటే, రాష్ట్రంలోని సామాన్యులు, పేదల ఆర్థిక స్థితిగతులు బాగు పడాలనే ఆలోచన మనకు వుంటే తప్పకుండా మంచి మంచి ఆలోచనలు వస్తాయి.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

నేను యాజ్ ఎ డాక్టర్ ప్రతి రోజు 200, 300 మంది ఔట్ పేషెంట్స్‌ను చూసే వాడిని. 70 పడకల హాస్పిటల్ రన్ చేసే వాడిని. నాకు జాబ్ శాటిస్‌ఫ్యాక్షన్ వుండేది. కానీ నాకు ఒకటి అనిపిస్తూ వుండేది. నేను ఎంత చేసినా 200 మందికో, 300 మందికో మాత్రమే మేలు చేస్తున్నాను. ఇన్ పేషెంట్స్ 70 మందికి మాత్రమే సేవ చేయగలుగుతున్నాను. పేద వారికి మందులు ఉచితంగా యివ్వగలుగుతున్నాను. ఇంతమటుకు మాత్రమే చేయగలుగుతున్నాను. రాజకీయాల్లోకి నేను రావాలా, వద్దా అనే చర్చ వచ్చినప్పుడు కొంత ఆలోచన చేశాను. పులివెందుల లాంటి వెనుకబడిన తాలూకాను బాగుపర్చుకోవడానికి శాసనసభ్యునిగా వుండడం అవసరం అనే అభిప్రాయంతో నేను రాజకీయాల్లోకి రావడం జరిగింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

రాజకీయాల్లో వుంటే ఒక దశ, దిశ నిర్దేశించడానికి అవకాశం వుంటుంది. మనం చేసే ఆలోచనల వల్ల, పాలసీ నిర్ణయాల వల్ల , మనం చేసే ఖర్చుల వల్ల ఆదాయం ఎలా వస్తుందో, ఖర్చు ఎలా చేయాలి అనే ఆలోచన వల్ల ఒక ప్రాంతానికి, రాష్ట్రానికి కొత్త ఒరవడిని సృష్టించడానికి అవకాశం వుంటుంది.

మ. 2.00

దానికి ఉన్న పరిస్థితులను మార్చడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ఆలోచనలు చేసే తత్వం ఉంది. కాబట్టే, ఉదయాన్నే కూర్చొని గంట సేపు యోగా చేస్తున్నాను. అలా యోగా చేసేప్పుడు, మంచి మంచి ఆలోచనలు వస్తాయి. ఆ ఆలోచనల్లో భాగమే ఇవన్నీ. ఇందిరమ్మ చెరువులు, ఇళ్ల వంటివి కానీయండి. బేసిక్‌గా మనిషి అన్న వాడికి, పేద వాడికి మేలు చేయాలనే ఆలోచన ఉండాలి. మరీ ముఖ్యంగా ప్రభుత్వంలో, అధికారంలో ఉన్న వారికి మరీ ఎక్కువగా ఉండాలి.

లేని సమస్యలను తెచ్చి పెడుతున్నామనే మరో విమర్శ మాపై ఉంది. మాకు లేని సమస్యలను తెచ్చిపెట్టే ఆలోచన లేదు. ఎక్కడైనా సమస్య ఉంటే దాన్ని పరిష్కరించాలనే ఆలోచనే చేస్తున్నాము. ఉదాహరణకు, చాలా ఏళ్లుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, కమ్యూనిస్ట్ సోదరులు చాలామంది అనంతపూర్‌కి పది టి.ఎమ్.సి.ల నీరు ఇవ్వాల్సింది గట్టిగా అడిగేవారు. పది టి.ఎమ్.సి.ల నీరు మీరు ఇస్తామని అన్నారు. దీనికి సంబంధించి, ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పించే కార్యక్రమాలు చేయాలని గట్టిగా కోరినా, చంద్రబాబునాయుడు 9 సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నా చేయలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత, కె..సి. కెనాల్‌కి వెళుతున్న నీరు, కె.సి. కెనాల్‌లో కర్నూలు కడపకు వస్తున్న నీటిని, శ్రీశైలం నుండి ఆ పది టి.ఎమ్.సి.ల నీటిని ఇటు ఇచ్చాము. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి , టి.ఆర్.సి. తప్ప మిగిలిన పార్టీల వారిని ఒప్పించి, ఆ పది టి.ఎమ్.సి.ల నీటిని అనంతపురానికి అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. గడచిన పది, పన్నెండు సంవత్సరాలుగా ఈ సమస్యా పరిష్కారం కావాలని అన్ని రాజకీయ పార్టీలు ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాన్ని అడిగినా వారు చేయలేకపోయారు. ఒక పారిశ్రామిక వేత్త నాతో అన్నారేమంటే, 'మీకు ఉన్న పెద్ద advantage ఏమంటే you take fast decision. వేగముగా అవసరమైన నిర్ణయాలు తీసుకొగల్గుతున్నారని కూడా అన్నారు. మంచో, చెడో ప్రజలకు మేలు చేయాలనే బేసిక్ ఆలోచనతో నిర్ణయాలు చేస్తున్నాము. పది కార్యక్రమాలు చేస్తే ఒకటో, అరో తప్పు కూడా కావచ్చు. కానీ కార్యక్రమాలు చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా చేయగల్గుతాము. పది కార్యక్రమాలు చేస్తే తొమ్మిదింటికి రిజల్ట్ వస్తాయి.

ఐ.ఐ.టి.ని అదిలాబాద్‌లోని బాసర లేక మెదక్‌లో ఏర్పాటు చేయాలా అన్న విషయానికి వస్తాను. సమస్యలు పెట్టాలనే ఆలోచనే మాకు లేదు. బాసర అంటే తక్కువ ప్రేమా లేదు, మెదక్ అంటే ఎక్కువ ప్రేమ లేదు. ఎక్కడ ఏది కావాలో చూడ్డానికి ఏర్పాటు చేశాము. నేను ఒక విషయం మనవి చేయాలి. అర్జున్ సింగ్ గారి నుండి ఐ.ఐ.టి. మంజూరైనట్లు లేఖ వచ్చినప్పుడు, ఎయిర్‌పోర్టు, రైలు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక వసతులు తప్పక ఐ.ఐ.టి. దగ్గరగా ఉండాలని ఆ లేఖలోనే చెప్పారు. ఈ మూడింటిని చాలా ప్రధానంగా చూసుకోమని కూడా ఆయన చెప్పారు. నేను ఆయనతో అదే రోజు మాట్లాడదామని అనుకొన్నాను. కానీ ఆయన అందుబాటులో లేరు. నేను హ్యూమన్ రిసోర్సెస్ మినిస్ట్రీకి సెక్రెటరీ అగర్వాల్ గారితో మాట్లాడాను. ఆయన గతంలో మన ఎ.పి. భవన్‌కి రెసిడెంట్ కమీషనర్‌గా కూడా పని చేశారు. మన రాష్ట్ర క్యాడర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు. ఆయన తో మాట్లాడుతూ, బాసరలో ఐ.ఐ.టి. ఏర్పాటు చేయాలని శాసనసభ తీర్మానాన్ని పాస్ చేసిందని, మా అందరి ఆలోచనా అదే నని, మీరు వ్రాసిన లేఖ ప్రకారం చూస్తే ఎయిర్‌పోర్టు, రోడ్డు, రైలు మార్గాలు తప్పక ఉండాలని అంటున్నారు, బాసరలో ఎక్కడ నుండి ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని నేను అంటే, ఆయన చెప్పిందేమంటే, 'సార్ మీరుఎక్కడైనా ఐ.ఐ.టి. ఏర్పాటు చేయాలంటే, అది బాగా నడవాలంటే, ఐ.ఐ.టి. అనేది మాములు కాలేజీ కాదు, రిసెర్చ్ ఓరియంటెడ్ కాలేజీ అని ఐదు, ఆరు వందల కోట్ల రూపాయలపైన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీనిపై ఖర్చు పెడుతుందని, చాలా పెద్ద కాలేజీ అని, అన్నిటికంటే ప్రధానంగా రిసెర్చ్ ఓరియంటెడ్ కాలేజీ కాబట్టి ప్రతి నెలకు ఒకటో, రెండో కాన్ఫరెన్సులు జరుగుతాయని, ఇతర దేశాల ప్రొఫెసర్స్ రావాల్సి ఉంటుందని, ఈ ఇన్‌స్టిట్యూట్ నుండి ఇతర దేశాలకు ప్రొఫెసర్స్ పోవాల్సి ఉంటుందని చెప్పారు. బాసరలో ఐ.ఐ.టి ఏర్పాటు చేస్తే చాలా తప్పు. దయచేసి చేయవద్దని చెప్పారు. నేను మళ్లీ కొంత మందితో మాట్లాడాను. రాజిరెడ్డి ఐ.ఐ.ఐ.టి. ఏర్పాటుకు మూల కారకుడు ఆయన. ఆయనతో మాట్లాడాను. అలాగే, హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ కె.సి. రెడ్డి గారితో మాట్లాడాను. అలాగే మరికొంత మందితో కూడా సంప్రతించి, నాకు చెప్పాలని వారిని కోరాను. ఇవన్నీ ఒకటి రెండు రోజులు ఆలోచించి, I called our M.L.As from Adilabad District ఈ విధమైన పరిస్థితి ఉంది, తప్పకుండా అక్కడ ఇన్‌స్టిట్యూట్ పెడితే

బాగుపడదు. పెద్దగా అభివృద్ధి కావడానికి అవకాశాలు లేవు. హైదరాబాద్ చుట్టుప్రక్కల ఎక్కడో ఒక చోట పెట్టమంటున్నారు అని చెప్పాను. హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఎక్కడ పెట్టాలా అని ఆలోచన చేస్తే, రంగారెడ్డి జిల్లాలో హైటెక్ సిటీ ఉంది, మహబూబ్‌నగర్ జిల్లాకి సంబంధించి, హెదరాబాద్‌కి చుట్టూ 150 కి.మీ. లో అవుటర్ రింగు రోడ్డు వస్తోంది కాబట్టి, హైదరాబాద్ చుట్టూ అభివృద్ధి కావాలి, హైదరాబాద్‌లో హై టెక్ సిటీ ఉంది, మహబూబ్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్టు వస్తున్నది. శ్రీశైలం రోడ్డులో ఫ్యాబ్ సిటీ వస్తోంది, వరంగల్ రోడ్డులో నిమ్స్ యూనివర్శిటీ వస్తోంది. కరీంనగర్ రోడ్డులో బిట్స్ పిలాని వస్తున్నది. అదే విధంగా అన్ని రోడ్ల వైపు ఏదో ఒకటి వస్తోంది కాబట్టి, మెదక్ రోడ్డులో కొత్తగా ఏమీ రావడం లేదన్న ఉద్దేశ్యంతో మెదక్‌జిల్లాకు సంబంధించి ఇది వస్తే బాగుంటుందని కలెక్టర్‌ని అడగ్గా, ఆయన రెండు మూడు సైట్స్ ఉన్నాయని, ఐ.ఐ.టి. ఏర్పాటుకు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ విషయంలో మూడు నాలుగు రోజులు చర్చించి చేశాము. We took a fast decision. ల్యాండ్‌ని కేంద్ర ప్రభుత్వానికి ఎంత తొందరగా హ్యాండోవర్ చేస్తే, వారు చేసే కార్యక్రమాలు వారు తొందరగా చేస్తారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చే మేలు తొందరగా సాధించుకోవాలని డెసిషన్ తీసుకొన్నాము. అదిలాబాద్ జిల్లాకు సంబంధించిన మా ఎమ్.ఎల్.ఏ.లను పిలిచి పరిస్థితిని వివరించాను. బాసరలో ఐ.ఐ.టి. రావడంలేదు కాబట్టి, ఆల్టర్‌నేటివ్‌గా గురుకులం అని పెడుతున్నాము. ఐ.ఐ.టిలో స్థానిక విద్యార్థులకు సీట్స్ వస్తాయో రావో చెప్పలేము. సెలక్షన్ ఆల్ ఇండియా బేసిస్‌పై ఉంటుంది. అదిలాబాద్ వారికి, ఆంధ్ర ప్రదేశ్ వారికి ఎంత మందికి వస్తాయో చెప్పలేము. కానీ గురుకులం కొత్త కాన్సెప్ట్ తీసుకొంటున్నారు, ఈ గురుకులం అనే కొత్త కాన్‌సెప్ట్‌లో మీ జిల్లాకి సంబంధించిన వారికి 330 మంది పిల్లలకు సీట్లు వస్తాయి.డ ఉద్యోగ అవకాశాలు వస్తాయి. సీటు వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి కంప్యూటర్ ఉద్యోగమో, ఐ.టి. ఉద్యోగమో రావడానికి అవకాశం ఉంటుంది. గురుకులానికి సంబంధించిన మేనేజ్‌మెంట్ they are even promising the job. ఉద్యోగం వచ్చేంత వరకు మాది బాధ్యత అంటున్నారు. అటువంటి మంచి ఇన్‌స్టిట్యూషన్ వస్తోంది. స్థానికులకు మేలు జరుగుతుందని అంటే, వారికి ఇష్టం లేకపోయినా, ఐ.ఐ.టి. రాలేదన్న బాధ వారిలో ఉంది. అయినా, వీలు లేకపోతే ప్రత్యామ్నాయంగా ఇదైనా పెట్టించండి అని వారూ అంటే వారితో మాట్లాడి ఈ కార్యక్రమం చేశాము. ఈ విధంగా చేస్తే, నాకేదో భూములు మెదక్‌లో ఉన్నాయని వీరంటారు. ఆ భూములు ఉన్నాయన్న వారు ఆ భూములు లేకపోతే భూములు కొనిచ్చే కార్యక్రమం చేస్తారా. నోటికి ఏదొస్తే అది మాట్లాడడం తప్ప మరొకటి కాదు. ఇది చాలా తప్పు అంటున్నాను. When we are in a responsible position డెసిషన్ తీసుకోవాల్సి వస్తుంది. ప్రతి దానికి ఎక్కడో ఒక చోట వక్ర భాష్యం చెప్పాలంటే ప్రతి చోట ప్రతి ఒక్కరికీ చెప్పవచ్చు. కొంత ఆలోచన చేసి మాట్లాడాలి. లేని సమస్యలు పెట్టాలని మా కెందుకు ఉంటుంది. సమస్యలు తెచ్చుకోవాలని మేమెందుకు అనుకుంటాము. ప్రతిదానికి విమర్శ చేస్తున్నారు. నేను భూములు సరెండర్ చేస్తే విమర్శిస్తారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టినా విమర్శిస్తారు.

ఎత్తి పోతల పథకాల్లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ మంచివే. ఎత్తి పోతలకు విపరీతమైన కరెంటు ఖర్చు ఉంటుంది. అటువంటి చోట మామూలుగా అయితే, ఒక టి.ఎమ్.సి. నీరు పది వేల ఎకరాలకు సరిపోతుంది. ఐ.డి. క్రాప్స్‌కి. అదే ఐ.డి. క్రాప్‌కి through స్పింక్లర్, డ్రిప్ ఇరిగేషన్‌తో అయితే పది హేను వేల ఎకరాలకు సరిపోతుంది. నల్గొండ జిల్లాలో ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ ప్రాజెక్టు క్రింద రెండు లక్షలో, రెండున్నర లక్షలో ఎకరాలు ఉంది. నల్గొండ ఎమ్.ఎల్.ఏ. వెంకటరెడ్డి గారు చాలా సార్లు వారి ప్రాంతానికి నీరు అందించే కార్యక్రమం చేయాలని అడుగుతున్నారు. అదే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకి ఇప్పుడు వస్తున్న నీళ్లతోనే స్ప్రింక్లర్ సిస్టమ్ ద్వారా చేసుకొంటే పది వేల ఎకరాలకు కాకుండా 15వేల ఎకరాలకు నీరు వచ్చే కార్యక్రమం జరుగుతుంది. మొన్న వెంకటరెడ్డి గారికి చెప్పాను. మీ ఏరియాకి నీరు రావాలంటే డ్రిప్ ఇరిగేషన్,

స్ప్రింక్లర్ ఇరిగేషన్ కార్యక్రమం తప్పకుండా చేస్తామని చెప్పాను. 70% ఖర్చు గవర్నమెంట్‌ది మిగిలిన 30% రైతులది. రైతులను ఎందుకు పెట్టుకోమంటున్నామంటే కనీసం ఎంతో కొంతైనా స్టేక్ ఉండాలి, రెస్పాన్సిబిలిటీ ఉండాలి.

మ. 2.10

ఒకసారి ఇరిగేషను లేని భూమికి ఎకరా రూ.30 – 40 వేలు కూడా రాని భూమికి ఇరిగేషన్ వస్తే లక్షన్నర రెండు లక్షల రూపాయలు భూమి రేటు అవుతూ ఉంటే, ఇరిగేషనుకు సంబంధించి ఒక 3 వేల రూపాయలను అదనంగా ఖర్చు పెట్టాలని చెప్పడం జరిగింది. ఆ 3 వేల రూపాయలు కూడా వాళ్ల వద్ద లేకపోతే బ్యాంకుల నుంచి రుణం ఇప్పించడం కొరకు ఏర్పాటు చేస్తున్నాము. ఆ రుణం ఎరిదుకు తను పెట్టుకోవాలంటే అతనికి బాధ్యత ఉండాలన్న ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. ఈ విధంగా మంచి కార్యక్రమాలను మేం చేస్తూ ఉంటే , ఏదో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు డ్రిప్‌ని గురించి, స్ప్రింక్లర్స్ గురించి పుంఖానుపుంఖాలుగా మాట్లాడేవారు. ఇప్పుడు ఈ విధంగా మాట్లాడుతున్నారు. వారు రోజంతా మాట్లాడమన్నా కూడా మాట్లాడతారు, ఈ డ్రిప్ ఇరిగేషన్ మంచిది కాదు, స్ప్రింక్లర్స్ మంచివి కాదని ఇదివరలో ఎప్పుడూ అనలేదు. వారు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మంచిది కాదని అనలేదు. ఈ రోజు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేస్తూ ఉంటే వీటిని చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు వద్దని అంటున్నారు. చిన్న చిన్న దానికి వారు ఎందుకు విమర్శిస్తారో తెలియదు. వారు మాకు నీరు పారిస్తారా లేదా అంటున్నారు.

రాష్ట్రానికి సంబంధించిన రైతాంగానికి అందరికీ ఉచితంగా కరెంటు ఇస్తామని మేము ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ప్రామిస్ చేశామని, తర్వాత ప్రాపర్‌గా ఇమ్ప్లిమెంట్ కావడం లేదని అంటున్నారు. ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ కావాలంటే క నీసం అక్కడక్కడన్నా మీటర్సు ఉంటే , ఏ మేరకు కరెంటు వస్తున్నదీ, ఫ్లక్చ్యుయేషన్సు ఉన్నాయా లేదా అన్న విషయం, కొంత మందికి అయినా కరెంటు సరఫరా అవుతున్నదా లేదా అన్నది చూడ వచ్చు. కనీసం 5 శాతం మందికి అయినా కూడా మీటర్లు పెట్టి, బిల్లు కట్టించే విధానం ఉండాలి. 25 లక్షల మంది రైతులలో 5 శాతం అంటే కనీసం లక్షా 25 వేల మంది రైతులు అయినా బిల్లు కట్టే కార్యక్రమం ఉంటే, మిగిలిన 24 లక్షల మందికి ఉచిత కరెంటు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. ఇన్‌కం టాక్స్ కట్టే పెద్దపెద్ద రైతులకు కూడా , 10 పైసలు, 20 పైసల యూనిట్ ఛార్జీలు వసూలు చేస్తూ ఉంటే, దాని గురించి కూడా కమ్యూనిస్టు సోదరులు , సిపిఎం వారు కూడా '' మీరు ఎలక్షన్సు ముందు రైతులకు కరెంటును నూటికి నూరు పాళ్లూ ఉచితంగా ఇస్తామన్నారు, ఇప్పుడు మీరు చెప్పిన ఎన్నికల వాగ్దానాలకు తూట్లు పొడిచారు'' అంటున్నారు.

అధ్యక్షా, ఏదైనా ఒక కార్యక్రమం చేయాలంటే అది ఎఫిషియంట్‌గా చేయాలంటే చిన్న చిన్న మార్పులు చేస్తే తప్పా? అల్టిమేట్‌గా మా ఉద్దేశ్యాన్ని శంకించ వద్దు. మా చిత్తశుద్ధిని చూడండి. గడచిన 3 సంవత్సరాలలో జరిగిన పనులను చూడండి. ప్రతి దానికీ ఏదో మాట్లాడటం ఇదెక్కడి పద్ధతి అండీ?

ఇంకా కాన్సెప్ట్ స్కూల్సు అవి ఉన్నాయి కానీ, నేను ఒకటి మనవి చేస్తాను. ఈ రాష్ట్రంలో మళ్లీ సెకండ్ జనరేషన్ భూ యజ్ఞం మొదలు పెడుతున్నాము. ఎక్కడెక్కడైతే గడచిన 30 – 40 సంవత్సరాలుగా భూములు పేద వారికి ఇచ్చారో, ఆ భూమిని వారు అభివృద్ధి చేసుకునే శక్తి లేక, ఉంచుకునే శక్తి లేక, పైరు

వేసుకునే శక్తి లేక ఎవరైతే అమ్ముకోవడం జరిగిందో, వారి నుండి కొనుక్కోవడం జరిగిందో అది కూడా చట్టపరంగా తప్పే. కొన్న వాళ్ల దగ్గర నుంచి చట్టపరంగా మళ్లీ వెనుకకు తీసుకోవడం అనే కార్యక్రమం జరుగుతోంది.

రాష్ట్రంలో దాదాపు 55 లక్షల ఎకరాల భూమిని పేద వారికి ఇచ్చిన భూమిని కనీసం 10 – 12 లక్షల ఎకరాల భూమి ఈ విధంగా అన్యాక్రాంతం అయింది. దానిని తిరిగి పేదవారికి తప్పనిసరిగా చేరేలా కార్యక్రమాన్ని మేము చేయాలన్న నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతూ ఎవరైనా అడ్డు వస్తే బుల్డోజరుతో తొక్కిస్తాం, రోలర్సుతో తొక్కిస్తాం అన్నారు. రోలర్సుతో తొక్కించవద్దు, కావాలంటే ప్రక్కకు తీసుకునే కార్యక్రమం చేయండి. కాని తొక్కించవద్దు. తప్పనిసరిగా ఎవరి వద్ద వుండకూడని భూములు ఉన్నాయో వాటిని తప్పనిసరిగా వెనుకకు తీసుకుంటాము. ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమంలో ఏ మాత్రం తేడా వుండదని తెలియజేస్తున్నాను.

మా మేనిఫెస్టోలో డ్రిప్ ఇరిగేషనుకు సంబంధించి 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పి, 70 శాతం ఇస్తున్నామని అన్నారు. అనంతపురం జిల్లాలో 70 శాతం ఇస్తున్నాము. మిగిలిన జిల్లాలలో 60 శాతం ఇస్తున్నాము. మాకూ చేయాలనే ఉద్దేశ్యం ఉంది. ఎంతోమంది రైతులకు సంబంధించి, రెస్పాన్సిబిలిటీ ఉండాలన్న ఉద్దేశ్యంతో 70 శాతం ప్రాసెస్ చాలనుకున్నాము. ఒకవేళ 90 శాతం ఇస్తామన్నా ఈవేళ 70 శాతం ఇస్తున్నాం కదా. మేము చేసిన ఎన్నికల వాగ్దానం పూర్తి చేయడానికి 5 సంవత్సరాల అవకాశం ఉంది కదా. ఇటువంటి చిన్న చిన్న వాటిని పట్టించుకోవలసిన పని లేదు.

డ్రౌట్ ప్రోన్ ఏరియాలలో చూస్తే అవి దాదాపు 10 జిల్లాలు ఉన్నాయి. మెదక్ నుంచి కింద ఉన్న జిల్లాలు . మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, రాయలసీమ జిల్లాలు. తర్వాత ప్రకాశం, నెల్లూరు జిల్లాలు. అక్కడ మెట్ట ప్రాంతాలు. వాటి కింద కూడా 70 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంటున్నాము. తొందరలో అది ఇంప్లిమెంట్ కాబోతున్నది. మేము ప్రతి చోట ఏ కార్యక్రమం చేయాలని అనుకున్నా దానిని తప్పనిసరిగా చేస్తాము.

హెల్త్ ఇన్సూరెన్సు గురించి అడిగేరు. పోయిన సంవత్సరం చేశారు, మళ్లీ ఇప్పుడు 'ఆరోగ్యశ్రీ ' అంటున్నారు. గవర్నర్స్ అడ్రసులో ఇదే మాట అంటున్నారు. ఇంత పెద్ద కార్యక్రమం చేయడానికి టైమ్ పడుతుంది. బోల్డన్ని ఇష్యూస్ చూడవలసి వుంటుంది. కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు సహాయం చేస్తుంది? దానికి సంబంధిం చిన వాటి గురించి చూడాలి . ఈ సంవత్సరం 3 పైలట్ జిల్లాలలో ఇంప్లిమెంటు చేయడం జరిగింది. శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, అనం పురం. ఈ 3 జిల్లాలలో పైలట్ ప్రాజెక్టులు ఇంప్లిమెంట్ చేయడానికి దాదాపు రూ.70 కోట్లు ఖర్చు అవుతుంది. దాని కోసం బడ్జెట్ ప్రొవైడ్ చేసుకుంటున్నాము. తప్పనిసరిగా చేస్తాము. ఈ సంవత్సరం పైలట్ ప్రాజెక్టులు చేసి, ఆ అనుభవంతో మిగిలిన చోట్ల తప్పొప్పులు సరిచూసి, తప్పనిసరిగా మొత్తం రాష్ట్రానికి ఎక్స్‌టెండ్ చేసే కార్యక్రమం చేస్తామని , పేద వారిని గురించి, మాకంటే ఎక్కువ కన్సెర్న్ ఉన్న వారు ఎవరని చెప్పి అడుగుతున్నాను. ప్రతి విషయంలోనూ మా దృష్టికి ఫలానా విషయం వస్తే వెనుకాడే సమస్యే లేదు. ఫలానా విషయంలో పేదవాడు ఇబ్బందులలో ఉన్నాడు, అన్న పరిస్థితి వస్తే మేము తప్పనిసరిగా వారిని చూస్తాము. చూడని పరిస్థితి ఎక్కడా లేదు.

12 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలలో హృద్రోగంతో  బాధ పడుతున్న వారు, ఆపరేషన్సు చేయించుకోలేని పేద తల్లిదండ్రులు ఉండి ఆ పిల్లలు వాళ్ల కళ్ల ముందే చనిపోయే పరిస్థితి  ఉందని మా దృష్టికి వస్తే, ఎంత డబ్బు ఖర్చు అవుతుంది అనేది లెక్క లేకుండా ప్రతి జిల్లాలో ప్రతి హెడ్‌క్వార్టర్ హాస్పిటల్‌లో హెల్త్ క్యాంప్సు కండక్టు చేయమని చెబుతున్నాము.  ఎంతమందికి అవసరం ఉందో చెప్పమని అడుగుతున్నాము. గవర్నమెంటు  ప్రైవేటు హాస్పిటల్సులో స్కీము పెట్టాము.  దానిని ఇంప్లిమెంటు చేయమని చెప్పాము. ఇంప్లిమెంటు చేస్తున్నాము.  ఇప్పటికే 7 లేక 8 వేల మందికి ఆపరేషన్సు చేస్తున్నాము.  మళ్లీ ఈ మధ్య హెల్త్ క్యాంప్సు ఎరేంజ్ చేశాము.  ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నాము.

ఎక్కడ ఏ విధంగా తప్పులు చేస్తున్నాం అధ్యక్షా?  ఆఖరుకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ విషయంలో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు.  ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు.  ఏ ఒక్క పార్టీకి సంబంధించిన  వాళ్లు అయినా ఆ పార్టీ నాయకులు నా వద్దకు రావలసిన పని లేదు.  ప్రతి రోజు కనీసం 50 నుంచి 70 మంది వరకూ నేరుగా నా వద్దకు రిలీఫ్ ఫండ్ గురించి వస్తున్నారు.  ఎంతమందికి ఇవ్వగలమో, ఎంత ఎక్కువ మందికి సహాయం చేయగలమో ఆ విధంగా సహాయం చేసే కార్యక్రమం చేస్తున్నాము.

చివరగా మనవి చేసే విషయం , గరల్ ఛైల్డ్ ప్రొటెక్షన్ స్కీము గురించి.  చంద్ర బాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నాకు గుర్తు వుంది.  ఆడపిల్ల పుడితే లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు.  నేనైతే ఆ విషయం గురించి మాట్లాడను గానీ, గరల్ ఛైల్డ్ ప్రొటెక్షన్ స్కీము అనేది అనౌన్సు చేశారు.  కాని దానిని గురించి పట్టించుకోలేదన్నారు.  ఆయనకు కనబడలేదు ఏం చేస్తాం?  2005-06 సంవత్సరంలో ఈ స్కీము కింద 40,423 మంది కవరయ్యారు.  ఈ సంవత్సరం ఈ స్కీములో ఎంతమందికి ఎలిజిబిలిటీ వుందో అంతమందికీ ఇవ్వమని చెప్పడం జరిగింది.  ఇప్పటికే 67,607 మంది కవరయ్యారు.  ప్రతి చోట ప్రతి ఒక్క విషయంలో కూడా పేద వాళ్లకు తక్కువ చేస్తున్నాము అని అనిపించుకోవడం లేదు.

'ఆపద్బంధు' విషయంలో చూస్తే ఇంతకు ముందు పోయిన సెప్టెంబరు ఆఖరుకు ప్రతి సంవత్సరం ప్రతి మండలానికి రూ.1 కోటి ఇచ్చేవాళ్లం.  ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుంచి అలాగే కంటిన్యూ అవుతున్నది.  ఆపద్బంధులో ఒక కోటి రూపాయలు ఇచ్చారు.  రూ.30 లక్షలు 40 లక్షలు ఎంత వస్తే అంత అక్టోబరు 1 నుంచి మళ్లీ సెప్టెంబరు చివరి వరకు అయిపోయేది.  అక్టోబరు 1 నుంచి ఏప్రిల్, మే పూర్తి అయితే జూన్, జులై, ఆగస్టులలో ఎవరైనా చచ్చిపోతే వారికి చేయడానికి కోటా లేదని ఎమ్మార్వోలు చెప్పేవారు.  ఇది నా దృష్టికి రాగానే కోటాలు పెట్టవద్దండి, సామాన్యులను ఆపద్బంధు ఎంతమందికి రావాలో అంతమందికీ ఇవ్వండనే కార్యక్రమం చేయాలని చెప్పాము.  2006 అక్టోబరు 1 నుంచి కోటాలు ఉన్నాయి. ఎంతమందికి అవసరమైతే అంతమందికి ఆపద్బంధులో ఎలిజిబిలిటీ ఉన్నవారందరికీ ఇస్తున్నాము.
మ.2.20

అధ్యక్షా, బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్పు ఇంతకుముందు ప్రతి సంవత్సరం కేవలం 3 ½,4 లక్షల మందికి ఇస్తే, 5 లక్షల మందో, 6 లక్షల మందోఅప్లయి చేస్తే 20, 30,40 శాతం మందికి ఇవ్వకుండా పోయిన పరిస్థితులు ఉన్నాయి. వచ్చే సంవత్సరం నుంచి బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్పు,  ఫీజ్ రియింబర్సుమెంటు కాని స్యాచ్యురేషన్ చేసే కార్యక్రమం చేస్తున్నాము.  ఇంతకుముందు ఎప్పుడు కూడా జరగని విషయాలు నేను ఎప్పుడు కూడా  ఏ ఒక్కరికి తక్కువ చేయడం లేదని చెప్పే కార్యక్రమం .  జాతీయ ఉపాధి హామీ పథకం నేను

చెప్పవలసిన పనిలేదు. ఇంతకుముందే మాట్లాడారు. అక్బరుద్దీన్ ఎంఆర్‌టిఎస్, బిఆర్‌టిఎస్ గురించి మాట్లాడారు. మెట్రోరైల్ ట్రాన్సుపోర్టు సిస్టమ్ కాని బస్ రాపిడ్ ట్రాన్సుపోర్టు సిస్టమ్ కాని రెండు కూడా మంచి సిస్టమ్స్. It was also mentioned in the Governor's Address. కాని మన హైదరాబాదులో రెండు సిస్టమ్స్ ఫాలో చేస్తున్నాము. ఒక 60 కిలోమీటర్ల వరకు ఎంఆర్‌టిఎస్ పెట్టుకున్నాము. మిగిలిన చోట అంతా కూడా బిఆర్‌టిఎస్ ఏర్పాటు చేసుకుంటున్నాము. అట్లాగే ఎయిర్‌పోర్ట్సుకు సంబంధించి కడప, వరంగల్‌లలో కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించే ప్రయత్నం చేస్తున్నాము. నెల్లూరు, ఒంగోలు, తాడేపల్లిగూడెం, నిజామాబాదు, అనంతపురంలలో ఫీజబులిటీ స్టడీ కండక్టు చేయమని చెప్పినాము. అవి కూడా ఫీజబుల్ అయితే కనుక అక్కడ కూడా ఎయిర్‌పోర్టులు ప్రారంభించే ప్రయత్నం చేస్తాము. అక్బరుద్దీన్ మాట్లాడుతూ మైనారిటీస్ స్కాలర్‌షిప్పు గురించి మాట్లాడినారు. మైనారిటీస్ స్కాలర్‌షిప్పు విషయంలో బి.సి.లకు ఏ మేరకు ఇస్తున్నామో ఆ మేరకు ఇచ్చే కార్యక్రమాన్ని ఆదేశించాము. దానికి సంబంధించిన ప్రపోజల్సు వర్కౌట్ చేస్తున్నాము. ఏమి తక్కువ ఉన్నా కూడా ఇచ్చే కార్యక్రమం చేస్తాము. మైనారిటీస్ స్కాలర్‌షిప్పు గురించి ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం మైనారిటీస్ స్కాలర్‌షిప్పు జస్టు 4 కోట్ల రూపాయలు, రెండో సంవత్సరం, 10 కోట్ల రూపాయలు అయినాయి, 3 సంవత్సరం, 31 కోట్ల రూపాయలు అయినాయి, ఈ 4వ సంవత్సరం రోశయ్యగారిని 60, 70 కోట్ల రూపాయలు అయినా చేయమని కోరినాము . ఆయన ఏమి చేస్తారో చూద్దాము. మైనారిటీస్‌లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని కూడా స్యాచ్యువేషన్ చేయాలి. మైనారిటీస్‌యొక్క ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సు చాలా పూర్‌గా ఉన్నాయని సచార్ కమిటి రిపోర్టు ఇచ్చింది. ఎవరెవరు చదువుకోవడానికి ముందుకు వస్తున్నారో ప్రతి ఒక్కరికి కూడా స్యాట్యువేషన్ కార్యక్రమం వచ్చే బడ్జెటులో చేస్తాము. ప్రతి చోట కూడా మా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బందిని గమనించి కార్యక్రమాలు చేస్తున్నాము. ఎక్కడ కూడా ఒక్క అవినీతి కాని ఒక్క తప్పు కాని ఒక అధికారి కాని మరొకరు కాని ఏ తప్పు చేసినా మా దృష్టికి వచ్చినా కూడా వెంటనే నివారణ చర్యలు తీసుకుంటున్నాము. ఎకౌంటబులిటీ ఎక్కువగా వుంటుంది. పెద్ద, పెద్ద ఆర్టికల్సు వస్తుంది. అకౌంటబులిటీ స్కీమ్ ఎక్కడ కూడా లేదని మొత్తం భారత దేశంలో ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ నుంచి నేర్చుకోమని చెప్పి అంటున్నారు. చివరిగా ఒకటి మనవిచేయాలి. ప్రధాన ప్రతిపక్ష పార్టీ లేక వారికి అత్యంత సన్నిహితులు కొంతమంది వారు ఏమి అనుకున్నా కూడా మేము అనుకుంటున్న మంచి కార్యక్రమాలు తప్పనిసరిగా చేస్తాము. వాళ్లు అనవసరంగా క్రిటిసైజ్ చేస్తావుంటే మనస్సుకు బాధవచ్చి కొంత బాధగల్గినా కూడా మళ్లీ ప్రజలను చూసినప్పుడు ద్విగుణీకృతమైన ఉత్సాహంతో మేము అనుకుంటున్న మంచి కార్యక్రమాలు ఇంకా గట్టిగా చేయాలి. ఇటువంటివాళ్లు ఏమి అనుకున్నా లెక్కపెట్టకూడదని అనుకుంటున్నాము. వీళ్లు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, అవునన్నా, కాదన్నా, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుంది. We will continue to do that. తప్పనిసరిగా మేము రాష్ట్ర ప్రజలకు సంబంధించి ప్రతి మేలు చేసే విషయంలో ఇంతకుముందు ఎప్పుడు కూడా జరగనటువంటి ప్రతి మేలు చేస్తాము. రాష్ట్ర ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలబడిపోయే ప్రభుత్వంగా మేము ఉండాలని చెప్పి ఆశిస్తున్నాము, భావిస్తున్నాము, తప్పకుండా సార్థకత సాధిస్తాము.

శ్రీమతి ఎం .పద్మాదేవేందర్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నిన్నటి ప్రసంగంలో దశ లేదు, దిశలేదు అని ప్రతిపక్షాలు చెప్పడం అనేది అది వాస్తవం . రెండు సంవత్సరాల తరువాత ఆ దిశ ఏదో ప్రజలు నిర్ణయిస్తారు. ఎందుకంటే తెలంగాణా ప్రాంతానికి పూర్తిగా వివక్ష కనబడుతుంది. ఈ కాకిలెక్కల కబుర్లు ఇప్పుడు చెబుతారు. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన లెక్కలు 60 శాతం ఇరిగేషన్ కోసం పెంచినారు అది వాస్తవం, దాంట్లో ఎటువంటి సందేహం లేదు. రాయలసీమకు సంబంధించి 100 శాతం చేసుకుంటున్నారు

దానిలో వాస్తవం తెలిసిందే. కాని తెలంగాణా ప్రాంతానికి వచ్చే సరికి ఈ కాకి లెక్కలు ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే కోటి 78 లక్షల ఎకరాలు సాగుకు అనువైన భూమి వున్నది అని చెబుతూ దానికి 1956 వరకు 18 లక్షల ఎకరాలు వున్నది, 2004 వరకు 52 లక్షల ఎకరాలు వున్నది, 28 శాతం వుందని చెప్పడం తెలంగాణా ప్రజలను అవమానం చేసినట్టు, ఎక్కడ కూడా ఇప్పటివరకు కనీసం 18 లక్షల ఎకరాలు ఇరిగేట్ కావడం లేదు. 6 లక్షల ఎకరాలు మేజర్, మీడియం ప్రాజెక్టుల క్రింద ఇరిగేట్ అవుతుంది. 1956 నుండి అదే విధంగా 12 లక్షల ఎకరాలు మైనర్ ఇరిగేషన్ క్రింద ఇరిగేట్ అవుతుంది. 1956 నుంచి 2004వరకు గడచిన ప్రభుత్వాల నిర్లక్ష్యంవల్ల మైనర్ ఇరిగేషన్ నిర్లక్ష్యంవల్ల కుప్పకూలిపోయింది. 12 లక్షల ఎకరాల నుంచి 3 లక్షల ఎకరాలకు పడిపోయింది. అంటే మేజర్, మీడియం ఇరిగేషన్‌లో 6 లక్షల ఎకరాలు, మైనర్ ఇరిగేషన్‌లో 3 లక్షల ఎకరాలు కలసి 9 లక్షల ఎకరాలు. దాని తరువాత కట్టిన నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల క్రింద దాదాపు 7,8 లక్షల ఎకరాలు టోటల్‌గా కలసి ఇప్పటివరకు 18 లక్షల ఎకరాలకు మించకుండా తెలంగాణాలో ఉన్న పరిస్థితి. గౌరవ ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తూ 52 లక్షల ఎకరాలు, జలయజ్ఞం పూర్తి అయితే 102 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని అంటున్నారు నాకు అర్థం కావడం లేదు. ఎక్కడ నుంచి తెచ్చి ఇస్తారు? ఏ ప్రాజెక్టు క్రింద ఎన్ని ఎకరాలు ఉన్నాయి, ప్రాజెక్టు వారిగా వివరాలు ఇవ్వండి. నిపుణుల కమిటి వేసి మా నిపుణులను పిలవండి. ప్రాణహిత ప్రాజెక్టుకు సంబంధించి నేను ముందుకు వచ్చాను, ప్రాణహిత ప్రాజెక్టు నేను చేపడుతున్నాను అని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పుకుంటున్నారు. ప్రాణహిత చేపట్టమని చెప్పి తెలంగాణా ప్రాంత సి.ఇ.లు అందరు కలసి వచ్చి ముఖ్యమంత్రిగారికి విన్నవిచడం జరిగింది. దానిని తొందరగా చేపట్టాలని చెప్పి నేను కోరుతున్నాను. దుమ్ముగూడెం పూర్తిగా రాజవ్‌సాగర్ అని చెప్పేసి 20 టిఎంసిలు తీసుకొని వెళ్లి ఖమ్మం జిల్లాకు ఇస్తే ప్రాజెక్టుని తొందరగా టెండర్లు పిల్చి మొదలు పెట్టమని చెబుతున్నాను. కాని ఆ వంకతో ఇందిరాసాగర్ మొదలు పెట్టివేసి 160 టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టా ప్రాంతంలో ఉన్న కృష్ణా నది బేసిన్‌లో ఉన్న కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలకు ఇస్తామని చెప్పివేసి తెలంగాణా జిల్లాలను మళ్లీ ముంచే కార్యక్రమం మొదలు అవుతుంది. రాజీవ్ అని పేరు పెట్టినప్పుడే ఖమ్మం జిల్లా మునిగిపోయింది అనుకున్నాము. ఎందుకంటే రాజవ్‌సాగర్ అని పేరు పెట్టి ఒక్క ఖమ్మం జిల్లాకు నీరు ఇవ్వమంటే ఇంతవరకు టెండరు కాలేదు. ఇంకో ఇందిరాసాగర్ పేరుతోనే గోదావరి జలాలను తెలంగాణా ప్రాంతానికి ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, నిజాంసాగర్, ముంచే కార్యక్రమం చేపట్టినారు. గోదావరి జలాలు హక్కు కల్గిన తెలంగాణాకు ఇవ్వకుండా వరద జలాలు తీసుకొనివెళుతున్నామని నెపంతో 160 టిఎంసిలు కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఇచ్చివేసి కృష్ణా బేసిన్‌లోని నీళ్లను రాయలసీమకు తీసుకొని వెళ్లాలని, గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లో ఉన్న జిల్లాలకు ఇవ్వాలని అంతే తప్ప, తెలంగాణాను పట్టించుకోవడం లేదు. ఈ విధానం ఇప్పుడు కొనసాగుతుంది.

మ.2.30

అధ్యక్షా, మేము అడిగిన దానికి ఆన్సర్ రాలేదు, కాబట్టి మమ్మల్ని మాట్లాడనీయాలి. ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ నల్గొండ జిల్లాగురించి మాట్లాడలేదు. అక్కడ డబ్ల్యు.హెచ్.ఓ.వారు నిర్ధారించింది ఏమంటే ఫ్లోరైడ్ ఒక్క త్రాగునీరుద్వారా మాత్రమే కాకుండా సేద్యపునీరుద్వారా కూడా వస్తుంది కాబట్టి సేద్యానికి కూడా అ నీరు అనువుగా లేదని చెప్పారు. అటువంటి ఆ జిల్లాగురించి, అక్కడి ప్రజలగురించి కూడా మాట్లాడలేదు. తెలుగుగంగక్రింద 1 టి.ఎమ్.సి.కి 6,000 ఎకరాలు ఇరిగేట్ అవుతుందని లెక్కకట్టారు. అదే ఒక్క టి.ఎమ్.సి.తో ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్‌క్రింద 15,000 ఎకరాలు ఇరిగేట్ అవుతాయని చెప్పటం, తుంపర లేక బిందు సేద్యం చేసుకోమనం ఎంతవరకు సమంజసం? పోలవరంక్రింద ఒక్క టి.ఎమ్.సి.తో 3,800 ఎకరాలు, దేవాదులక్రింద

39,000 ఎకరాలు చూపించారు. ఇది ఎంతవరకు సమంజసం? మూడు యూనివర్సిటీలు ఇస్తామని చెప్పటం జరిగింది. కడప, రాజమండ్రి, నిజామాబాద్‌లలో యూనివర్సిటీలు ఇస్తామని చెప్పటం జరిగింది. నిజామాబాద్ జిల్లాపై వివక్షత చూపిస్తూ రూ.1.50 కోట్లు మాత్రమే శాంక్షన్ చేశారు. రూ.100 కోట్లు కడపకు, రూ.25 కోట్లు రాజమండ్రికి శాంక్షన్ చేశారు. ఈ వివక్షత ఇట్లాగే కొనసాగాలా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ అనేక సుదీర్ఘమైన విషయాలు చెప్పారు. వారి చిత్తశుద్ధి, పట్టుదలలను శంకించటంలేదు. క్రింది స్థాయిలలో, అమలులో అనేక వైఫల్యాలు జరుగుతున్నాయి. తమరిద్వారా కొన్ని క్లారిఫికేషన్స్ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ప్రధానంగా ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో కొంత చర్చ జరుగుతోంది. ప్రాజెక్ట్ విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. ప్రాజెక్ట్‌లు పూర్తిచేసినందువలన ఇరిగేషన్ ఏవిధంగా వస్తుందనేది చెప్పారు. వారు ఇంకా ఎన్‌లైటెన్ చేయాలి. జలవిధానం ప్రకటిస్తామని గత బడ్జెట్ సెషన్‌లో చెప్పారు. ఇప్పటివరకు ప్రకటించలేదు. ఏ ప్రాజెక్ట్‌కు ఎన్ని టి.ఎమ్.సి.ల నీరు ఇస్తున్నారు, ఏ జిల్లాకు ఎంత నీరు ఇస్తున్నారు అనేది స్పష్టంగా ఉండాలి. 5 సంవత్సరాలలోగా పూర్తిచేస్తాము, 2009లోగా పూర్తిచేస్తామన్నవి కొన్ని ఇంకా భూసేకరణ దశలోనే ఉన్నాయి. ఫ్లడ్ ఫ్లో కెనాల్, మిడ్‌మానేరు భూసేకరణ దశలోనే ఉన్నాయి. వాటికి సంబంధించిన పీరియాడికల్ రెవ్యూస్‌పెట్టి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలి. విద్యుచ్ఛక్తికి సంబంధించి ప్రొడక్షన్‌గురించి బాగా ప్రయత్నాలు సాగుతున్నాయి. డిస్ట్రిబ్యూషన్ నష్టాలు, ట్రాన్స్‌మిషన్ నష్టాలు దాదాపుగా తగ్గాయని చెబుతున్నారు. 22.30% నుండి 2007-08 నాటికి, అనగా ఈ సంవత్సరానికి 18.50% తగ్గాయని చెబుతున్నారు. ఇంకా తగ్గటానికి అవకాశం ఉన్నది. క్రిందిస్థాయి ఉద్యోగుల ఖాళీలు చాలా ఉన్నాయి. ఎ.ఇ.లు అయితే $1/3^{rd}$ ఖాళీలు ఉన్నాయి. ఉద్యోగులు లేనందువలన డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అసంబద్ధంగా, పూర్తిగా గందరగోళంగా ఉన్నది. రైతులే ట్రాన్స్‌ఫార్మర్స్ చూసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి ఉన్నాయి, మీటర్స్ కాలిపోతున్నాయి, ఇంటరప్షన్స్ వస్తున్నాయి. వీటిని సంబంధించిన చర్యలు తీసుకోవాలి. ఉద్యోగాలు ఎప్పుడు భర్తీచేస్తారు? ఖాళీలు పూర్తిచేస్తారా, లేదా? అక్రమ కనెక్షన్స్ ఉన్నాయని చెబుతున్నాము. అక్రమ కనెక్షన్స్ ఎన్ని ఉన్నాయి, సక్రమ కనెక్షన్స్ ఎన్ని ఉన్నాయనే లెక్క లేదు. అక్రమ కనెక్షన్స్ పేరుతో రైతులకు ఉన్న కనెక్షన్స్ తీసివేస్తున్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం కనుక వారి కనెక్షన్స్ తీసివేయకుండా వారు వేసుకున్న పంటలు కాపాడాలి.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంచి పథకమే. చాలామంది కూలీలకు పని దొరుకుతుంది. దరఖాస్తు పెట్టుకున్న 15 రోజులలో పని కల్పించాలి. పని కల్పించకపోతే వారికి భృతి ఇవ్వాలి. అటువంటిదేమీ అమలుకావటంలేదు. మా సభ్యుడు మాట్లాడుతూ చెప్పాడు. ఇందిరమ్మ కాన్‌సెప్ట్ చాలా బాగుంది, అయితే ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. శాసనసభ్యులుగా మేము కూడా రెవ్యూ చేస్తున్నాము. రూ.50,000 ఇస్తే తప్ప ఇళ్లు కట్టుకోలేరు. $1/3^{rd}$ ఇళ్లు కూడా కట్టుకోవటంలేదు. ముఖ్యమంత్రిగారు దీని యూనిట్ కాస్ట్ పెంచటానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఇ.జె.ఎస్. క్రింద కొంత పెంచారు. ఎంత పెంచినప్పటికీ ఇంకా ఇబ్బందులు ఉన్నాయి. వారు అనుకున్న లక్ష్యం నెరవేరటంలేదు. కనుక యూనిట్ కాస్ట్‌ను మరింత పెంచటానికి చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం పొందనందువలన సుమారు 23,000 ఉపాధ్యాయుల పోస్ట్‌లు డి.ఎస్.సి. అయినప్పటికీ భర్తీచేయబడలేదు. దీనివలన మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. తొందరగా ఆ

మోదం పొందటానికి ప్రయత్నంచేస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను కాపాడలేము. ఈ విద్యా ప్రమాణాలలను కాపాడాలంటే తొందరగా తగిన చర్య తీసుకోవాలి. వైద్య రంగానికి సంబంధించి డాక్టర్స్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. ఎ.ఎన్.ఎమ్. పోస్టులు కూడా చాలా ఖాళీగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని పోస్టులను భర్తీచేసినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. దానిపైన ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మ.2.40

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, I seek some clarifications. The Hon'ble Chief Minister has given a very marathon reply to the Debate on the Motion of thanks to the Governor's Address.

The first clarification which I would like to seek is that will the Chief Minister enlighten the House on the steps being taken to overcome the legal hurdles on the issue of five percent reservation for Muslims?

Will the Chief Minister spell out the follow-up action taken by the State Government for implementation of Sachar Committee recommendations in so far as they relate to the subjects within the purview of the State?

Will the Chief Minister take the House into confidence on the Action Plan being formulated by the State Government for implementing the Prime Minister's New 15 Point Programme for Minorities? Because yesterday, I had spoken at length about the 15 Point Programme. It is a beautiful programme. I do not know as to how many Members have gone through it. It needs to be publicized. It deals with all the aspects of life; whether providing civic amenities or employment. All the Government schemes are being addressed well in the 15 Point Programme.

I would like to thank the Hon'ble Chief Minister for accepting the demand which has been made for a long time that minorities students should be given scholarships on par with the BCs. I had requested one more thing. The BC Commission, the SC Commission and the Minorities Finance Corporation come in different legalities. I request that the Minorities Finance Corporation should also be brought under the Cooperative Act on par with BC Corporation and SC Corporation.

When will the Government open 36 additional hostels which has been promised a year back. I would like to have a clarification with regard to filling up of urdu teacher posts. There are nearly 900 urdu teacher posts vacant which need to be filled up for the upliftment of education in urdu medium schools.

Will the Chief Minister enlighten us on the effective steps for implementation of urdu as a second official language in 15 districts, including the appointment of Second Official Language Commission for urdu?

Speaker Sir, yesterday I spoke at length on the Wakf properties and the lands in the illegal occupation of influential persons and institutions, including Government agencies. I have given the detailed list of that and also, I have the judgments of Athiyad court and other courts. About the Hussain Shah Wali, way back in 1951, the Athiyad Court gave a judgment stating that the entire Manikonda village comes under Wakf. Again, this judgment was challenged in the High Court and in the year 1959, the High Court also gave a judgment stating that yes, the entire Manikonda Jagir of almost 1700 acreage is the Wakf land. I would like to know as to what will the Government do for these lands because already ISB is working there, the Gachibowli Stadium is there. I am very specific. It is very important. The lands at Maheswaram and Baba Sharfuddin

Pahadi also, I want to speak. It was a Nizam kancha. Nizam Estate denied and stated that they had never accepted any amount. If any amount was accepted by the Nizam Estate, documentary evidence for the same should be produced.

About Jamia Nizamia land, recently about Sy.No.83 or 84 of Gachibowli, I had mentioned that this land also belongs to Jamia Nizama. The State Government is allotting this land to HUDA, and the HUDA in turn, is going to auction this land. The worth of that land would be nearly Rs.10,000 crore. This also needs to be saved. I hope, the Hon'ble Chief Minister would spell out something.

So far as weaker sections housing programme is concerned, the minorities are not being allotted houses in proportion to their population or as per the stipulated quota in urban and rural housing schemes. I would like to know as to the corrective steps being taken by the Government to ensure that the minorities get their due share in weaker sections housing programme. In the last Session also, I have given all the details. I request the Hon'ble Chief Minister to reply to this.

I would also like the Chief Minister to give a specific assurance on taking up the third phase of Krishna Water Supply scheme for the twin cities without further delay. Also, I seek clarification from the Chief Minister on the quantum of Godavari waters to be brought to the twin cities, whether it is 10 tmc feet as stated in the Governor's Address or 33 tmc feet as promised by the Chief Minister at the Congress Party's 'Brainstorming Session' held in the city last month?

I would like to request the Chief Minister to ensure budgetary allocations under the State budget and Central Schemes to the tune of Rs.750 crore per year for the expeditious implementation of Old City Package in a three year time frame. For effective implementation of the Old City Special Package, I had requested the Hon'ble Chief Minister to please link the package with the sports activities. It should also be included with the parks and playgrounds in it and also employment generation.

Once again, I would like to request the Hon'ble Chief Minister through you that at Nacharam, Apparel Park and Garment Park are coming. In fact, they are working. Gem and Jewellery Park are working. These Garment training or recruitment Centres could be opened in the Old City so that they would get ample manpower also for their Apparel Park, Garment Park, Jewellery Park and also training Centres. And also, employment could be generated for the muslim youth.

I would also request the Chief Minister to ensure that there are no power cuts in the current summer, especially in the cities and towns, in view of the ensuing public examinations for SSC, Intermediate, Polytechnic, Professional and Degree and Post-Graduate courses during March and April.

Will the Chief Minister spell out a timeframe or deadline by which time the Regional Development Board would be revived and become functional? What about the package to Telangana Region which was demanded by the MIM?

Lastly, on the naxalite issue, I would like to reiterate the demand for resumption of peace talks as neutralizing the Maoists through encounter killings, surrenders and arrests is not a real solution to this protracted problem that has persisted for almost 40 years now. Thank you very much for giving me this opportunity.

డా.జి.విజయరామారావుః స్పీకర్ సర్, విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించి, విద్యుత్ కోతకు సంబంధించి సరియైన సమాధానం రాలేదు. నిన్న ఇదే శాసనసభలో అన్ని పక్షాల వారు వాయిదా తీర్మానాలిచ్చాము. గవర్నర్ అడ్రస్‌కు సమాధానం చెప్పే సందర్భంగా స్పష్టమైన సమాధానం వస్తుంది. తద్వారా రాష్ట్రంలో, తెలంగాణా ప్రాంతంలోని రైతులు ఎదుర్కొంటున్న విద్యుచ్ఛక్తి సమస్యకు పరిష్కార మార్గం ఈ రోజు మాకు లభ్యమవుతుందని అనుకున్నాము. కాని ఈ రోజు ముఖ్యమంత్రి గారి జవాబు చాలా నిరాశాజనకుంగా ఉంది. ఎందుకంటే విద్యుచ్ఛక్తి కొరతకు బాధ్యత అంతా చంద్రబాబు నాయుడు గారే అని వారి సమాధానంలో చెప్పారు. ఎపి జెన్‌కో ద్వారా 49 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని మనం ఉత్పత్తి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని గవర్నర్ గారి స్పీచ్‌లో చెప్పటం జరిగింది. అట్లాగే అల్ట్రా మెగా ప్రాజెక్టు ద్వారా 4 వేల మెగావాట్లు, మెగా సింహాద్రి ద్వారా వెయ్యి మెగావాట్లు, ఇంకా అనేక ప్రాజెక్టులు గవర్నర్ గారి స్పీచ్‌లో మెన్షన్ చేశారు. ఇవన్నీ 11వ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేయబడతాయని, తద్వారా మనకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు. అయితే విద్యుచ్ఛక్తి కొరత, కష్టాలన్నీ తీరేది 11వ పంచవర్ష ప్రణాళిక పూర్తయిన తరువాతనా లేక 2010-11 సంవత్సరం తరువాతనా సార్ ఈ విద్యుచ్ఛక్తి మనకు అందుబాటులోకి వచ్చేది? ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా, అందులోనూ తెలంగాణాలో 17 లక్షల విద్యుత్ మెటార్ కనెక్షన్లున్నాయి. విద్యుచ్ఛక్తి కొరత అంతా తెలంగాణా ప్రాంతానికి తీవ్రంగా కన్‌ఫైన్ అయి ఉంది. ఈ విద్యుచ్ఛక్తి సమస్య పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ స్టెప్స్ ఏమున్నాయో, తక్షణమే దీనిని ఏ విధంగా పరిష్కరిస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి గారు వారి సమాధానంలో చెప్పాల్సిన అవసరముంది.

SRI K.RAMLU : Speaker Sir, at the outset, I congratulate the Hon'ble Chief Minister for taking the entire House into confidence and coming to a conclusion that as far as the gas based projects are concerned, the previous Government has definitely erred in doing so and definitely, there was a malafide intention in entering into agreement that Rs.1200 crore would be paid in the event gas is not supplied. I seek clarification from the Chief Minister as to what action the Government is contemplating to take against the previous Government which deliberately entered into such agreement.

శ్రీ టి.హరీష్ రావు (సిద్దిపేట)ః ముఖ్యమంత్రి గారు చాలా మంచి మాట చెప్పారు సార్.... ఉదయం పూట లేస్తాను. బ్రహ్మ ముహూర్తంలో పేద ప్రజల కష్టాల గురించి బాగా ఆలోచిస్తాను. అప్పుడే నాకు అన్నీ గుర్తుకు వస్తాయన్నారు. కాని మాకు అనిపిస్తోంది ఏమిటంటే ఈ ముఖ్యమంత్రి గారికి పులిచింతల పేదప్రజల కష్టాలు, కడప జిల్లా పేదప్రజల కష్టాలు, రాయలసీమ పేదప్రజల కష్టాలు మాత్రమే కనపడుతున్నాయి కాని తెలంగాణా పేద ప్రజల కష్టాలు కనపడడం లేదనేదే మా ఆవేదన. తెలంగాణా ప్రాంతంలో ఈ రోజు రైతులు తీవ్రమైన విద్యుచ్ఛక్తి లోవోల్టేజీ సమస్యతో అతలాకుతలమవుతున్నారు. తెలంగాణా రైతుల కష్టాలు తీర్చడానికి , విద్యుచ్ఛక్తి లోవోల్టేజీ సమస్యను నివారించడానికి ట్రాన్స్‌ఫార్మర్స్ వెంటనే ఇచ్చి ఈ సమస్యను పరిష్కరిస్తారా? చనిపోయిన చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని చెప్పడం జరిగింది. కాని మా మెదక్ జిల్లాలో 150 మంది చేనేత కార్మికులు చనిపోతే ఒక్కరికే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సిరిసిల్లలో102 మంది చేనేత కార్మికులకు ఇస్తామని కరీంనగర్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. కాని ఇప్పటిదాకా ఇవ్వలేదు. ఎక్స్‌గ్రేషియా అనేది నిబంధనలతో నిమిత్తం లేకుండా చనిపోయిన చేనేత కార్మికులందరికీ ఇవ్వాలి. తెలంగాణా యూనివర్సిటీకి నిధుల కేటాయింపు విషయంలో అన్యాయం జరిగింది. ఈ రోజున రాయలసీమలో నాలుగు జిల్లాలుంటే మూడు యూనివర్సిటీలున్నాయి. తెలంగాణాలో పది జిల్లాలున్నాయి. ఆ ప్రాతిపదికన మాకు ఎనిమిది యూనివర్సిటీలు సమాన నిష్పత్తితో ఇస్తారా అని అడుగుతున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో

మెడికల్ కాలేజీ పెడతామన్నారు. ఆ మెడికల్ కాలేజీకి ఇప్పటిదాకా నిధులు కేటాయించలేదు. జిఒ కూడా ఇస్యూ కాలేదు. కడప జిల్లా మెడికల్ కాలేజీకి మాత్రం వంద కోట్ల రూపాయలు కేటాయించారు. కాబట్టి ఆదిలాబాద్ జిల్లా మెడికల్ కాలేజీకి కూడా వంద కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే ప్రారంభించాలి. అట్లాగే తెలంగాణా జిల్లాలలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు లేని నియోజకవర్గాలు ఎన్నో ఉన్నాయి. ఆంధ్ర జిల్లాలలో మాదిరిగా తెలంగాణా నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మ.2.50

•శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల క్రితం , ముఖ్యమంత్రిగారు ప్రమాణాస్వీకారం చేసిన మొట్టమొదటి రోజునే ఆయన ఎన్నికల వాగ్దానం ప్రకారంగా ఉచిత విద్యుత్‌కు సంబంధించిన ఫైలు మీద సంతకం చేశారు, చాలా మంచి పని చేశారు, పుణ్యం కట్టుకున్నారు. దాంతోబాటు తన ప్రభుత్వం అధికారంలో లేనపుడు రైతులు కట్టవలసిన రూ. 1200 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ఈ ప్రభుత్వం నక్సలైట్ల బాధితులను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది. నక్సలైట్ల బాధితులను, నక్సలైట్లను ఇద్దరినీ సమానంగా మానవీయ కోణంతో చూసి మేము ఆదరిస్తామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. కాని నక్సల్ విక్టిమ్స్ ఎవరైతే ఉన్నారో, ఎవరైతే ప్రాణాలను కోల్పోయిన యజమానులు, ఇళ్లు ధ్వంసం చేయబడిన వారున్నారో వారికి సంబంధించి ఈ మధ్యన ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఒక రెప్రజెంటేషన్ తీసుకొస్తే, ఇది అప్పుడెపుడో జరిగినది కదా అని అన్నారు. నేను చాలా బాధపడ్డాను సార్ . నక్సలైట్ల బాధితులను, నక్సల్స్‌ను సమానంగా ఆదరిస్తామని గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెబుతారు, మీరేమో ఇలా అంటున్నారని బాధపడ్డాను. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతోబాటు మీకాలంలో జరగని విద్యుత్ బకాయిలను కూడా మాఫీ చేసి పుణ్యం కట్టుకున్నారు కదా, మరి మీరు అధికారంతోనికి రాక ముందు కాలంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవడం గురించి ఏమి చెబుతారు ? రెండు – ప్రగతి పథంలో ముందుకు పరుగెత్తాలని ముఖ్యమంత్రిగారు ఉరకలు వేస్తున్న మాట నిజమే. కాని మీ ప్రభుత్వ యంత్రాంగం గురకలు పెట్టి నిద్రబోతోంది, దాని వల్ల మీకు కూడా చెడ్డ పేరు వస్తుంది, మీరనుకున్న పనులు మిగిలిన రెండేళ్ల కాలంలో పూర్తి చేస్తారా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు): అధ్యక్షా, సుంకేసుల బ్యారేజీ నుంచి కెసి కెనాలుకు వస్తున్న నీటిలో పది టిఎంసి ల నీటిని అనంతపురం జిల్లాకు మళ్లిస్తామంటున్నారు, మంచిదే, మేము కాదని చెప్పడం లేదు. కాని ఆవిధంగా చేయడం వల్ల నందికొట్కూరు ప్రాంతంలో కొంత భాగం, ఆత్మకూర్ టెయిలెండ్ గ్రామాలకు, అలాగే నంద్యాల ప్రాంతంలోని టెయిలెండ్ గ్రామాలకు నీటి సమస్య వస్తుంది. కృష్ణా నది నుంచి సబ్‌స్టిట్యూట్ చేస్తామని అంటున్నారు గాని ఆ నీరు క్రింది భాగాలకు వచ్చే అవకాశం లేదు కాబట్టి సుంకేసుల కెపాసిటి ఏమైనా పెంచుతారా? లేక దాని మీద ఏదైనా స్టోరేజీ ట్యాంకు కడతారా? చెప్పాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

• An asterisk before the name indicates confirmation by the Member.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఏరియావైజ్ ఇరిగేటెడ్ పొటెన్షియల్ ఎంత వుంది, 1956 సంవత్సరానికి ఎంత ఉంది, 2004 సంవత్సరానికి ఎంత వుంది, జలయజ్ఞం పూర్తయితే ఎంత పెరుగుతుందనే విషయంలో ఆంధ్ర, రాయలసీమ లెక్కలు మాత్రం గౌరవ సభ్యురాలికి కరెక్టుగా అనిపిస్తున్నాయట, తెలంగాణాకు సంబంధించి మాత్రం కాకి లెక్కల్లా కనిపిస్తున్నాయట . అలా ఏమీ ఉండదమ్మా, అన్నీ కరెక్టుగానే ఉంటాయి. లక్ష్మయ్యగారితో చెబుతాను, మీరు చెప్పిన ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకెళ్లి మాట్లాడండి. ఆయన కూడా తన ఆఫీసర్లను పిలిపించుకుని మాట్లాడతారు. ఏవిధంగా కరెక్టో చెబుతారు. లక్ష్మయ్య గారికి ఎప్పుడు వీలవుతుందో తెలుసుకుని ఆ డేటు నాడు వెళ్లండి.

నల్గొండ జిల్లాకు సంబంధించి ఫ్లోరైడ్ యాక్షన్ ప్లాను గురించి రెండు మాటలు చెబుతాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా వారు చివరి రోజుల్లో రూ. 95 కోట్లతో 113 హేబిటేషన్స్‌కు కృష్ణా నీళ్లు తీసుకొచ్చే కార్యక్రమం మొదలుపెట్టారు. అందులో వాళ్లు కేవలం రూ. 15 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 113 హేబిటేషన్స్ మాత్రమే గాకుండా , నిజంగా సమస్యలున్న ఇంకొక 615 జనవాసాలున్నట్లు గుర్తించి మొత్తం 728 జనవాసాలకు సంబంధించి కార్యక్రమాలు చేయాలనుకుంటున్నాం . 728 జనవాసాలకు సంబంధించి ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించడానికి రూ. 276 కోట్లతో ఒక కార్యక్రమం మొదలు పెట్టాం . ఆ కార్యక్రమంలో ఇప్పటికి 438 గ్రామాలకు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించడం జరిగింది. మరొక 136 హేబిటేషన్స్‌కు ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఇవ్వగలుగుతాం, మరో 138 జనవాసాలకు డిసెంబర్, 2007 నాటికి పూర్తిగా ఇవ్వగలుగుతాం . ఆవిధంగా మొత్తం 728 జనవాసాలలో 712 జనవాసాలకు పూర్తిగా కృష్ణానీళ్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తాం . Out of 728 habitations which are Fluoride affected, by the end of December, 2007, 712 habitations will be covered. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా దాదాపు రెండున్నర లేదా మూడు లక్షల ఎకరాలకు , ఎన్ని ఎకరాలో నాకు సరిగా గుర్తు లేదు, ఎన్ని ఎకరాలకైతే ఇవ్వాలో అన్ని ఎకరాలకు ఈ సంవత్సరం ఇస్తాం . ఇంకా ఏమైనా అనుమానాలుంటే లక్ష్మయ్యగారితో మాట్లాడండి. ఇంకా ఏమైనా ఉంటే డిమాండ్సులో మాట్లాడండి, మీ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడండి.

చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ, కొన్ని ప్రాజెక్టుల్లో భూసేకరణ సక్రమంగా జరగడం లేదని, ఇంకా వేగవంతంగా చేయాలన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలున్నాయి. మీ దాయాదులతో కూడా సమస్యలున్నాయి. కాబట్టి, ఈ సమస్యలన్నీ అధిగమించి వీలైనంత త్వరగా ఈ కార్యక్రమం చేస్తాం . ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో వున్న వేకన్సీలను భర్తీ చేయమని మేము ఆదేశించాం, ఆ కార్యక్రమం జరుగుతోంది, వేగంగా భర్తీ చేసే ఏర్పాట్లు చేశాం . అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ, మైనారిటీ రిజర్వేషన్స్ గురించి ప్రస్తావించారు. లేటెస్ట్ సుప్రీంకోర్టు జడ్జిమెంటు తర్వాత, ఆ జడ్జిమెంటును అన్వయించి మనం మొత్తం మీద ఈ రెండు, మూడు మాసాల్లో ఒక ముదింపుకు రావలసిన అవసరం వుంటుంది . ఇంతకు ముందు హైకోర్టు జడ్జిమెంటులో బిసి కమిషన్ కూడా కొన్ని డీటెయిల్స్‌లోకి పోలేదని అన్నారు. వీటన్నింటినీ గమనించి ఒక లీగల్ అడ్మినిస్ట్రేటివ్ టీమును ఏర్పాటు చేశాం . నా ఆఫీసులో ప్రిన్సిపల్ సెక్రటరీగారు ప్రతి వారమూ దాని గురించి ఫాలో అప్ చేస్తున్నారు. In the next 4 months i.e, well before the next academic year, we will see to it that the promise which has been kept in limbo because of legal hurdles created by the B.J.P., will be over come.

సచార్ కమిటీకి సంబంధించి, Prime Minister 15 Points Programme కు సంబంధించి ఈ మాసంలో గాని, వచ్చే మాసంలో గాని నా లెవెల్‌లో ఒక డీటెయిల్డ్ రెవ్యూ ఏర్పాటు చేస్తున్నాను. We are very keen to take needful action in that. Minority Corporation legal status కు సంబంధించి బిసి కార్పోరేషన్‌కు ఏవిధంగా వుందో ఆవిధంగా చేయమని కోరుతున్నారు. తప్పకుండా దీని గురించి ఆదేశాలు ఇచ్చి వెంటనే పూర్తి చేసే కార్యక్రమం చేస్తాం . ఉర్దూ పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేసే కార్యక్రమం చేప డతాం . వక్ఫ్ ల్యాండ్స్ ఎన్‌క్రోచ్‌మెంటుకు గురవుతున్నాయని అక్బరుద్దీన్ ఓవైసీ మెన్షన్ చేశారు, తప్పకుండా దీనికి సంబంధించి I will ask the Chief Commissioner of Land Administration to look into this and send me a report.

మ. 3.00

హౌసింగ్‌కు సంబంధించి శాచురేషన్ కాన్‌సెప్ట్ వచ్చింది. మైనారిటీలకు, దళితులకు, వెనుకబడిన తరగతులకే కాకుండా అగ్రవర్ణాలకు చెందిన బీద వారికి కూడా ఇళ్లు నిర్మించే కార్యక్రమం జరుగుతుంది. మైనారిటీలకు ఇందిరమ్మ వార్డులలో ఇళ్లు కేటాయించకుంటే నాకు చెప్పండి. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణమునకు సంబంధించి జె ఎన్‌యుఆర్‌ఎమ్‌లో ఇళ్లు వస్తున్నాయి. మైనారిటీలకు ప్రిస్క్రైబ్డ్ కోటా ఉండేట్టు చూస్తాము. కృష్ణా వాటర్ థర్డ్ ఫేజ్ అనేది ఆలోచనలో లేదు, రెండవ ఫేజ్ పూర్తి అయింది. 120 మిలియన్ గాలన్స్ ఎ డే గోదావరి వాటర్ తీసుకు వచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నాము. రాబోయే రెండు నెలల్లో చేస్తాము. ఓల్డ్ సిటీ ప్యాకేజికి సంబంధించి రెవ్యూ పిరియాడికల్స్‌ను లెవెల్స్ మా ఆఫీసర్‌ను చూడమని చెప్పాను. ఆ కార్యక్రమం వేగవంతంగా చేస్తాము. ఇండస్ట్రియల్ పార్క్స్‌లో రిక్రూట్‌మెంట్ కోసం ట్రెయినింగ్ సెంటర్సును ఓల్డ్ సిటీలో ఏర్పాటు చేయమని అన్నారు. We will definitely take care of that.

హరీష్‌రావుగారు కడప యూనివర్సిటీకి ఎక్కువ ఖర్చు పెట్టారని అన్నారు. కడపలో ఉన్న పిజి సెంటర్ బిల్డింగును చాలా సంవత్సరాల నుండి ఉన్నదని. దానినే కడప యూనివర్సిటీకి ఇవ్వడం జరిగింది. దానికి వేరే ల్యాండ్ అక్వైర్ చేయలేదు. తెలంగాణా యూనివర్సిటీకి, రాజమండ్రి యూనివర్సిటీకి ల్యాండ్ అక్విజిషన్ కోసం బడ్జెట్‌లో కావలసినంత డబ్బు ప్రొవైడ్ చేశాము. రాజమండ్రికి ప్రయివేటు ల్యాండ్ అక్వైర్ చేయాలి కాబట్టి కొంత డబ్బు ఎక్కువ కేటాయించాము. ఇక్కడ గవర్నమెంట్ ల్యాండ్ ఉంది. ఎంక్రోచర్స్‌కు ఎక్కువ డబ్బు ఇవ్వక్కరలేదు. ఎంత ఖర్చు చేయాలో అంత ఖర్చు చేస్తాము. కాని ఒక చోట ఎక్కువ, ఒకచోట తక్కువ డబ్బు కేటాయించారంటే ఎలా కుదురుతుంది? ఎక్కడ ఏది కొరత ఉందో చూసుకొని చేస్తాము. ప్రతి దానికి కంపేర్ చేస్తూ ఉంటే చాలా కష్టం .

శ్రీ టి. హరీష్ రావు: రాయలసీమలో మూడు యూనివర్సిటీలున్నాయి.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి: మీ జిల్లాలకు సంబంధించి యూనివర్సిటీలలో కాంప్రిహెన్సివ్‌గా ఆలోచించి తెలంగాణా యూనివర్సిటీ వచ్చిన తరువాత ఇంకొక యూనివర్సిటీ తక్కువ ఉందన్నారు. రాయలసీమ, కోస్తా ఆంధ్రలో నాలుగు యూనివర్సిటీలున్నాయి. జిల్లాల ప్రాతిపదికన తీసుకుంటే తెలంగాణాకు ఒక యూనివర్సిటీ తక్కువ ఉందని అన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్‌లకు ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని in principle డిసైడ్ చేసుకున్నాము. దానికి సంబంధించి ఏర్పాటు జరుగుతుంది.

విజయరామారావుగారు పవర్ షార్టేజ్ ఇంకా ఎంత కాలం ఉండబోతుందని అడిగారు. అంతేకాక పదకొండవ పంచవర్ష ప్రణాళిక అయ్యే వరకు ఉంటుందా? అని ఆయన అడిగారు. రిలయన్స్ గ్యాస్ వస్తే 2008 జూన్ వరకు వస్తే అప్పటి నుండి బాధ ఏ మాత్రం ఉండదు. రిలయన్సు ఆలస్యం అయితే ఆ బాధ మరో ఐదు నెలలు ఉంటుంది. విటిపిఎస్ భూపాలపల్లి ప్రొడక్షన్‌కు వచ్చేసరికి 2008 సంవత్సరం చివరి వరకు వస్తుంది. ఆ రెండింటిలో ఏది వచ్చినా సమస్య తీరుతుంది. లోఓల్టేజి గురించి we will take all needful steps to see that low voltage problem would be solved. రైతులు కొక్కీలు వేయడం వల్ల సమస్యలు వస్తున్నాయి. న్యూ కనెక్షన్సు కావాలంటే తత్కాల్ స్కీమ్‌లో శాంక్షన్ చేస్తున్నాము. ఇల్లీగల్‌గా, ఇర్రెగ్యులర్‌గా కనెక్షన్సు తీసుకోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. I would request through you to the general public and the farmers to cooperate.

హ్యాండ్‌లూమ్ వీవర్సుకు సంబంధించి నిబంధనలు లేకుండా ఇవ్వమని అంటున్నారు. ఏ కారణాల వల్ల చనిపోయారో పోస్ట్‌మార్టమ్ రిపోర్టు చూసి ఎంత మందికి ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలో అంతమందికి ఇచ్చాము. కాని మా దగ్గర ఏ మాత్రం ఎవిడెన్సు లేదు. న్యాచురల్ చావా, ఏ చావో తెలియదంటే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలంటే కష్టమవుతుంది. రైతుల ఆత్మహత్యలకు ఎలా ఇస్తున్నామంటే ప్రూఫ్స్, రుజువులకు ఇస్తున్నాము. రైతు ఆత్మహత్యలకు 98 నుండి ఇచ్చే కార్యక్రమం చేయమని అన్నారు. అది కాడా ఇస్తున్నాము. గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం ఎటువంటి చావో తెలియకుండా ఫలానా వారు చెప్పారు కాబట్టి ఇవ్వాలంటే కష్టమవుతుంది. దయచేసి గమనించాలని కోరుతున్నాను. నార్మ్స్ లేకుండా సిరిసిల్లకు సంబంధించి నా దృష్టికి వస్తే చూస్తాము. 20, 30 మంది ఉన్నారని నా దృష్టికి వచ్చింది.

శ్రీ టి. హరీష్‌రావు: 102 మంది ఉన్నారండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అక్కడ లోకల్‌గా ఒక నాయకుడికి చెప్పాను. 102 మంది ఉంటే ఆ పేర్లు నా దగ్గరకు తీసుకురండి. ఛీఫ్‌మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి ఎంతో కొంత ఎక్స్‌గ్రేషియా ఇ చ్చే ఏర్పాటు చేస్తాము.

శ్రీ టి. హరీష్ రావు: ఎక్స్‌గ్రేషియా రు.50 వేలు ఇవ్వండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: ఛీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ అంటే ఆడిట్, అకౌంట్సు ఉండవు కాబట్టి I will do whatever best is possible from my side.

మెడికల్ కాలేజీలకు సంబంధించి కడప, ఆదిలాబాదుకు పోటీ పెట్టారు. ఆదిలాబాదుకు ఇప్పుడే అనౌన్స్ చేశాము. ఆదిలాబాదు, ఒంగోలుకు సంబంధించి బడ్జెట్‌లో ప్రొవిజన్సు ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ టి. హరీష్ రావు: మీ దగ్గర నాలుగు జిల్లాలకు నాలుగున్నాయి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: ఎక్కడెక్కడ అయితే కనీసం ఒక ప్రయివేటు మెడికల్ కాలేజి కూడా లేదో అటువంటి జిల్లాలను ఐడెంటిఫై చేసి మూడు జిల్లాలో ఇచ్చే కార్యక్రమం చేస్తాము. నక్సలైట్సు విక్టిమ్స్‌కు సంబంధించి సత్యనారాయణరెడ్డిగారు అడిగారు. 10, 15 సంవత్సరాల క్రితం జరిగిన వాటి గురించి అంటే

కష్టమవుతుందని నేను ఆ మాట అన్నాను తప్ప వారికి తక్కువ చేయాలని కాదు. దానికి సంబంధించిన రికార్డులుంటే పరిశీలన చేసి ఏ విధంగా మేలు చేయాలో ఆ విధంగా మేలు చేస్తాము.

కెసి కెనాల్‌కు సంబంధించి వాటర్ డైవర్షన్ విషయంలో శుంకేసులు కెపాసిటీ పెంచాలని అడుగుతున్నారు. కర్నూలు కెసి కెనాల్ నుండి 10 టిఎమ్‌సి నీరు అనంతపురం జిల్లాకు ఇవ్వడానికి ఒప్పుకుంటే వారికి ఇబ్బంది లేకుండా ఉండడానికి శుంకేసుల కెపాసిటీ పెంచాలని అడుగుతున్నారు. మ. 3.10

తప్పనిసరిగా ఆ కార్యక్రమాన్ని మరొక రెండు, మూడు మాసాలలో మొదలుపెట్టి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: The question is :

" That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this Ninth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 12.02.2007".

(PAUSE)

The Motion was adopted and the Address was presented.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 AM on Monday the 19th February, 2007.

(The House then adjourned at 3.11 PM to meet again at 8.30 AM on Monday the 19th February, 2007.)